# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 Issue 5 మే 2024

నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు. నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును? 1 రాజులు 8:27

## *Who am I before this Sovereign God?*



# ప్రథమ పంక్తి

## విస్మయమొంది నిలువబడి ఉన్నాను!



ఒక ఆదివార ఉదయాన ఒక వేదాంత పాఠశాల బోధకుడు రైలులో ప్రయాణిస్తూ, ఒక చిన్న పిల్లవాని ప్రక్క సీట్లో కూర్చున్నాడు. ఆ బాలుడు, తన చేతిలో ఒక సండే స్కూల్ కరపత్రికను పట్టుకుని ఉండటాన్ని గమనించిన ఆయన ఆ బాలునితో సరదాగా మాట్లాడటం మొదలుపెట్టాడు. "నువ్వు సండే స్కూల్ కి వెళ్తావా?" అని ఆయన అడిగాడు. అందుకు ఆ బాలుడు "అవును" అని బదులిచ్చాడు. ఆ పిల్లవాడిని ఆటపట్టించడం కోసం ఆయన "నువ్వు నాకు దేవుడు ఎక్కడున్నాడో తెలియజేస్తే నేను నీకు ఒక ఆపిల్ పండు ఇస్తాను" అని అన్నాడు. అందుకు ఆ పిల్లవాడు ఆయన వైపు చూస్తూ- "ఆయన ఎక్కడ లేడో మీరు నాకు తెలియజేస్తే, మీకు ఒక పెట్టె ఆపిల్ పండ్లు ఇస్తాను" అని బదులిచ్చాడు.

అన్ని సమయాలలో అన్ని ప్రదేశాల్లో ఉండగలగడం దేవునికి మాత్రమే ఉండే ఏకైక లక్షణం (యిర్మీయా 23:23, 24; కొలస్సీ 1: 16 ,17) . సొలోమోన్ అయితే 1 రాజులు 8:27 లో-"నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు. నేను కట్టించిన ఈ మందిరము ఎలాగు పట్టును" అని అన్నాడు. దేవుడు – కాలాతీతుడు, స్థలాతీతుడు. అంటే ఈ ప్రకృతి దేవునిలో భాగమై ఉంది, దాన్ని ఆరాధించాలని అర్థం కాదు. సృష్టి దేవునికి వేరుగా ఉంది కానీ ఆయన లేకుండా స్వతంత్రంగా మనలేదు. ఆ విధంగా, దేవుడు సర్వానికి దేవుడు. సర్వం అనే పదం దేవుని గుణ లక్షణాల యొక్క సత్యాన్ని తెలియజేస్తుంది. దేవునికి మూడు "సర్వ" గుణ లక్షణాలు ఉన్నాయి.

**సర్వశక్తివంతుడు –** అంటే మితిలేని శక్తి లేక అధికారం అన్నమాట. "సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు" (ప్రకటన 19:6). మన జీవితంలో సంభవించే ప్రతీ కష్టాన్ని తొలగించమని మనం చేసే ప్రార్థనలకు సమాధానం ఇస్తూ, మనల్ని కాపాడగల శక్తి – సామర్థ్యం– అధికారం ఆయనకు ఉంది అని దీని అర్థం. అంటే, ఆయనకు అసాధ్యమైంది ఏదీ లేదు.

**సర్వవ్యాపి –** అంటే, ఒకే సమయం దేశాలలో ఉండగలుగుట. యిర్మీయా 23: 23-24 వచనాలు ఈ విషయాన్ని మనకు వివరిస్తాయి. "నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడను కానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా -నాకు కనపడకుండా రహస్య స్థలములలో దాగ గలవాడెవడైనా గలడా? నేను భూమియందంటా నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు. సామెతలు 15 :3 కూడా ఇదే విషయాన్ని మనకు తెలియజేస్తుంది. అంటే, ఆయన ఈ క్షణాన నీతోనూ నాతోనూ కూడా ఉన్నారు అని అర్థం.

సర్వజ్ఞాని- సమస్తాన్ని, సమస్త విషయాలు ఎరిగినవాడు. మత్తయి 6:32 మనకు ఈ విషయాన్ని వివరిస్తుంది- "ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రి కి తెలియును. అలాగే రోమా 8: 27, 1 యోహాను 3: 20 లు కూడా ఈ విషయం గురించి మనకు తెలియజేస్తాయి. అంటే, నీ గురించి -ఎంతో వ్యక్తిగతంగా, సంపూర్తిగా, కూలంకశంగా ఆయనకు తెలుసుని అర్థం.

ఇటువంటి దేవుడు మనకు దేవుడు, ఆయన మనతో ఉన్నాడు అని తెలియడం మనకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది కదూ! ఇంతటి గొప్ప దేవుణ్ణి కలిగి ఉండడానికి మనం ఏ పాటివారం. సర్వవ్యాపియైన దేవుడు మనుకున్నాడు అని నిరాశాకర పరిస్థితుల్లో ఉన్న విశ్వాసులకు తెలిసినప్పుడు అది వారిలో ఆశా ప్రేరణని కలిగిస్తుంది. దేవుడు సర్వజ్ఞాని అనే చురుకైన గమనిక మరొక కొత్త కోణంలో మన జీవితాన్ని చూసేలా చేస్తుంది, జీవిత దృక్కోణాన్ని మార్చివేస్తుంది. తద్వారా ముంచి వేసే వ్యతిరేకతలు, అడ్డంకులు సమసి పోతాయి, ఆకర్షక శోధనలు తగ్గిపోతాయి. మన ఆలోచన ధోరణి సైతం మారిపోతుంది. ఆయన సన్నిధి మనల్ని నడిపిస్తూ ప్రోత్సహిస్తూ ఆదరణ కలిగిస్తుంది. ఆయన కోసం జీవించడానికి శక్తినిస్తుంది. దేవుడే, మన కుటుంబాల్లో, పరిచర్యలో, ఎదురయ్యే ప్రతీ విపరీత పరిస్థితుల్లో మనకు చాలిన దేవుడు.

– **మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

తన పుడిసిటిలో జలములు కొలిచినవాడెవడు? జేనతో ఆకాశముల కొల చూచినవాడెవడు? భూమిలోని మన్ను కొలపాత్రలో ఉంచినవాడెవడు? త్రాసుతో పర్వతములను తూచినవాడెవడు? తూనికచేత కొండల ను తూచినవాడెవడు? యెషయా 40:12

మనం ఘనమైన గొప్ప దేవుణ్ణి సేవిస్తున్నామనడంలో సందేహమేమి లేదు. ఆయన సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడు. – జెన్నిఫర్ ప్రైస్

.... ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము మీరు నా నిమిత్తము కట్టనుద్దేశించు ఇల్లు ఏ పాటిది? నాకు విశ్రమస్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏపాటిది? యెషయా 66:1

నువ్వు ఏమైయున్నావో మరియు ఏమి చేశావోనన్న వాటిని బట్టి ధైర్యంగా ఉండవద్దు. దేవుడు ఏమైయున్నాడో మరి యు ఆయన ఏమి చేశాడో అన్న వాటిని బట్టి ధైర్యంగా ఉండు! – వేన్. ఏ. మ్యాక్


## FRIENDS FOCUS

**Our Vision:**

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

**Our Mission:**

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |



H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in



**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



భారత దేశంలో సువార్త చేరని వారికి సువార్త అందించే పరిచర్యలో నా తోటి భాగస్వాములైన మీ అందరికీ యేసుక్రీస్తు వారి నామంలో శుభాలు తెలియజేస్తున్నాను. మే 1వ తేదిన ప్రపంచమంతా శ్రామికుల దినోత్సవంగా జరుపుకుంటూ ఉంటుంది. ఈ శ్రామికుల దినోత్సవం మొట్టమొదటిసారిగా 1889 మే 1న అంతర్జాతీయ శ్రామిక దినోత్సవంగా జరుపబడింది. చికాగోలో ఉన్న హే మార్కెట్ దొమ్మీని సంస్మరించుకుని ఈ వేడుకలు నిర్వహించబడతాయి .1886లో జరిగిన ఈ ఉద్రిక్తత లను "హే మార్కెట్ ఎఫైర్" అని కూడా అంటారు.

తన పరిచర్య నిమిత్తం శ్రమించే వారందరికీ దేవుడు తగిన ప్రతిఫలాలను ఇస్తారు. "నా ప్రియ సహోదరులారా మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని ఎరిగి స్థిరులును కదలని వారును ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికినీ ఆసక్తులునైయుండిడి" అని 1 కొరింథీ 15:58 మనకు తెలియజేస్తుంది. దేవుని చిత్తానికి లోబడే ఆయన పరిచర్యని మనం చేస్తున్నామని మనకు తెలుసు. కాబట్టి మనం చేసిన పరిచర్య ద్వారా గుర్తింపుకు లేక బహుమానాలకు పాత్రులం కాకుండా పోము. అయితే లేఖనాలు మనం స్థిరులును, కదలనివారముగా ఉండాలని హెచ్చరిస్తూ, ఆ పరిచర్యని సంపూర్ణ ఆసక్తితో చేయాలని తెలియజేస్తుంది. ఇక్కడ తెలియజేసిన సంపూర్ణత, సగం మనస్సుతో లేక యాంత్రిక హృదయంతో చేసే పరిచర్యని పూర్తిగా కొట్టివేస్తుంది. బలమైన విశ్వాసం, నిబద్ధతలతో ఆయన ద్రాక్ష తోటలో పరిశ్రమించే వారిగా ఉండునట్లు దేవుడు మనకు సహాయం చేయను గాక.

**ఉన్నత విద్యా కమిటీ:** మార్చి 19వ తారీఖున ఉన్నత విద్యా కమిటీ వారి సమావేశం జరిగింది. ఇందులో ఉన్నత విద్య కై దరఖాస్తు చేసుకున్న మిషనరీల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.

**బిఏఎఫ్ బోర్డు:** 2024 మార్చ్ 21 నుండి 22 వరకు సేలంలోని బేతేల్ లో అగ్రికల్చరల్ ఫెలోషిప్ బోర్డు వారి సమావేశం నిర్వహించబడింది. ఎఫ్ఎంపిబి ప్రారంభం నాటి నుండి బేతేలు వారితో మనకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దయచేసి బేతేలు వారి పరిచర్య కోసం కూడా నిరంతరం ప్రార్థించండి.

**బెంగుళూరు ప్రొఫెషనల్ ఫోరం:** మార్చి 23 వ తారీఖున బెంగళూరు నందు బెంగళూరు ప్రొఫెషనల్ ఫోరం వారి ప్రార్థనా సమావేశం జరిగింది. మాల్టో ప్రాథమిక విద్యా పరిచర్యకు సంబంధించిన అనేక విషయాలను, అందులో వారి భాగస్వామ్యానికి సంబంధించిన అనేక అంశాల గురించి చర్చించడం జరిగింది.

**పాటల కమిటీ:** 2024 తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సులో విడుదల చేయబోయే పాటల ఎంపిక మరియు వాటి కూర్పు గురించి ఈ సమావేశం జరిగింది. నశించు ఆత్మల పట్ల క్రైస్తవులకు మరింత భారం కలిగించేవిగా ఈ పాటలు ఉండునట్లు దయతో ప్రార్థించగలరు.

**రాజస్థాన్ సందర్శన:** ఏప్రిల్ 4 నుండి 7వ తారీఖుల మధ్యలో నేను, కొంతమంది ఫీల్డు నాయకులం కలిసి రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్న వివిధ మిషన్ ఫీల్డ్‌లను, అక్కడ ఉన్న మిషనరీలను సందర్శించాము. అక్కడి పగటి ఎండలు, నిలువునా దహించుకుపోయేటంతగా ఉన్నాయి. ఇటువంటి విపత్కర వాతావరణ పరిస్థితుల్లో కూడా మన మిషనరీలు ప్రభువు పరిచర్యను అకుంఠిత దీక్షతో చేస్తున్నారు. ఈ బీడు భూమిలో పరిచర్య చేస్తున్న మిషనరీలందరి కోసం ప్రార్థిస్తూ ఉండండి.

**బుందేల్‌ఖండ్ సందర్శన:** ఏప్రిల్ 8,9 తారీఖుల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఉన్న మిషన్ ఫీల్డ్‌లని సందర్శించాం. జీవాన్నిచ్చే సువార్తను మన మిషనరీలు ఎంతో భారంగా ప్రచురిస్తున్నారు. మన మిషనరీల భద్రత, కాపుదల, అక్కడి పరిచర్య కొరకు ప్రార్థించగలరు.

**చెన్నై లోని నాయకుల సందర్శన:** ఏప్రిల్ 11వ తారీఖున నేను, మరికొంతమంది మొబలైజేషన్ కార్యదర్శులం కలిసి చెన్నైలో ఉన్న కొంతమంది ప్రార్థనా బృంద నాయకులను,

మనకు ఉదారంగా సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను సందర్శించాం.

**వింగ్స్ వారితో భేటీ:** ప్రస్తుతం ఉన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో స్కాన్, స్త్రీల, యువ్వనస్థుల పరిచర్యా విభాగాల్లో జరుగుతున్న పరిచర్యని ఆయా కార్యదర్శులతో భేటీ అయి చర్చించడం జరిగింది. ప్రతీ విభాగంలో అట్టడుగు స్థాయి నుండి నాయకులను తయారు చేస్తూ, వారిని ప్రోత్సహిస్తూ ఆయా పరిచర్యలను బలమైనవిగా చేయాలని చర్చించుకున్నాం. ఇందుకై మీ ప్రార్ధన, ఇతరత్రా సహాయ సహకారాలను ఆకాంక్షిస్తున్నాం.

## 2024 మే నెలలో నిర్వహించబోతున్న వివిధ ముఖ్యమైన కార్యక్రమాలకై ప్రార్ధించగలరు.

**ఖాందేశ్, ఖాండ్వా ల సందర్శన:** మే మొదటి వారంలో ఖాందేశ్, ఖాండ్వా లలోని మిషన్ ఫీల్డ్‌లను సందర్శించాలని అనుకుంటున్నాను. ఈ తీవ్రమైన ఎండలలో నా ప్రయాణం క్షేమకరంగా జరుగునట్లు ప్రార్ధించగలరు.

**నిర్వాహక కమిటీ వారి ప్రార్ధనా సమావేశం:** మే 11 వ తారీఖున, చెన్నై మహానగరంలో మేనేజ్మెంట్ కమిటీ వారి ప్రార్ధనా సమావేశం ఉండబోతోంది. అందులో చేయబోయే చర్చలు ఫలభరితంగా ఉండుటకై ప్రార్ధించగలరు.

**2024 తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు:** 2024 మే 16 నుండి 19 తారీఖులలో సేలంలో ఉన్న బేతేలు నందు తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు నిర్వహణ ఉండబోతోంది. ఈ సదస్సు కోసం ఇప్పటికే మీలో అనేకమంది ప్రార్ధిస్తూ అక్కడికి చేరడానికి సిద్ధంగా ఉన్నారని భావిస్తున్నాం. మీరందరూ అక్కడికి వచ్చి ప్రార్ధనా యోధులతో కలిసి ప్రార్ధించి, దేవునితో సత్సంబంధాలను కలిగి ఉండి, ఆయన పరిచర్యను మరింత బలోపేతం చేయగలరని భావిస్తున్నాను. ఉదయ ఆరాధనలు, సంధ్య గ్రౌండ్ లో జరిగే సాయంకాల సంధ్య ప్రార్ధన సమావేశాలు, మన దేశం కోసం చేసే అభ్యర్ధనా ప్రార్ధనలు, ఆయా మిషను ఫీల్డ్‌లలోని విశ్వాసులు తెలియజేసే అనేక విషయాలు, ఇక్కడి పచ్చని విశాలమైన ప్రాంగణం మీ అందరి కోసం ఎదురు చూస్తూ ఉంది. మీతో పాటు అనేకమందితో కల సి పాల్గొని ఈ సదస్సుని విజయవంతం చేయగలరు. ఈ కూడిక తర్వాతనే మన భారతదేశం అంతటా వర్షాలు కుమ్మరించబడునట్లు దయతో ప్రార్ధించండి.

**కోల్‌కతలో ఉత్తర జోన్ ప్రార్ధనా సమావేశం:** మే 20వ తారీఖు సాయంత్రం ఉత్తర జోన్ ఆత్మీయ ఉజ్జీవ ప్రార్ధనా సమావేశం ఉండబోతుంది. ఈ సమావేశానికి విచ్చేసే మిషనరీల కుటుంబాలు మరియు ముఖ్య ప్రసంగికుల ప్రయాణాల కోసం, ఈ సమావేశం ఫలభరితం అవునట్లు దయతో ప్రార్ధించండి.

**కేంద్ర కార్యాలయ సిబ్బంది రిట్రీట్:** మే 30 వ తారీఖున ఏలగిరి నందు కేంద్ర కార్యాలయ సిబ్బంది కోసం ఒక రి ట్రీట్ ని ఏర్పాటు చేయబోతున్నాం. సంవత్సరం అంతా ఉండే పని ఒత్తిడి నుండి వారికి ఇది కొంత విరామాన్ని ఇస్తూ, దేవుని సన్నిధిలో సమయాన్ని గడపటానికి అనువుగా ఉండబోతుంది.

**మన మిషనరీల పిల్లలు:** వివిధ పాఠశాలలు, కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న మన మిషనరీ పిల్లలు ఈ నెలలో తమ తల్లిదండ్రులతో కలిసి ఆయా మిషన్ ఫీల్డ్‌లలో ఉండబోతున్నారు. వారు వారి తల్లిదండ్రులతో ఉండే ఈ నెల రోజుల సమయం వారికి ఎంతో ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్ధించండి. మన మిషనరీల పిల్లల చదువులు, ఉన్నత విద్య మరియు ఉన్నత తరగతుల అడ్మిషన్ల కొరకు కూడా ప్రార్ధించగలరు.

**ప్రజాస్వామ్య పండుగ:** మన భారతదేశం తమ తదుపరి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోబోతోంది. మనలోని ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల కొరకు ప్రార్ధిస్తున్నారని నమ్ముతున్నాను. మన దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు మీ విజ్ఞాపనా ప్రార్ధనలను భారంగా కొనసాగించండి.

మన ఎఫ్ఎంపిబి పరిచర్య, దేవుని కృపలో విజయవంతంగా కొనసాగించుటకు మీరందరూ చేస్తున్న ప్రార్ధన మరియు ఇతర సహాయ సహకారాలను బట్టి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన మిషనరీలు ఇంకా భారతదేశంలో సువార్త అందని భారతీయులందరినీ సువార్తతో చేరునట్లు దయతో ప్రార్ధించగలరు. దేవుడు మనకు ఇచ్చిన దర్శనాన్ని మరింత విజయవంతంగా చేయగలుగుటకు మీ ప్రార్ధన, ఇతోధిక సహాయ సహకారాలు హృదయపూర్వకంగా అందించగలరని ఆశిస్తున్నాను.

ప్రభువు పరిచర్యలో మీ సహ సేవకుడు



**జాన్ ఎస్ బెర్లిన్**

# సర్వోన్నతుడైన దేవునికి దేవాలయం



సర్వోన్నతుడైన దేవుని కోసం, సొలోమోను మహారాజు యెరుషలేంలో ఒక అత్యద్భుతమైన దేవాలయాన్ని నిర్మించాడు. ఆ దేవాలయం అత్యద్భుతంగా ఉన్నప్పటికీ, ఆ మందిర ప్రతిష్టాపనా సమయంలో అతను ప్రార్థిస్తూ , ఈ లోకములో నివాసం చేయని, ఆకాశ మహాకాశం పట్టజాలని దేవుడు ఈ మందిరంలో ఎలా పట్టును (1రాజులు 8:27 ) అని అంటాడు. తాను నిర్మించిన మందిరానికి దేవునికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అతను తెలియజేస్తూ ఇలా అన్నాడు. పరిమితమైన మానవ మేధస్సు తో అపరిమితమైన దేవుని అర్థం చేసుకోలేకపోయినప్పటికీ, మనం ఈ కొద్ది మాటలు చదువుతూ ఉండగా దేవుని యొక్క గొప్పతనం గూర్చిన అతి కొద్ది విషయాలనైనా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. మరియు ఆయన తనని ఎందుకు ఆరాధించమని కోరుకుంటున్నారో కూడా తెలుసుకుందాం.

సర్వవ్యాపి యైన దేవుడు. సర్వవ్యాపి అంటే, ఆయన అన్ని సమయాల్లో అన్ని చోట్లా, తన సృష్టి అంతటిలో నిండి ఉండగలడు అని అర్థం. మరో విధంగా చెప్పాలంటే, ఆయన ఉండని ప్రదేశం అంటూ ఏది లేదు (యెషయా 57:15, కీర్తనలు 139:1- 13). ఆయన మంచి చెడులపై ఒక కన్నేసి ఉంచుతారు (సామెతలు 15:3), ఆయన ఆకాశమందు ఆశనుడైన అతీంద్రియుడు (కీర్తనలు 123:1), ఆయన భూలోకమంతటిపైన మహోన్నతుడై ఉన్నాడు (కీర్తనలు 97: 9), ఆయన అత్యున్నత సింహాసనంపై ఆశీనుడై ఉన్నాడు (యెషయా 6:1), ఆయన మహా ఘనుడు, మహోన్నతుడు పరిశుద్ధుడు, నిత్యనివాసియై ఉన్నాడు (యెషయా 57:15). ఆయన భూమి ఆకాశముల యందు ఉండు దేవుడు (యిర్మియా 23:23-24), ఆయన విశ్వంలోని ప్రతి చోటునా ఉండగల దేవుడు (కీర్తనలు 139 :7-10), ఆయన అతి ఎత్తైన చోటునా అతి లోతైన చోటునా ఉన్న దేవుడు. ఆయన ఆకాశ మహాకాశాలలో వ్యాపించి ఉంటూ అత్యున్నత సింహాసనాన్ని అధిష్టించి ఉన్న దేవుడు (కీర్తన 113: 4-6), ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదీ లేదు (హెబ్రీ 4: 13).

## దేవుడు సర్వజ్ఞాని

దేవునికి తెలియనిది అంటూ ఏమీ లేదు, ఆయన అన్ని కాలాల్లోని అన్ని విషయాలనూ తెలిసిన దేవుడు. మరియు భూత భవిష్యత్ వర్తమాన కాలాలలోని సమస్తాన్నీ ఎరిగిన వాడు. ఆయనకు తెలియనిది అంటూ ఏమీ ఉండదు, ఉండబోదు. ఆయనకు ఎవ్వరి నుండీ ఏమీ నేర్చుకోవలసిన అవసరం లేదు (యెషయా 40: 13, కీర్తనలు 33: 13-15, 147:4) ఆయనకి సమస్తము ముందుగానే, ఆద్యంతంగా, ఎంతో కూలంకషంగా తెలుసు.

త్రిత్వమైన దేవునికి తన గురించిన సుస్పష్టమైన స్వకీయ జ్ఞానం ఉంది (మత్తయి 11:26, యోహాను 10 :15, 1 కొరింథీ 2:11). వారి మధ్య ఉన్న ఏకీభవ గ్రాహ్యతలో ఎటువంటి పొర పొచ్చలూ లేవు. ఆయనకు ప్రతీ విషయం గురించిన పరిపూర్ణ జ్ఞానం కలదు (యోబు 37-16), ఆయన నుండి

ఏదీ దాగి ఉండలేదు (1 యోహాను 1: 15), మనుష్యులు చూడలేని వాటిని సైతం ఆయన చూడగలడు (కీర్తనలు 147: 5, యోబు 36: 4– 5), ఆయనకు ప్రతీ విషయం గూర్చిన ఆది – అంత జ్ఞానం ఉంది (యెషయా 46:9,10, అ కా 15:18), ఆయన – అందరి అంతరాంగాలూ తెలిసిన దేవుడు (రోమా 11:33–35), ఆయన ప్రతి వాని నడతను హృదయ ఆలోచనలను తెలిసినవాడు (సామెతలు 5: 21, 15:3,1 దిన 28:9).

## దేవుడు సర్వశక్తిమంతుడు

దేవుడు, సర్వశక్తి గలవాడు. ఆయన అపరిమితమైన శక్తి గలవాడు. ఆయన శక్తికి, సామర్థ్యానికి మితి లేదు. ఆయన శక్తికి మూలం కూడా ఏమీ లేదు. ఆయన, సృష్టికి పరిమితులు విధించినప్పటికీ ఆయన శక్తిసామర్థ్యాలకు, జ్ఞానానికి, ప్రేమకి, పరిశుద్ధతకు సార్వభౌమాధికారిగా ఏలే సమర్థతకు పరిమితులు లేవు. ఆయన శక్తి ఎంతో గంభీరమైంది మరియు లోతైంది. అయితే, ఈ సృష్టి ద్వారా ఆయన శక్తి యొక్క గొప్పతనాన్ని మనం అతి కొద్దిగా మాత్రమే చూడగలం (యెషయా 40:15, హెబ్రీ 1:3). ఆయనకు సమస్తము సాధ్యం (మత్తయి 19: 26, లూకా 1: 37 యోబు 42:2), ఆయనకి కష్టతరమైంది ఏదీ లేదు (యిర్మియా 32:27), ఆయన అడుగు వాటన్నిటి కంటే ఊహించు వాటన్నిటికంటే అత్యధికంగా చేయగల దేవుడు (ఎఫెసీ 3: 20).

దేవుని శక్తి సామర్థ్యాలను మానవ జ్ఞానంతో ఏమాత్రం తెలుసుకోలేము (కీర్తనలు 147:5). ఆయనకున్న అవగాహనా సామర్థ్యాన్ని మనం తరచి వెదికి గ్రహించలేం (యెషయా 40:28). ఆయన ఆది నుండి అంతం వరకూ ఉండువాడు (ప్రకటన 1:8).

**ఈ సర్వమైన దేవుని ఆరాధించడానికి ఒక స్థలం ఎందుకు అవసరం:**

సమస్తమూ తనని ఆరాధించాలనే ఉద్దేశంతోనే ఆయన సృష్టిని, సమస్తాన్ని సృష్టించాడు (కొలస్సీ 1: 16–17). ఆయన తన మహిమను వేరే వారితో పంచుకోడు (యెషయా 42:8). అది దేవదూతలతో అయినా సరే (యెషయా 14:12–15, యెహెజ్కేలు 28:16–17, యూదా 1:6). మనుషులు సృష్టిలోని వివిధ వస్తువులను ఆరాధించడం ప్రారంభించినప్పుడు, ఆయన తనని తాను వారికి ప్రత్యక్ష పరచుకోవాలనుకున్నాడు, తద్వారా వారు తనని, తన ఉనికిని అనుభవిస్తూ తనని ఆరాధించాలనుకున్నాడు.

## ఎ) సర్వోన్నతుడైన దేవుడు మానవుడు తనని మాత్రమే ఆరాధించాలి అనుకున్నారు

దేవుడు, తన ప్రజలు తనని భయ భక్తిపూర్వక మనస్సు, శరీర ఆత్మలతో ఆరాధించాలని, పూజించాలని, గౌరవించాలని కోరుకుంటున్నారు. నీ పూర్ణ హృదయంతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను ఆయన్ని ఆరాధించాలని దేవుడు కోరుకుంటున్నారు (ద్వితీ 6:4–5). దేవదూతలు సైతం ఆయన్ని నిరంతరం ఆరాధించడానికి నియమింపబడ్డారు. ఎప్పుడైతే సంరక్షక దేవదూతయైన సాతను దేవునితో తనను తాను సమానం చేసుకుందామని అనుకున్నప్పుడు దేవుడు అతన్ని కింద పడవేశారు (యెహెజ్కేలు 28:11–17, యెషయా 14: 12–15). ఎందుకంటే, దేవుడు మాత్రమే ఆరాధనలకు యోగ్యుడు (కీర్తనలు 29: 1–2 , 1 దిన 16:29, యెషయా 42:8).

కయీను హేబేలుల ద్వారా మానవుడు దేవునికి చేసే ఆరాధన ప్రారంభమైంది. వారు తమ వద్ద ఉన్న శ్రేష్టమైన వాటిని అర్పించడం ద్వారా వాటితో దేవుని ఆరాధించారు. నోవాహు జలప్రళయం తర్వాత ఒక బలిపీఠం కట్టి బలి అర్పించి దేవుని ఆరాధించాడు. అబ్రహాం సైతం ఒక బలిపీఠాన్ని కట్టి దేవుని ఆరాధించాడు (ఆది 12:8, 13:18). దేవుడు తన ప్రజలను అరణ్యంలోనికి వచ్చి తనని ఆరాధించమని కోరాడు (నిర్గమ 5: 1– 23). ఈ ఆజ్ఞ పొందిన తర్వాతే ఇశ్రాయేలీయులు

వారంలోని ఏడవ దినాన దేవుని ఆరాధించడం మొదలుపెట్టారు.

ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు వాగ్దానం దేశంలోకి అడుగుపెట్టారో, అప్పుడు దేవుడు అక్కడ బయలు దేవతని పూజిస్తున్న కనానియుల్ని అక్కడి నుండి పారద్రోలమని తెలియజేశాడు. ఎందుకంటే భూమి మీద ఉన్న ప్రజలందరూ తనని మాత్రమే ఆరాధించాలని ఆయన కోరుకుంటున్నారు (ద్వితీ 9:45). అందుకే, "ఇశ్రాయేలు" లోని భాగంగా ఉన్న మనం కూడా దేవుని ఆరాధిస్తూ ఉన్నాం.

ప్రభువైన యేసుక్రీస్తు ని వ్యక్తిగతంగా ఎరిగి ఉన్న విశ్వాసులమైన మనం, పునరుత్థాన దినమైన వారంలోని మొదటి రోజున సంఘంగా కూడి ఆయన్ని ఆరాధించడానికి కలసివస్తాం. సమస్త ప్రజలు యేసుక్రీస్తు మరణ పునరుద్ధానాల గురించి తెలుసుకుని, ఉచిత రక్షణని పొంది, ఆయన ఉనికిని అనుభవిస్తూ, అయన్నే ఆరాధించాలన్నదే దేవుని అభిలాష.

యేసుక్రీస్తు మరణ పునరుత్థానాల్ని వ్యక్తిగతంగా అనుభవించి, ఇంకా సువార్త వినక, రక్షణ అనుభవంలోనికి రాని వారి కోసం బృందాల ుగా ఏర్పడి వారి కోసం ప్రార్థనా విజ్ఞాపనలు చేస్తూ, వ్యక్తిగత జీవితాలలో మరిన్ని ఆశీర్వాదాలు పొందుతూ, దేవుడు కోరుకున్న ప్రకారం ప్రజలందరూ ఆ సర్వోన్నతుడైన దేవుని ఆరాధించే వారిగా చేయాలనే ఉద్దేశంతోనే ఎఫ్ఎంపిబి పనిచేస్తూ ఉంది.

## బి) ఈ సర్వోన్నతుడైన దేవుడు ప్రజల మధ్య తన భౌతిక ఉనికిని ఉంచాలని కోరుకుంటున్నారు

దేవుడు సర్వ ప్రదేశాలలో ఉంటున్నప్పటికీ ఆయన తన ప్రజల మధ్య తన ఉనికిని బహిర్గతం చేయాలని ఆశిస్తున్నారు. తన దగ్గరికి వచ్చే వారందరి పట్ల కృప, ఆశీర్వాదాలను వెదజల్లే ఒక అసమానమైన ప్రదేశం ఉండాలని, అక్కడికి అందరూ వచ్చి తనని ఆరాధించాలని ఆయన కోరుకుంటున్నారు. సర్వోన్నతుడైన ఆ దేవుని ఉనికి ఉండే ప్రదేశమే మందిరం.

మొదట్లో, దేవునికై బలినివ్వటానికి నిర్మించిన బలిపీఠమే దేవుని ఆరాధించే ప్రదేశం, అలా మందిరం ప్రారంభమైంది. జలప్రళయం తర్వాత నోవహు ఒక బలిపీఠాన్ని నిర్మించాడు (ఆది 8:20), అబ్రహాం కూడా బలిపీఠాన్ని కట్టాడు (ఆది 12:7, 13:4, 22: 9), ఇస్సాకు కూడా బలిపీఠం కట్టాడు (ఆది 26: 25), ఆ తర్వాత యాకోబు (ఆది 33:20 ,35:1,3), మోషే- (నిర్గమ 17:15) బలిపీఠాల్ని కట్టడాన్ని మనం చూడగలం. ఐగుప్తు బానిసత్వంలో ఉన్న ఇశ్రాయేలీయులకు, ఆరాధించడానికి ప్రత్యేకమైన ప్రదేశం అంటూ ఉండేది కాదు. ఎప్పుడైతే వారు ఐగుప్తు నుంచి బయటకు వచ్చి అరణ్యంలో ప్రవేశించారో అప్పుడు మోషే ప్రత్యక్ష గుడారాన్ని, బలిపీఠాన్ని నిర్మించాడు. పరలోకంలో ఉన్న దేవుని నివాసానికి ఛాయారూపంగా మోషే ప్రత్యక్ష గుడారాన్ని నిర్మించాడని పౌలు (హెబ్రీ 8:5) మనకు తెలియజేస్తాడు.

ఈ ప్రత్యక్ష గుడారంలోనే దేవుడు తన ప్రజలని కల ుసుకునేవారు, అక్కడే బలులు అర్పణ కొనసాగేది (నిర్గమ 29:42). దీనినే సాక్షపు గుడారం అనీ (నిర్గమ 38: 21, సంఖ్య 1: 50), కరుణాపీఠం అనీ (నిర్గమ 25:16, 22, సంఖ్యా 9:15), సాక్షపు గుడారమనీ (సంఖ్యా 17:8), దేవుని నివాసము అనీ (ద్వితీ 23:18), దేవుని ఆలయమని (యెహొషువ 6 :24), పరిశుద్ధ స్థలం అని (నిర్గమ 25:8) అని వివిధ పేర్లతో పిలుస్తారు.

దావీదు మహారాజు దేవుని కోసం ఒక శాశ్వత మందిరాన్ని నిర్మించాలని ఆశించాడు. అయితే రక్తసిక్తమైన అతని చేతుల ద్వారా ఆ పని చేయడానికి దేవుడు ఒప్పుకోలేదు. అతని కుమారుడైన సొలోమోను అత్యద్భుతమైన మందిరాన్ని నిర్మించి, దేవుని మహిమార్థం దాన్ని ప్రతిష్ఠించాడు (1 రాజులు 8: 13). దాని నిర్మాణ విషయంలో దేవుడు అతనికి సూచన, సలహాలు

అందించారు (1 రాజులు 6, 7 :13- 51, 2 దిన 3, 4 అధ్యా). ఈ మందిరం యూదుల ఆరాధన మరియు సాంఘిక జీవనానికి ఎంతో ముఖ్యమైన కేంద్రంగా మారిపోయింది.

క్రీస్తు పూర్వం 586లో సొలోమోను దేవాలయం పడద్రోయబడినప్పుడు, యూదు ప్రజలు తమ వ్యక్తిగత ఇళ్లల్లోనే దేవుని ఆరాధించడం ప్రారంభించారు. ఆ తర్వాత సమాజ మందిరాలు ఉనికిలోనికి వచ్చాయి. క్రీస్తు శకం 70 శతాబ్దంలో రోమన్ చక్రవర్తియైన టైటస్ ద్వారా రెండో మందిరం పడద్రోయబడింది. దాంతో మందిరంలో బలులు, యూదు మత గురువులైన యాజకుల పరంపరకూ గండి పడింది.

యేసుక్రీస్తు మరియు ఆయన శిష్యులు తరచుగా సమాజ మందిరాలని వినియోగించడాన్ని మనం మత్తయి 13: 54, అ.కా. 13 :5, 15,44, 14:1, 17:2-4, 19:8లలో చూడగలం. మొదటి తరానికి చెందిన క్రైస్తవులు సమాజమందిరాలతో పాటు విశ్వాసుల గృహాల్లో కూడా కలుసుకుని సహవాసాన్ని కలిగి ఉండేవారు (అ కా 2:46). అయితే ,యేసుక్రీస్తు శిష్యుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో, యూదులు వారిని సమాజ మందిరాల నుండి బహిష్కరించడం మొదలుపెట్టారు (యోహాను 9: 22, 12:42, 16:2). దానితో క్రైస్తవులు సమాజ మందిరాన్ని మాదిరిగా చేసుకుని తమ కోసం క్రైస్తవ ఆరాధన మందిరాలను ఏర్పరచుకుని అక్కడ కలసుకుని దేవుని ఆరాధించడం ప్రారంభించారు. ఇప్పుడైతే, మందిరం దేవుని ఉనికిని చూపే భౌతిక కేంద్రంగా ఉంటూ ఉంది. మందిరానికి వచ్చి ప్రార్థించే వారికి దేవుడు ఏవిధంగా సమాధానం ఇస్తూ, వారిని ఆశీర్వదిస్తున్నారో అనేక సాక్ష్యాల ద్వారా మనం చూడగలం. అదే విధంగా మందిరానికి వ్యతిరేకంగా నిలబడిన వారు ఎటువంటి దురదృష్టకర పరిస్థితిల్లోకి వెళ్తున్నారో కూడా మనం అనేక సాక్ష్యాలలో చూడగలం.

ఏవిధంగా అయితే మందిరం సంఘంగా పిలవబడుతూ కనిపించని విశ్వవ్యాప్తంగా గొప్ప సమూహంగా ఉందో, అదే విధంగా దేవుని ఉనికిని ప్రత్యక్షంగా చూపుతూ ఉండే ఒక నిర్మాణంగా కూడా ఉంటూ ఉంది. కాబట్టి ఎప్పుడైతే ప్రజలు యేసుక్రీస్తుని మన పరిచర్య ద్వారా తెలుసుకుంటారో, అప్పుడు అటువంటి యువ విశ్వాసులను ఆరాధనా కేంద్రాలకు నడిపిస్తూ వారు సైతం దేవుని ప్రత్యక్షతను అనుభవించేవారిగా చేస్తున్నాం.

### సి. సర్వోన్నతుడైన దేవుడు మనలో నివసిస్తూ, ఆయనకు మనల్ని సాక్షులుగా ఉంచుతారు.

సర్వోన్నతుడైన దేవుడు ప్రతి చోటా ఉంటారు. కాబట్టి ఆయన్ని మనం మందిరానికి మాత్రమే పరిమితం చేయలేము. యేసు, తాను పరిచర్య చేస్తున్న దినాల్లో సమరయ స్త్రీ తో మాట్లాడుతూ -నిజమైన ఆరాధకులు ఆత్మతో సత్యంతో ఆరాధిస్తారు అని తెలియజేశారు (యోహాను 4:23-24). దేవుడు మనతోనూ, మనలోనూ జీవించడానికి ఇష్టపడుతారు. మనం దేవుని మందిరమై ఉన్నామని 1 కొరింథీ 3: 16 అంటుంది. ఎప్పుడైతే మనం క్రీస్తుని మన హృదయాల్లోకి ఆహ్వానిస్తామో, అప్పుడు ఆయన్ని మనం దేవునిగానే కాక మన జీవితాలను నడిపించే యజమానిగా కూడా పొందుకుంటాం (1 కొరింథి 6:19). తద్వారా దేవుడు మన జీవితాలకు యజమానిగా ఉంటారు. పరిశుద్ధమైన సజీవయాగాలుగా మన శరీరాన్ని సమర్పించుకోవడమే పరిశుద్ధమైన ఆరాధనకు చెందిన క్రియ అని, అది దేవునికి అనుకూలమైంది అని రోమా 12:1 లో పౌలు మనకు తెలియజేస్తారు. ఆ విధంగా దేవుని ఆరాధించే మనం, ఇతరులు కూడా తనని తెలుసుకునే విషయంలో సహాయకరంగా ఉండాలని, తద్వారా వారి జీవితాలు సైతం మార్పు చెంది, దేవునిలో ఆనందించే వాళ్ళుగా వారు తయారవ్వాలని, ఇందులో మన పాత్ర ఉండాలనీ దేవుడు ఆశిస్తున్నారు. అలా జరగాలంటే మనం మన స్నేహితులు, బంధువులు చుట్టుపక్కల వాళ్ళ అందరి జీవితాల్ని మార్చివేసే

సువార్తను అందజేయాలి. ఇటువంటి మార్పుని అనుభవించినవారు, సువార్తని ఇతరులతో పంచుకోకుండా ఉండలేరు (యోహాను 4:14). సర్వమైన దేవుడ్ని మనం పొందుకున్నప్పుడు , ఆయన్ని మనలోనే ఉంచుకోలేం. మనం పొందిన రక్షణ ఆనందం మనలోంచి పొంగిపొర్లి ఇతరులకు కూడా చేరేలా ఉండాలి (1 కొరింథి 9:16).

సర్వోన్నతుడైన దేవుని కోసం మందిరాన్ని నిర్మించాలని దావీదు కోరుకున్నాడు. అయితే ఈ రోజున మందిరం నిర్మించడమంటే దేవుని కొరకు ఆత్మలను సంపాదించడమే. ఎందుకంటే పౌలు తన పత్రికలో, మీరు పరిశుద్ధాత్మకు మందిరమై ఉన్నారు అని వ్రాశారు. భారత దేశంలో ఉన్న వారందరి హృదయాలలో ఆయన కొరకు ఒక్కొక్క మందిరం నిర్మించబడుటకై దేవుడు మనల్ని ఆహ్వానిస్తున్నారు. ఈ యుగ సమాప్తి వరకూ మనకు తోడుగా ఉంటానని దేవుడు మనకు వాగ్దానం చేశారు ( మత్తయి 28:20). ఆయన మనతో నిత్యత్వం వరకు ఉంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**– రెవ. ఫ్రాంక్లిన్ ఎం వై పాదం**
కేంద్ర కార్యాలయ మిషనరీ

## Memory verse competition for children during Annual Camp 2024



**Psalms : 119**

**Beginner** (Pre KG to I Std)
Psalm 119 : 1-8

**Primary** (II Std to IV Std)
Psalm 119 : 1-16

**Junior** (V Std to VII Std)
Psalm 119 : 1-32

*Please prepare as per your age*



FMPB విశాఖ నిర్వహించు

# మిషన్ '24

**ఆత్మీయ సందేశాలు, సవాలుతో కూడిన మిషనరీ సాక్ష్యాలు, ఉత్సాహకరమైన కార్యక్రమాల సమ్మేళనం**

### తేదీలు

మే 2024, 17 (శుక్రువారం) మధ్యాహ్నం 1 గం||. లంచ్ నుండి 19 (ఆదివారం) మధ్యాహ్నం 1 గం||. లంచ్ వరకు

### స్థలము

సెయింట్ జోసెఫ్స్ బాయ్స్ హాస్టల్, పద్మ గార్డెన్స్ రోడ్. అరకు

### కార్యక్రమము

పెద్దలకు , యువకులకు & పిల్లలకు అదేసమయములో ప్రత్యేక సెషన్‌లు నిర్వహించబడును

### రిజిస్ట్రేషన్ (భోజనం, వసతి నిమిత్తం)

| | |
|---|---|
| చంటి పిల్లలకు (5 సంవత్సరాల లోపు) | ఉచితం |
| పిల్లలకు (6-12 సంవత్సరాల మధ్య) | రూ 800 |
| పెద్దలకు (13 ఏళ్ళు పైబడినవారు) | రూ 1,200 |

### రిజిస్ట్రేషన్ కొరకు

దయచేసి మీ FMPB ఏరియా లీడర్‌లను
లేదా FMPB విశాఖపట్నం కార్యాలయం వారిని సంప్రదించండి
రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మరిన్ని వివరాలు పంపబడతాయి

### వసతి

స్త్రీలకు, యువతులకు, చంటి పిల్లలకు ఉషోదయ రిసార్ట్ లోను, పురుషులకు, యువకులకు సెయింట్ జోసెఫ్స్ బాయ్స్ హాస్టల్ డార్మిటరీ లోను, ఏర్పాటుచెయ్యడమైనది





ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు?...రోమా 10:15

**అంశం**

*నే నెంతటివాడను 2 సమూయేలు 7:18*

### వివరములకు

FMPB ఆఫీస్

7708836465 / 9848349024 / 0891-2703345

EMAIL

vizagmobilization@fmpb.org

★★★

అవసరమైన ఏర్పాట్లు చేయడానికి దయచేసి వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోండి
దయతో మీ ప్రయాణ ఏర్పాటులను ముందుగా చేసుకోవాలని మనవి

**విశాఖ ప్రాంతీయ క్రైస్తవులకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము**

శ్రీమతి శాంతి రమ్యరాజు FMPB మిషనరీ & FMPB నాయకులు, విశాఖపట్నం

# పథ నిర్దేశకులు



## జాన్ డడ్లీ ఉడ్ బెర్రీ

**ఒక ఉద్దేశం కొరకు రక్షించబడ్డాడు:** జాన్ డడ్లీ వుడ్ బెర్రీ గారు చైనాకు వెళ్ళిన మిషనరీలకు పుట్టిన రెండవ తరం క్రైస్తవుడు. వీరి తాత గారి కుటుంబీకులు కొరియా యుద్ధంలో పట్టబడిన చైనా యుద్ధ ఖైదీలకు పరిచర్య చేసే చాప్లెన్లుగా పరిచర్య చేయడానికి తమ జన్మభూమి విడిచి వెళ్లారు. 1939 శీతాకాలంలో మూడు సంవత్సరాలు వయస్సులో ఉన్న తాను "చిన్నపిల్లాడిగా మొదటిసారిగా క్రైస్తవుడయ్యానని ఆయన అంటారు. అక్కడి యాంటాయ్ ఓడరేవు లోని అతి శీతల నీరు, అతనిలోని విశ్వాసాన్ని గడ్డ కట్టించింది అని ఆయన తరచుగా చెబుతూ ఉంటారు. ఐదు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు అక్కడి మంచులో పడిపోవడం ద్వారా ఆయనకి నిమోనియా సంక్రమించింది. ఎంతో పోరాడి దాని నుండి బయటపడిన ఆయన, తన జీవితం లో దేవుని జోక్యం ఎంతగానో ఉందనే భావనకు వచ్చేసాడు. కేవలం ఐదు సంవత్సరాల వయసులోనే "నేను ఒక ఉద్దేశం నిమిత్తం రక్షించబడ్డాను" అని నేనే స్పృహ కలిగి ఉండేవాడిని అని ఆయన అంటూ ఉంటారు.

రెండు సంవత్సరాల పాటు, దేవుని కృప వారి జీవితాల్లో నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. జపాన్ వారు అమెరికాపై యుద్ధాన్ని ప్రకటించి పెరల్ హార్బర్ పై బాంబులు వేశారు. అప్పుడు వారు చైనాలోని కొన్ని ప్రాంతాల్ని ఆక్రమించుకుని డడ్లీ గారి కుటుంబాన్ని యుద్ధ ఖైదీలుగా తీసుకెళ్లారు. ఆ సమయంలో పిల్లలూ తల్లిదండ్రుల నుంచి వేరు చేయబడి దేశంలోని వేర్వేరు చోట్ల ఉంచబడ్డారు. అనేక నెలల తర్వాత అమెరికా – జపాన్ మధ్య పౌరులను ఇచ్చిపుచ్చుకొనే ఒడంబడిక తర్వాత మాత్రమే ఈ కుటుంబం తిరిగి ఏకమవ్వగలిగింది. అలా ఏకమైన తర్వాత ఈ కుటుంబం ఓడలో ప్రయాణిస్తూ అనేక కష్టాలని అనుభవిస్తూ చిట్ట చివరికి న్యూయార్క్ ఓడరేవును చేరుకోగలిగింది.

### వెళ్లేందుకు శిక్షణ

13 సంవత్సరాల వయసులో డడ్లీ ఒక "కొత్త విషయాన్ని" కనుగొన్నాడు. అది ఏమిటంటే, సామ్యూల్ జ్వేమర్ అనే పథనిర్దేశక మిషనరీ ద్వారా – "ఈ ప్రపంచంలో అతి కష్టమైన మరియు బహు విలువైన పారితోషకం పొందే పని ఏదైనా ఉంది అంటే, అది ముస్లిం మధ్య పరిచర్య చేయటమే", అన్నది. డడ్లీ 1955లో ఫుల్లర్ వద్ద బ్యాచిలర్ ఆఫ్ డివినిటీ విద్యా కార్యక్రమంలోనికి చేరాడు. అలా చేరటం ద్వారా అతను ప్రతీ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు మిషను ఫీల్డ్‌లకు ప్రయాణించే మరియు విభిన్న సంస్కృతుల మధ్య పరిచర్య చేస్తూ తమ విద్యను పూర్తి చేసే అవకాశాన్ని పొందాడు. ఆ విధంగా డడ్లీ అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ బీరట్ లో చదివే అవకాశాన్ని పొందాడు.

అక్కడే ఆయన బీరట్ కాలేజ్ ఫర్ ఉమెన్ లో విద్యాభ్యాసం చేస్తున్న రోబర్ట అనచ తన భవిష్యత్తు భార్యని, తన పరిచర్య భాగస్వామిని కలుసుకున్నారు. పాశ్చాత్యులు తరచుగా మహమ్మదీయుల్ని ఆడంబరరహితులుగా చూస్తూ వారి ఘనమైన సాంస్కృతిక ఆచార సాంప్రదాయాలను, వారి లలిత కళలను, వేదాంత ధోరణిలను పూర్తిగా అలక్ష్యం చేస్తారు. అయితే డడ్లీ గారి హృదయం మిషనరీ భారం కలిగినది. లెబనాన్ తాను నివసించిన సమయంలో మహమ్మదీయులకు సువార్త అందించాలంటే ఎంతో కఠినమైన మేధోపరమైన సిద్ధపాటు మరింత ప్రభావవంతమైన సాక్ష్య జీవితం అవసరమని ఆయన గ్రహించాడు.

**వారధుల నిర్మాణం:** ఫుల్లర్ నుండి పట్టభద్ర విద్యను పూర్తి చేసుకున్న తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం వారు అతను, ఇస్లాం వేదాంత నిపుణుడైన సర్ హామిల్టన్ గిబ్బ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యని అభ్యసించడానికి ఎంపిక చేసింది. డడ్లీ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడానికై తన వ్యాసాంగాన్ని థియాలజీ ఆఫ్ హసన్ అల్-బన్నా రచించాడు. అతను త్వరలోనే అరబ్బు సంస్కృతి సాంప్రదాయాలలో మునిగిపోతాడన్నట్లుగా, అక్కడ ఎవరినీ క్రీస్తుకై మార్చలేడు అన్నంతగా అతను అరబ్బు సంస్కృతి

సాంప్రదాయాల గురించి నేర్చుకోవడంలో మునిగిపోయాడు. డడ్లీ, ఇస్లాం దేశంలో ఉన్న వారి ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలను ప్రేమిస్తూ, వాటిని నేర్చుకుంటూ వాటిని అభ్యసిస్తూ ఉండేవాడు. అవి ఏవైవున్నవో వాటి ద్వారానే యేసుక్రీస్తు యొక్క ప్రేమ సత్య వెలుగులను ఆ దేశస్థులకు ప్రకటించాలని ఆకాంక్షిస్తూ ఉండేవాడు.

అనేక సంవత్సరాల శిక్షణ ,సూక్ష్మ పరిశీలన తర్వాత డడ్లీ -రోబర్టాలు తమ ఇద్దరి పిల్లలతో కలిసి సంపూర్ణ కాల మిషనరీలుగా పాకిస్తాన్ కు వెళ్లడం జరిగింది. వీరికి ప్రెస్బిటేరియన్ చర్చి వారు పోషకులుగా వ్యవహరించారు. డడ్లీ రావల్పిండి లో ఉన్న క్రిస్టియన్ స్టడీ సెంటర్ లో పని చేస్తూ, క్రైస్తవ్యానికి - ఇస్లాంకు మధ్య వారధులను నిర్మించడంలో గొప్ప పురోగతి సాధించారు. తద్వారా ఇరు మతాల మధ్య పరస్పర గౌరవాభిమానాలు పెరిగాయి, అంత మాత్రమే కాదు మహమ్మదీయులు క్రైస్తవ్యంలోనికి రావడం ప్రారంభించారు.

## పండితుడు, పాస్టరు, అడ్వకేటు

డడ్లీ గారికి ఉన్న పాండిత్య జ్ఞానం, ఊహించని విధంగా విపత్కర పరిస్థితుల్లో ఆయనకు, తన చుట్టూ ఉన్నవారికీ ఎంతో సహకరమైంది. మొదటిసారి ఆయన ఆఫ్ఘనిస్తాన్ కు వెళ్ళినప్పుడు లూకా సువార్త ప్రతులను పొందిన ఇద్దరు మిషనరీలు అరెస్టు చేయబడ్డారు. డడ్లీ గారు కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాకపోయినప్పటికీ, ఆయన ఒక ప్రతివాద లాయర్‌ని పెట్టుకొని ఖురాన్ లోని వచనాలు, క్రైస్తవులు మహమ్మదీయులు శాంతియుతంగా కలిసిమెలిసి ఉండవచ్చు అని తెలియజేస్తున్నాయి అని వాదింపచేస్తూ తానూ, ఆ ఖైదీలూ సంరక్షించబడేలా వాదింపజేశారు.

ఏడవ శతాబ్దపు ఇస్లాం దురాక్రమణల తర్వాత సౌదీ అరేబియాలో మొట్టమొదటిసారిగా నివాసిత పాస్టర్ గా సేవ చేయడానికి పంపబడిన డడ్లీ గారు, సౌదీ అరేబియాలో కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కోవటం జరిగింది. సౌదీ అరేబియా రాజధాని రియాద్ పట్టణంలో ఊహించని విధంగా క్రైస్తవుల సంఖ్య పెరుగుతూ ఉండటం అక్కడి ప్రభుత్వానికి అసౌకర్యంగా మారింది. అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతింపచేయడం కోసం, క్రైస్తవులు ఆయా దేశాల్లో ఉన్న విధివిధానాలకు లోబడుతూ, అక్కడి ఆర్థిక వ్యవహారాలకు ఇబ్బంది పెట్టనంతవరకు తమ తమ చర్చిలలో ఆరాధనలు నిర్వహించుకోగల హక్కు కలిగి ఉన్నారు అని మహమ్మద్ ప్రవక్త గారు రాసిన ప్రతులను చూపిస్తూ అక్కడి ఉద్రిక్త వాతావరణాన్ని చల్లబరిచారు. ఆ తర్వాతనే అక్కడి క్రైస్తవులు ప్రభుత్వ ఆగ్రహ దృష్టి నుండి తప్పించుకుని ఆరాధన చేసుకునేందుకు అనుమతి లభించింది. రోబర్టా అనారోగ్యం మరియు తన పిల్లల విద్యా అవసరాలు నిమిత్తం డడ్లీ గారు అమెరికాకు తిరిగి రావాల్సిన అవసరం ఏర్పడింది. ఆ తర్వాత 11 సంవత్సరాల తర్వాతనే ఆయన పాకిస్తాన్, సౌది అరేబియాల పరిచర్యకు వెళ్లడం జరిగింది. ఆయన చేసిన పరిచర్యకై అరేబియా రాజు ఖలీద్ నుండి కూడా మన్ననలు పొందారు.

1992 నుండి 1999 వరకు స్కూల్ ఆఫ్ వరల్డ్ మిషన్ ( ఎస్.డబ్ల్యూ.ఎం) డీన్ గా వ్యవహరిస్తూ ఆయన కొన్ని ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించినప్పటికీ, మహమ్మదీయ సమాజం, వారి నేపథ్యాల పై ఆయన చేసిన అధ్యయనాలు ఎంతో ప్రభావవంతమైన మార్పుకు ప్రేరణ అయ్యాయి. ఆయన దక్షిణ ఆసియా, పశ్చిమ - తూర్పు ఆఫ్రికాలలో అనేకమంది మహమ్మదీయులు ఏదో ఒక ఆకర్షణతో క్రైస్తవ విశ్వాసం వైపు అడుగులు వేయడంలేదనీ మార్పు చెందిన జీవితాలతో క్రైస్తవులుగా మారి మందిరాల వైపు అడుగులు వేస్తున్నాయనీ ప్రపంచానికి తెలిపాయి. ఖురాన్ లో తెలియజేయబడిన బైబిల్ గాథలను ఆయన అధ్యయనం చేసి, తన తోటి విశ్వసనీయ మహమ్మదీయుల బృందాలకు వాటిని వివరించేవారు. ఆ విధంగా క్రమేణ వారిని యేసుక్రీస్తు రక్షణ విశ్వాసంలోకి తీసుకురాగలిగారు.

ఎస్.డబ్ల్యూ.ఎం. డీన్ షిప్ నుండి డడ్లీ గారు పదవీ విరమణ తీసుకున్న తర్వాత, పాకిస్తాన్‌లో ఉన్న పాఠశాలలో చదువుతున్న తమ మనుమ సంతానానికి, ఇతర బహిష్కృత పిల్లలకు సువార్త అందించాలనే మనవిని రోబర్టా గారు స్వీకరించారు. ఇదే సమయంలో ఫుల్లర్ గారు అమెరికాలో మరియు ఇతర దేశాల్లో ఉన్న మహమ్మదీయులతో శాంతి స్థాపన కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. డడ్లీ గారు గాథల గురించి తెలియజేయడంలో చురుకుగా ఉంటూ, అందుకు తగిన కీర్తిని తీసుకోవడంలో వెనక ఉండేవారు. ఆయన మిషను, విద్య, దౌత్యాలను ప్రభావితం చేసేవారు, తద్వారా క్రైస్తవులు, పశ్చిమ సమాజం మహమ్మదీయులతో సరైన సంబంధం కలిగి ఉండటంలో ఎంతో కీలకమైన పాత్ర పోషించారు.

## ఇంకా కొనసాగుతున్న ప్రయాణం

డడ్లీ గారి అత్యద్భుతమైన జీవిత గాధ తన అసాధారణ లోతైన పరిచర్య ద్వారా మరింతగా ద్విగుణీకృతం అవుతూనే ఉంది. ఆయన్ని, తాలీ అరెస్ట్స్ ఇన్ త్రి కంట్రీస్, హిచ్ హైకింగ్ ఫ్రమ్ న్యూయార్క్ టు ఈక్విడార్ అండ్ పాకిస్తాన్ అండ్ ఇండియా, వర్కింగ్ యాజ్ ఏ డెక్హాండ్ ఫర్ పాస్సేజ్ ఫ్రమ్ పనామా టు యునైటెడ్ స్టేట్స్, నెగోషియేటింగ్ సివిల్ వార్స్ అండ్ రెవల్యూషన్స్ అనే స్మృతి గాథలను రాయవచ్చు కదా అని అనేకమంది ఆయనకు సూచనలు ఇస్తూ ఉంటారు. ఇవి రాయడం ద్వారా ఆయనకి రచనా సంస్కరణలు తప్పకుండా వరిస్తాయి.

ఇందుకు ఆయన తన తలని అడ్డంగా ఊపుతూ – “లేదు, లేదు ఇలాంటివి చేయడానికి నా వద్ద ఏమాత్రం సమయం లేదు, నాకు ఎంతో పని ఉంది” అని అంటారు.

# రజౌండ్

# సంఘ చరిత్ర

## పిహోవా ఫీల్డు
## హర్యాణా రీజియన్
## ఉత్తర జోన్

రచయిత: ***శ్రీమతి డి ఆగ్నస్ ఎడ్వర్డ్***



### సాధారణ వివరాలు

రజౌండ్ గ్రామం హర్యాణా రాష్ట్ర ఖైతాల్ జిల్లా ఖైతాల్ తాలూకాలోని ఒక పెద్ద గ్రామం. భారత రాజ్యాంగ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఈ గ్రామాన్ని ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ పెద్ద అనగా సర్పంచ్ చేత పరి పాలించబడుతూ ఉంటుంది. రజౌండ్ గ్రామంలో షెడ్యూల్ కులాలు చెందిన 23.99% మంది నివసిస్తున్నారు. ఈ గ్రామంలో షెడ్యూల్ తెగల వారు లేరు. ఈ గ్రామంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయదారులే, వీరిలో కొంతమందికి సొంత పొలాలు ఉండగా మరి కొంతమంది కౌలు రైతులు. మిగతావారు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు.

### ప్రారంభం

2007 జనవరి నెలలో శ్రీ శరత్ చంద్ర దిఘల్, శ్రీమతి లల్లీ గార్ల ద్వారా పిహోవా మిషన్ ఫీల్డు పరిచర్యకై తెరవబడింది. 2012 జూన్ నెలలో రజౌండ్ సబ్ సెంటర్‌ను పరిచర్యకై ప్రారంభించడం జరిగింది. శ్రీ అశోక్ శామ్యూల్ గారు రజౌండ్ లోనే నివసిస్తూ అక్కడ స్థానిక సువార్తికులుగా పరిచర్య చేసేవారు. అప్పటికే రజౌండ్‌లో స్వతంత్ర పాస్టర్ల ద్వారా యేసుక్రీస్తు అంగీకరించిన కొంతమంది విశ్వాసులు ఉండేవారు. అయితే వారు చుట్టుపక్కల ఎక్కడా మందిరం లేకపోవడంతో క్రమంగా ఆరాధనకు హాజరయ్యే వారు కాదు. దానితో స్థానిక సువార్తికుడైన శ్రీ అశోక్ గారు ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆరాధనను ప్రారంభించడంతో చుట్టుపక్కల ఉన్న విశ్వాసులందరూ అక్కడి ఆరాధనకు హాజరవ్వ సాగారు.

**కొన్ని సాక్ష్యాలు**



నా పేరు జీరా . మాది రజౌండ్ గ్రామం. మేము రాం రహీం గా పిలువబడే శిర్సా బాబా బోధనల్ని అనుసరించేవారం. మా కోడలు నిరంతరం దురాత్మ చే పీడించబడుతూ ఉండేది. దానితో మేం ఖైతాల్లో ఉన్న దైవ సేవకురాలి వద్దకు ఆమెని తీసుకెళ్లాం. ఆమె మమ్మల్ని రాంపూరలో ఉన్న సంఘానికి తీసుకువెళ్లారు. ఆ తర్వాత మేం సత్సంగ్ కు హాజరవ్వటం ప్రారంభించాం,యేసుక్రీస్తుని మా సొంత రక్షకునిగా అంగీకరించి బాప్తిస్మం తీసుకున్నాం. యేసుక్రీస్తు బోధల్ని మాకు బోధిస్తూ ఆయన మార్గంలో మమ్మల్ని నడిపించే పాస్టర్ కోసం దేవున్ని ప్రార్థిస్తూ ఉండేవారం. ఎఫ్ఎంపిబి స్థానిక సువార్తికులైన శ్రీ. అశోక్ గారు మా ఇంటికి వస్తూ ఉండేవారు, దానితో మేము ఆయన అద్దెకు తీసుకున్న ఇంటిలోని ఆరాధనకు హాజరవ్వడం ప్రారంభించాం.

**శ్రీమతి కోమల్:** నా పేరు కోమల్ మాది. బతా గ్రామం.

వివాహానంతరం నేను సాతాను బంధకాలలోనికి వెళ్లి పోయాను. నా తుంటి భాగంలో విపరీతమైన నొప్పి వచ్చేది, దానితో నేను ఏమాత్రం నడవలేక, నిలబడలేకపోతూ ఎంతో బాధ అనుభవిస్తూ ఉండేదాన్ని. నేను మంచానికే పరిమితమై ఇంటి పనులు సైతం చేయలేని పరిస్థితికి చేరుకున్నాను. నా ఆరోగ్యం కోసం నేను అనేకమంది మాంత్రికులను వద్దకు వెళ్లాను, కానీ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. నన్ను లూథియానా కు తీసుకువెళ్లగా అక్కడ ఒక పాస్టర్ గారు నా కోసం ప్రార్థన చేసి, నిరంతరం చదవమంటూ నాకు ఒక బైబిల్ ని ఇచ్చారు. ఆయన మాకు రజౌంద్ లో పరిచర్య చేసే పాస్టర్ సురేష్ గారిని పరిచయం చేశారు. 2018లో నేను రజౌంద్ లో నిర్వహించబడుతున్న ఆరాధనకు ఒక వాహనంలో వెళ్లాను. నన్ను ఆ మందిరంలోకి అనేక మంది ఎత్తుకుని తీసుకువెళ్లారు. మొదటి రోజే అక్కడి వారు చేసిన ప్రార్థన ద్వారా దేవుడు నాకు స్వస్థత అనుగ్రహించారు. నేను స్వయంగా నడుచుకుంటూ ఇంటికి వెళ్ళగలిగాను. దానితో నేను యేసుక్రీస్తును అంగీకరించాను. నాతోపాటు నా భర్త కూడా మార్చి 2019లో బాప్తిసం తీసుకున్నాడు. ఇప్పుడు నా అంతట నేనే అన్ని పనులూ చేసుకోవడానికి దేవుడు నాకు ఎంతో సహాయం చేశారు. ఇప్పుడు నేను ఒక చిన్న షాప్ ని కూడా నిర్వహిస్తున్నాను. దేవునికి స్తోత్రం!



**శ్రీమతి రామ్ రాని.** నా పేరు రామ్ రాని. నేను రజౌంద్ గ్రామస్తురాలని. నేను నిరంతరం కాళ్ళు చేతులలో నొప్పులతో బాధపడుతూ ఉండేదాన్ని. నేను రజౌంద్ లోని ఒకరి ఇంటిలో పనులు చేస్తూ ఉండేదాన్ని. మా యజమాని వాళ్ళు యేసుక్రీస్తు విశ్వాసులు. మా యజమానురాలు నాకు ఒక క్రొత్త నిబంధనను, ఒక సువార్త ప్రతిని ఇచ్చి నా పిల్లల ద్వారా చదివించుకోమని చెప్పింది. ఆమె నాకు యేసుక్రీస్తు గురించి చెప్తూ ఆయన గొప్ప స్వస్థత ఇచ్చేవాడని తెలియజేసింది. నా పెద్ద కుమారుడు, కోడలూ అప్పటికే విశ్వాసులు. వారు పాస్టర్ కార్తికేయన్ ద్వారా నా కొరకు ప్రార్థన చేయించారు. వారు ఖైతాల్లో ఉంటూ అక్కడి ఆరాధనలకు హాజరవుతూ ఉండేవారు. పాస్టర్ కార్తికేయన్ గారి ద్వారా మేము స్థానిక రజౌంద్ గ్రామ సువార్తికుడైన పాస్టర్ సురేష్ గారికి పరిచయం అయ్యాం. పాస్టర్ సురేష్ గారు, వారి కుటుంబికులూ మా ఇంటిని దర్శించి మా కోసం ప్రార్థించారు. నేనూ దేవునిపై నమ్మకం ఉంచి ప్రార్థించగా ఆయన నన్ను క్రమేణా స్వస్థపరిచారు. నా భర్త అమర్‌జీత్‌కు మంత్రాల కారణంగా కామెర్ల వ్యాధి సోకింది. ప్రార్థన ద్వారా దేవుడు ఆయనకి కూడా స్వస్థత అనుగ్రహించారు. మా కుమారుని పెళ్లి విషయంలో జరిగిన గందరగోళ పరిస్థితిలో కూడా దేవుడు మాకు సహాయం చేసి సమస్తాన్ని మార్చి వేశారు, దానితో ఆ పెళ్లి ఎంతో సంతోషంగా జరిగింది. 2020 నుండి మేము ఆరాధనకు హాజరవుతున్నాం.

## సంఘ ఎదుగుదల

చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాల్లో చెల్లాచెదురుగా ఉన్న విశ్వాసులందరినీ రజౌంద్ సంఘం ఒకచోటకు చేర్చింది. స్థానిక సువార్తికుడైన శ్రీ అశోక్ సామ్యూల్ గారి బదిలీ తర్వాత శ్రీ సురేష్ గారి కుటుంబం రజౌంద్ కు వచ్చి పరిచర్య చేయడం ప్రారంభించింది. ఆయన పరిచర్య ద్వారా అనేకమంది క్రొత్తవారు యేసుక్రీస్తును అంగీకరించి సంఘంలో చేరటం మొదలుపెట్టారు. క్రింద కొన్ని సాక్ష్యాల ను తెలియజేస్తున్నాం.

## ఆరాధన వివరాలు

శ్రీ అశోక్ శామ్యూల్ గారు రజౌంద్ లో తీసుకున్న ఒక అద్దె ఇంట్లో 2012 ఆగస్టు నెలలో ఆరాధన ప్రారంభమైంది. అయితే అక్కడ కొన్ని అవాంతరాలు ఏర్పడటంతో రజౌంద్‌లో చర్చి నిర్మించబడే వరకూ విశ్వాసులు ఇళ్లల్లోనే ఆరాధన కొనసాగింది. 2014 డిసెంబర్ నెలలో రజౌంద్ చర్చికై స్థలాన్ని కొని రిజిస్టర్ చేయడం జరిగింది. రజౌంద్ సంఘానికి- బాత, గోహానా, అసంధ్, ఇంద్ర కాలన, రజౌంద్ గ్రామాలకు చెందిన విశ్వాసులు హాజరవుతారు. వీరు - బాల్మీకి, ఛమర్, కశ్యప్ తెగలకు చెందినవారు.

## మందిర నిర్మాణం

2016 జనవరి నెలలో రజౌంద్ ప్రార్థనా మందిర శంకుస్థాపన జరిగింది. ఈ పక్కా చర్చి విస్తీర్ణం 42x18

అడుగులు. క్రైస్తవ వ్యతిరేక శక్తుల ఆందోళనల మధ్య చర్చి కాంపౌండ్ నిర్మాణం పూర్తయింది. జనవరి 16 వ తారీఖున అంబాల పట్టణానికి చెందిన రిపోర్టర్ల తో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో చర్చి నిర్మాణం గురించి మాట్లాడటం జరిగింది. ఆ తరువాత 2016 జూలై నెలలో చర్చి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. అయితే చుట్టుపక్కల ఉన్న వారి వ్యతిరేకత కారణంగా చర్చి నిర్మాణం మరలా ఆగిపోయింది. అక్కడి చుట్టుపక్కల వారు చర్చి నిర్మాణ సామాగ్రిని దొంగిలించి తీసుకెళ్తూ ఉండేవారు. క్రైస్తవ వ్యతిరేక శక్తులు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో మరి కొంతకాలం రజౌంద్ చర్చి నిర్మాణం ఆగిపోయింది. మన మిషనరీ శ్రీ కార్తికేయన్, శ్రీ శరత్, శ్రీ ఆలియాకిం జెన గార్లు ఎస్పీ ఆఫీస్ కి వెళ్లి మాట్లాడడంతో 2017 జనవరి నెలలో చర్చి నిర్మాణం మరలా ప్రారంభించబడింది. చర్చి నిర్మాణ స్థలం లోతట్టు ప్రాంతంలో ఉండటంతో ప్రతీ విశ్వాసి కుటుంబం, మెరకకై ఒక ట్రాలీ నిండా ఇసుకను మందిరానికి ఇచ్చారు. కొంతమంది నిర్మాణ సామాన్లను బహూకరించగా, కొంతమంది తమ శ్రమ, శక్తిని మందిర నిర్మాణార్థం వినియోగించారు. మందిర నిర్మాణ విషయంలో శ్రీ బీరా గారు ఎంతో సహాయకులుగా ఉన్నారు. 2017 జనవరి 29వ తారీఖున కోయంబత్తూర్ నుంచి వచ్చిన క్రైస్ట్ చర్చ్ పాస్టర్ గారి ద్వారా ఈ మందిరం దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. అనేక వ్యతిరేకతల కారణంగా ఆగిపోయిన ఆరాధన, రెండు నెలల తర్వాత తిరిగి ప్రారంభించబడింది.

## రజౌంద్ సంఘంలో జరిగిన కొన్ని అద్భుతాలు, ముఖ్య అంశాలు.

శ్రీ బీరా గారికి దురాత్మ బారి నుండి విడుదల కలిగింది. రజౌంద్ గ్రామానికి చెందిన ముఖేష్ కు గొంతు క్యాన్సర్ నుండి స్వస్థత కలిగింది. రజౌంద్ చర్చి నిర్మాణాన్ని వ్యతిరేకించిన శ్రీ మోహన్ గారు ఆ తర్వాత పశ్చాత్తాపం చెందారు. స్థానిక సువార్తికుని బెదిరించిన శ్రీ రాంపాల్ గారు తనని మన్నించమని కోరారు.

సంఘ కార్యక్రమాలు మరియు ఇతర వివరాలు

శ్రీ సురేష్ గారి కుటుంబం ప్రస్తుతం స్థానిక సువార్తికుల ుగా పరిచర్య చేస్తూ ఉన్నారు. రజౌంద్ సంఘ పెద్దల ుగా శ్రీ సోంపాల్ గారు, శ్రీమతి లీనా గార్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి ఆదివారం ఆరాధనకు 25 నుండి 30




మంది హాజరవుతారు. రజౌంద్ సంఘంలోని మొత్తం విశ్వాసుల సంఖ్య 51. ప్రతినెలా రెండవ లేక మూడవ వారంలో స్త్రీల కూడిక నిర్వహించబడుతుంది. ఇది ఆయా విశ్వాసులు ఇళ్ళ వద్ద నిర్వహించబడుతుంది. స్థానిక సువార్తికుని భార్య శ్రీమతి విమల, శ్రీమతి లీనా, శ్రీమతి కృష్ణ గార్లు ఈ స్త్రీల కూడికలలో నాయకులుగా వ్యవహరిస్తారు. ప్రతీ మంగళవారం చిన్నారులకు బైబిల్ తరగతులు తీసుకోబడతాయి, దీనిని శ్రీమతి ఆశా గారి ఇంటి వద్ద నిర్వహిస్తారు. ప్రతీ శనివారం రజౌంద్ లోని మరో ప్రాంతంలోని పిల్లలకు శ్రీ నరేష్, శ్రీమతి శ్రీనాథ్ గార్ల ఇంటిలో బైబిల్ తరగతులు నిర్వహించబడతాయి. ఈ తరగతులను స్థానిక సువార్తికుని భార్య గారే నిర్వహిస్తారు. ప్రతీ తరగతిలో 25 నుండి 40 మంది విద్యార్థులు ఉంటారు ఈ సంఘం కోసం దయతో ప్రార్థించగలరు.

## తిరిగి వచ్చిన కంటి చూపు

**మధ్యప్రదేశ్ లోని కరుండీ గ్రామానికి చెందిన మన విశ్వాసి బాక్సింగ్ తన ద్విచక్ర వాహన పై వస్తూ ఉండగా అతని కంట్లో ఏదో పడింది. ఆసుపత్రికి వెళ్లే లోపే అతని కళ్ళు ఎంతో వాచిపోయాయి, కంటి కి ఏమీ కనపడడం లేదు. డాక్టర్లు పరీక్షించి అతని కంట్లో నుండి కొన్ని రెక్కల పురుగులను తీసివేశారు. దేవుని కృపతో అతను స్వస్థత పొందాడు, కంటి చూపు మరలా వచ్చింది. దేవునికి స్తోత్రం**

Missionary Biography



# పకియనాధ్ రాజ్
(1941-1990)

శ్రీ పకియనాధ్ రాజ్ గారు తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలోని క్రైస్తవ దంపతులైన శ్రీ జార్జ్ - శ్రీమతి కనగమ్మాళ్ దంపతులకు 1941 డిసెంబర్ 15 తారీకున జన్మించారు. పకియనాధ్ రాజ్ గారికి గ్లోరియా శిరోన్మణి, జాయ్ సెలీనా సరోజా అనే ఇద్దరు సహోదరీలు; తంగరాజ్, డేవిడ్ సెల్వరాజ్ అనే ఇద్దరు సోదరులు కూడా ఉన్నారు.

## తొలి దినాలు

శ్రీ పకియనాధ్ రాజ్ గారి తల్లిదండ్రులు ఆయన్ను మంచి క్రైస్తవ బోధనలు, విలువలతో పెంచి పెద్ద చేశారు. వారు ఆయన్ని స్థానిక సంఘానికి క్రమం తప్పకుండా వెళ్లమని, మరియు దైవ వాక్యాన్ని రోజు చదువుతూ దాన్ని ధ్యానించమని ప్రోత్సహించేవారు. ఆయన క్రమం తప్పకుండా సండే స్కూల్ కి వెళ్తూ అక్కడి అమూల్యమైన బైబిలు బోధలను చక్కగా నేర్చుకుంటూ ఉండేవారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత ఆయన మెకానికల్ ఇంజినీరింగ్ విద్య నభ్యసించడానికి పాలిటెక్నిక్ కళాశాలలో చేరారు. వారి సంఘంలో నిర్వహించిన ఒక ప్రత్యేక ప్రార్థనా కూడుకలో ఆయన యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు.

## వివాహ జీవితం

విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఆయన ఉద్యోగ ప్రయత్నాల నిమిత్తం ఊటీ చేరుకున్నారు, అతి త్వరలోనే ఆయన హిందుస్తాన్ ఫోటో ఫిల్మ్ కంపెనీలో ఉద్యోగాన్ని పొందారు. మారుమనస్సు పొందిన దేవుని బిడ్డగా ఆయన తన విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతలను కలిగి ఉండేవారు. దాన్ని గమనించిన పై అధికారులు ఆయన విశ్వసనీయతను బట్టి ఆయనకి పదోన్నతి కల్పించారు. ఆ తర్వాత ఆయన తల్లిదండ్రులు అతనికి తగిన జీవిత భాగస్వామిని ఎంపిక చేయడంతో, ఆయన జాయ్సా ని వివాహం చేసుకున్నారు. జాయ్సా ఊటీ లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తూ ఉండేవారు. పకియ నాధ్ రాజ్ - జాయ్సా ల వివాహం 1971 మే 12 న జరిగింది. దేవుడు వీరి వైవాహిక జీవితాన్ని గోల్డెన్ జెబ జార్జ్, గోల్డెన్ విక్టర్ జార్జ్ అనే ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు.

## పరిచర్యకై పిలుపు

యేసుక్రీస్తు ని తన సొంత రక్షకుడిగా అంగీకరించిన తర్వాత శ్రీ పకియనాథ్ రాజ్ గారి జీవితంలో గొప్ప మార్పులు వస్తూ వచ్చాయి. అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న ఆత్మలను రక్షించాలని ప్రత్యేకమైన తపన ఆయనలో రగులుతూ వచ్చింది. అవకాశం దొరికినప్పుడల్లా ఆయన తన స్నేహితులు, సంఘ సభ్యులతో కలిసి సువార్త పరిచర్యలో పాల్గొంటూ ఉండేవారు. అదే సమయంలో ఆయనకు ఉత్తరభారత దేశంలో పరిచర్య చేసే స్నేహితుల సావార్తిక ప్రార్థనా బృందం గురించి తెలిసింది. ఆ తర్వాత ఆయన ఆ ప్రార్థన బృందంలో చేరి ఉత్తర భారతదేశంలో పరిచర్య చేస్తున్న మిషనరీలకై క్రమం తప్పకుండా ప్రార్థిస్తూ ఉండేవారు. ఎఫ్ఎంపిబి పరిచర్య వారు నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తర భారతదేశంలో మిషనరీలు ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితుల గురించి తెలుసుకొని ఎంతో చలించిపోయేవారు. ఆయన బైబిల్ చదువుతూ ఉండగా కీర్తనలు 91 వ అధ్యాయం ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడటంతో ఆయన మిషనరీ పరిచర్య కొరకు తన జీవితాన్ని సమర్పించుకున్నారు. ఆయన తాను దేవునితో చేసిన ప్రమాణాన్ని తన భార్య కూడా వ్యక్తపరిచారు. ఆమె కూడా అందుకు విధేయత చూపడంతో, దేవుని నడిపింపు ప్రకారం 1980 జనవరి 30 వ తాలీఖున వారు ఎఫ్ఎంపిబి పరిచర్యలో మిషనరీలుగా చేరారు.

## ఉత్తరభారతదేశ పరిచర్య

ఎఫ్ఎంపిబిలో చేరిన తర్వాత, వారు డానిష్ పేటలో ఉన్న బేతెల్ బైబిల్ ఇన్స్టిట్యూట్ లో మిషనరీ శిక్షణ తీసుకున్నారు. ఒక సంవత్సర మిషనరీ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత ఎఫ్ఎంపిబి వారు వారిని మిశ్రమ సంస్కృతుల మిషనరీలుగా గుజరాత్‌కు పంపించారు. అప్పటికే ఫలిస్తున్న కుక్నా ప్రజాసమూహ పరిచర్యలో పాల్గొనేందుకు వీరు గుజరాత్ వెళ్లారు. దక్షిణ గుజరాత్ లో ఉన్న కుక్నా ప్రజా సమూహం మధ్య పరిచర్య చేస్తున్న మిషనరీతో కలిసి ఆయన ఎంతో ప్రభావవంతమైన పరిచర్య చేశారు. మొదట్లో ఆయన దక్షిణ జిల్లాలో ఉన్న పీపల్‌వాడా ని కేంద్రంగా చేసుకుని పరిచర్య చేశారు. ఆ తర్వాత ఉత్తర ప్రాంతానికి వెళ్లి అక్కడ ఉన్న కుక్నాల మధ్య తన పరిచర్యని కొనసాగించారు.

1988 లో తన తోటి మిషనరీ పెరిన్ దాస్ తో కలిసి కొత్తగా యేసుక్రీస్తుని అంగీకరించిన విశ్వాసుల కోసం మహారాష్ట్ర, గుజరాత్ సరిహద్దుల్లో ఉన్న నవ్యాపూర్ గ్రామంలో ఒక పెద్ద మేళాను నిర్వహించారు. ఆ మేళాకు శ్రీ సూరియవంశీ గారు, అప్పటి ప్రధాన కార్యదర్శిగారైనా శ్రీ ఎం ప్యాట్రిక్ జాషువా గార్లు ప్రత్యేక సందేశకులుగా అక్కడికి వెళ్లారు. ఆ మేళాకై వందలాది మంది విశ్వాసులు హాజరయ్యారు. అంతమాత్రమే కాదు మన మిషనరీల సూచన సలహాలతో అక్కడి విశ్వాసులే ఆ మేళాని నిర్వహించారు. వారు అనుకున్న సమయానికి ఆ మేళాని ప్రారంభించి కార్యక్రమాలన్నీ ఎంతో సజావుగా నిర్వహిస్తూ వచ్చారు. ఆ సమయంలో కొంతమంది క్రైస్తవ వ్యతిరేక శక్తులు వచ్చి ఆ మేళా పై రాళ్లు రువ్వసాగారు. ఆ రాళ్ల దాడిలో మన స్థానిక సువార్తికులుకు మిషనరీలకూ తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో మరొక సంఘ వ్యతిరేక శక్తుల గుంపు వచ్చి, సభా ప్రాంగణంలో ఉన్న షామియానాలకు నిప్పు అంటించాయి. ఆ సమయంలో శ్రీమతి జాయ్సా పకియ నాథరాజ్ గారు మన ప్రత్యేక ప్రసంగికులైన శ్రీ ఎం.ప్యాట్రిక్ జోషువా, శ్రీ సూర్యవంశీ గారిని దగ్గర్లో ఉన్న పూరి ఇంట్లో దాచి వారి ప్రాణాలను

కాపాడారు. దాడి చేస్తున్న ఆ సంఘ వ్యతిరేక శక్తులు అక్కడ ఉన్న తొమ్మిది మంది వ్యక్తుల్ని దుంగలకు కట్టేసి హింసించడానికి సిద్ధపరుస్తున్నారు. వారిలో పకియనాథ్ రాజు గారు కూడా ఒకరు. ఆ క్రైస్తవ వ్యతిరేక శక్తులు ఆ 9 మందిని ఎంతో తీవ్రంగా హింసించడంతో పకియానాథ్ గారి అంతర్ అవయవాలకు ఎంతో తీవ్రమైన గాయాల య్యాయి. ఆయన కడుపు, ఛాతీలకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి. మన ప్రత్యేక అతిథులను తీసుకువెళ్లడానికి వచ్చిన డ్రైవర్ దూరం నుండి వస్తున్న పొగను గమనించి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసి, వారి ని తన వాహనంలో సభా స్థలానికి తీసుకొచ్చారు. వారు అక్కడికి వచ్చి దెబ్బలు తింటున్న విశ్వాసులను , మిషనరీల ను కాపాడారు. ఇంతగొప్ప హింసాత్మక పరిస్థితిలో కూడా దేవుడు మనకి వందలాదిమంది విశ్వాసులను అనుగ్రహించారు. వారందరూ క్రీస్తు కోసం ఎంతో ధైర్యంగా స్థిరంగా, నిలబడుతూ ఉన్నారు.

## చివరి దినాలు

శ్రీ పకియనాథ్ రాజు గారికి తీవ్రమైన అంతర్గత గాయాల య్యాయి. తత్ఫలితంగా ఆయన గుండె ఉబ్బించి. 1989 తర్వాత ఆయనకు నిరంతరం హృదయ సంబంధిత సమస్యలు వస్తూ వచ్చాయి. ఒక సమయంలో ఆయనకు గుండెపోటు రావడంతో దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించడం జరిగింది. ఆ సమయంలో ఆయన అనారోగ్య కారణంగా కొంతకాలం సెలవు తీసుకొని విశ్రాంతి నిమిత్తం తన స్వగ్రామమైన తోప్పూర్‌కు వెళ్లారు. 1990 మే నెలలో మరోసారి ఆయన అనారోగ్యంపాల్టై ఆస్పత్రికి చేరారు. ఆయునను బతికించాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఆయన పరలోక పిల ుపు అందుకున్నారు. ఎంతో నిబద్ధతతో పరిచర్య చేసిన శ్రీ పకియనాథ్ రాజ్ గారు 1990 మే 12 తాలీఖున పరలోకాన్ని ప్రవేశించారు .

తన భర్త మరణించిన తర్వాత శ్రీమతి జాయ్సీ గారు ముంబై మహానగరంలో ఉన్న విశ్వాసులను మధ్య ప్రార్థన బృందాలను ఏర్పాటు చేసే ముంబై మొబలైజేషన్ పరిచర్యలో చేరారు. ఆమె పెద్ద కుమారుడైన గోల్డెన్ జె బరాజు గారు ముంబై నగరంలో ఒక ఉద్యోగాన్ని పొందారు. శ్రీమతి పకియనాథ్ గారు అతనికి తగిన జీవిత భాగస్వామి ఎంపిక చేసి వివాహం చేశారు. గోల్డెన్ జార్జ్ గారు సంఘ పరిచర్యా కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనేవారు. కొన్ని సంవత్సరాల తరువాత ఆయన ముంబైలోని ఒక చరి ్చలో కరెంట్ సంబంధిత రిపేర్ పనులు చేస్తుండగా కరెంట్ షాక్‌కు గోల్డెన్ జార్జ్ గారు గురై చనిపోయారు. అప్పటికే శ్రీమతి జోషీ గారు తన చిన్న కుమారుడైన గోల్డెన్ విక్టర్ జార్జ్‌ని కోల్పోయి ఉన్నారు. డాన్స్బేటలో, ఎఫ్ఎంపిబి వార్షిక సమావేశంలో పాల్గొంటూ అక్కడ పనిచేస్తున్న గోల్డెన్ విక్టర్ జార్జ్ గారు రాత్రి సమయంలో చూసుకోకుండా పిట్ట గోడ లేని బావిలో పడి చనిపోయారు. భారమైన హృదయంతో తన మనుమల్ని చూసుకుంటూ శ్రీమతి జాయ్సీ గారు ముంబైలోనే ఉంటూ తన మనవళ్ని చూసుకుంటూ తన పరిచర్యను కొనసాగించారు. 65 సంవత్సరాలు వయస్సులో , 2009 లో శ్రీమతి జాయ్సి పకియానాథ్ రాజ్ ఎఫ్ఎంపిబి నుండి ఉద్యోగ విరమణ చేశారు. ఇప్పుడు ఆమె తన సొంత ఊరైన నాగర్‌కోయిల్‌లో ఉంటూ దైవ పరిచర్య చేస్తూ ఉన్నారు. తమ శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా దేవుని పరిచర్యలో పాల్గొన్న ఈ కుటుంబాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం.

– రెవ.డాక్టర్ ఈ రాజన్

## మే 1 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

బాబు బెంజమిన్, శ్రీమతి సిప్పోర జీవరత్న జీరో, శ్రీమతి ప్రసోంసిత ఎఫ్రాయిం మల్లి, పి.జె. మనోజ్, శ్రీమతి కొంకణి సుమిత్రాబెన్ క్రిస్టియన్, శ్రీమతి రూపా ఎలవగి చన్నమల్లప్ప, ఆర్. కింగ్స్లే లివింగ్స్టన్, జె. జాన్ పెనిన్

## జమ్మూ

### ఆర్.ఎస్.పుర

#### లుంజలాల్ సాంగ్థాట్ & మేరీ నెంగ్నీకిమ్

విశ్రామ్ ధోబీ కుటుంబం వారి సంఘంలో కొత్తగా ఏర్పడిన సువార్త బృందంతో పాటు వారి 66 కంటే ఎక్కువ మంది బంధువులను సువార్తతో చేరుకున్నారు. జిందర్ గ్రామంలో కొత్త ఆరాధన కేంద్రం ప్రారంభించబడింది. 7 గురు ప్రజలు యేసుక్రీస్తు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అధిక షుగర్ మరియు థైరాయిడ్ నుండి విజయ్ కుమార్ వైద్యం కోసం. మా మిషనరీ కుటుంబానికి మగబిడ్డతో ఆశీర్వదించబడింది.

వెనుకబడిన విశ్వాసులైన కులియన్ సంఘానికి చెందిన పురచంద్ మరియు సునీతా కుమారి కోసం. చాక్ గ్రామంలో ఆరాధనకు అనువైన స్థలాన్ని గుర్తించడం కొరకు. గర్భాశయ సమస్య నుండి సునీతా కుమారిని స్వస్థత కొరకు. తాలూ-చక్ గ్రామం జగదీష్ కుటుంబం యేసుక్రీస్తుపై విశ్వాసంలో పునరుద్ధరించబడడానికి. లోకేశ్వరి, సునీతా కుమారి మరియు సన్నీ తమ జీవితాన్ని క్రీస్తుకు అప్పగించాలని అలాగే క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలి.

### రాంఘర్

#### జాన్ ఎజంగ్ & లిబెని ఎజంగ్

సువార్తతో కోతే, సిద్ధ్ స్వంఖా మరియు ఖేరీ గ్రామాలను సువార్తతో చేరుకున్నారు. సిమ్రాన్, సంజయ్, విజయ్ మరియు కర్నాలియాస్ కుటుంబాలు యేసుక్రీస్తు గురించి మరింత తెలుసుకోవాలని ఆసక్తిని వ్యక్తం చేశారు. కోతే గ్రామం కర్నాలిస్ మరియు అజయ్ యేసును అనుసరించాలని నిర్ణయించుకున్నారు. విజయపూర్ విశ్వాసి జ్యోతి బంధువులైన గారో దేవి మరియు మోనులకు సువార్తను పంచుకుంది. కోతే గ్రామ విశ్వాసి సంజయ్‌కు నెలలు నిండకుండానే పుట్టిన పాప (7నెలలు) ప్రార్థన ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతోంది.

కొత్త విశ్వాసులు తమ స్నేహితులకు, పొరుగువారికి మరియు బంధువులకు సువార్తను పంచుకోవడానికి మరియు వారి విశ్వాసంలో బలంగా ఎదగడానికి. సిమ్రాన్, సంజయ్, విజయ్, కర్నాలియాస్, గారో దేవి మరియు మోను సువార్త పట్ల సానుకూలంగా స్పందించడానికి. కరాలియన్ గ్రామ రాజు మరియు రాధా కుంటెల్ ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు, వారి ఆత్మీయ ఎదుగుల కొరకు. రాంఘర్ గ్రామ ప్రేమ్ చంద్, తారా, చంద్ ప్రేమ్ స్మాల్డ్ కంజాన్, తన్నిక, దీపక్, సాహిల్ మరియు శశి క్రీస్తును అంగీకరించడానికి, అలాగే ఈ మనుష్యులను మద్యం అలవాటు నుండి విముక్తి కొరకు. గొంతు క్యాన్సర్ నుండి ప్యారాను దేవుడు స్వస్థపరచునట్లు.

**మే**
**2**
**గురువారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి లీసా పీటర్ అరులానందం, గాడ్విన్ కిరుబాకరన్, సునీల్ కుమార్

# హిమాచల్ ప్రదేశ్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

గత చలికాలంలో దేవుని కాపుదలను బట్టి. గత ఆర్థిక సంవత్సరంలో 29 కొత్త గ్రామాలను చేరుకోవడానికి మరియు 40 రాత్రి సమావేశాలు మరియు 69 ఫాలోఅప్ మీటింగ్స్ నిర్వహించడానికి మరియు 5 గురిని యేసుక్రీస్తు శిష్యులుగా చేయడానికి ప్రభువు మాకు సహాయం చేశారు. మోనికా కూతురు ఆరాధ్యను విరోచనాల నుండి స్వస్థత పొందింది.

పల్యాడ్ గ్రామంలో ఇంటిలో ఆరాధన ప్రారంభించడానికి మరియు స్థానిక ప్రజల నుండి మద్దతు పొందడానికి తగిన స్థలం కోసం. బసంత్పూర్ గ్రామం నుండి విశ్వాసులు క్రమం తప్పకుండా చర్చికి వచ్చి వారు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను అధిగమించునట్లు. కోట్ గ్రామంలో కొత్త పరిచయమైన వారు సువార్తకు సానుకూలంగా స్పందించునట్లు.

## రోహ్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

ఏడాది కాలంగా జీతం ఇవ్వని న ప్రకాష్ యజమాని, అతని కుటుంబం బతకడానికి కష్టపడుతోంది, దీని కోసం సమాజం ప్రార్థించినప్పుడు దేవుడు ఆ డబ్బును ఇవ్వడానికి యజమానికి సహాయం చేశాడు. సుభాత్ర క్రింద పడినపుడు దేవుడు కాపాడాడు. యాక్సిడెంట్ కారణంగా ఉద్యోగం కోల్పోయిన రోషన్‌లాల్, గాయాల నుంచి కోలుకుని చిన్న దుకాణం ప్రారంభించగలిగాడు.

ప్రభువులో బలంగా ఉండేందుకు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న రోషన్‌లాల్, అంజనా, మీనాక్షి, సూరజ్ మరియు రోహిత్ కోసం. ప్రమాదంలో గాయపడిన బాబూలాల్‌కు స్వస్థత పొంది మళ్లీ పని ప్రారంభించాలని. మీనాక్షి కుటుంబంలో శాంతి నెలకొనునట్లు.

## అద్భుతాలు చేసే దేవుడు

మార్చి 28-29 తేదీలలో, బీహార్‌లోని అరార్యా జిల్లాలో అక్కడి విశ్వాసులు ప్రార్థన సమావేశానికి హాజరయ్యారు. రెండవ రోజు, ఆరుగురు సభ్యులు తమ సాక్ష్యాలను పంచుకున్నారు. మా మిషనరీ రెవ. ఎమ్. జాన్ గారి ద్వారా బాప్తిస్మం సమయంలో, కాలువ ఒడ్డున ఒక వింత తెల్లని తాడు వేలాడుతున్నట్లు వారు గమనించారు. ఇది ప్రమాదకరం కాదని భావించి, ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అయితే, ఊహించని విధంగా, మేత మేస్తున్న గేదె తీగపైకి దూసుకెళ్లింది, ఫలితంగా విద్యుదాఘాతం జరిగింది. చూపరులు గేదెను విడిపించడానికి తీగను కత్తిరించడానికి పరుగెత్తారు, కానీ మిషనరీలు మరియు కొత్తగా బాప్తిస్మం తీసుకున్న వ్యక్తులు నీటిలో నుండి బయటకు రావడంతో వైర్ నీటిలో పడిపోయింది. తాడు విద్యుత్ తీగ అని అప్పుడు గ్రహించాము. ప్రభువు వారినందరినీ విద్యుద్ఘాతం నుండి అద్భుతంగా రక్షించాడు. దేవునికే మహిమ!

**మే**

**3**

**శుక్రవారం**

### పుట్టిన రోజు

సి. విక్టర్ జయశీలన్, శ్రీమతి షీలా షణ్ముగం, వి.పి. జెబరాజ్ శామ్యూల్, ఎం. విను, శ్రీమతి సరళ్ జెస్సీ రాణి జస్టిన్. వై., శ్రీమతి ఎం. ఆనంది శంకర్

# పంజాబ్

## భటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత, ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రభ

115 ఇళ్లలో ఉపవాస దినాల ప్రార్థనలు నిర్వహించారు. పురుషులు, మహిళలు, యువకుల మధ్య గొలుసుకట్టు ప్రార్థనలు నిర్వహించారు. ఆస్తమా నుండి ఇక్బాల్, దుష్ట ఆత్మ నుండి షెబాజ్ విముక్తి కోసం. భగవాన్పూర్ గ్రామం నుండి ఇందర్జీత్, హర్భన్సా, రాజ్వీర్ కౌర్, చార్జీత్ కౌర్, లఖ్బీత్ సింగ్, హర్విందర్ సింగ్ సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. ఔట్‌రీచ్ పరిచర్య చక్ ఫతేసింగ్ వాలా, గోనియానా, ఫూల్, అంబేద్కర్ నగర్, తమంగాడ్ గ్రామాలకు విస్తరించింది. న్యుమోనియా నుండి జాషువా, చర్మ వ్యాధుల నుండి నాజర్ సింగ్, గర్భాశయ సమస్య నుండి సత్వీర్ కౌర్ మరియు కిడ్నీ స్టోన్ నుండి రాజా స్వస్థత పొందాడు.

బటిండా, గోనియానా, బలువానా, సంగత్ మండి, రామ మండి, తల్వండి సాబో మరియు భాయ్ భగ్తా గ్రామాలకు పరిచర్య విస్తరించింది. భాయ్ రూపా ఉప-కేంద్రానికి దేవుడు సువార్తికుడిని అందించునట్లు. సాధన మరియు సాహిల్ దేవుణ్ణి సేవించడానికి సిద్ధమవుతున్నందున ఔట్‌రీచ్ పరిచర్యలో చేరారు. తుంగ్వాలి గ్రామానికి చెందిన కుల్వంత్ సింగ్‌కు గొంతు క్యాన్సర్, చాంద్ సింగ్ పక్షవాతం మరియు టార్సెమ్ ఎముకల సమస్య నుండి స్వస్థత కోసం. లచ్మన్, బాగీ, కుల్వంత్, బాలా, టార్సెమ్, రైండర్, కాలా, మిశ్రా మరియు మౌనిని ఆల్కహాల్ మరియు డ్రగ్స్ సంబంధిత వ్యసనం నుండి విముక్తి కొరకు. విమ్ సింగ్, లవ్ ప్రీత్, రోహిత్, ముఖేష్, నన్నే, మనోజ్, రాజు, అమిత్, బల్వంత్, సావంత్, రాజా క్రీస్తును తమ రక్షకునిగా స్వీకరించడానికి సువార్త పట్ల ఆసక్తి చూపుతున్నారు.

## మానస

### దెబ్రతా బిస్వాస్ & మన్నా సింగ్

సువార్తతో చేరిన 7 గ్రామాలు, 5 కొత్త కుటుంబాలు, 2 ఔట్రీచ్ సత్సంగ్‌లు నిర్వహించబడ్డాయి, 480 మంది సువార్త కరపత్రాలను హృదయపూర్వకంగా స్వీకరించారు, 4 చర్చి పెద్దల సమావేశం, 2 పిల్లల కార్యక్రమం, 1 మహిళా శిబిరం, 3 బైబిల్ అధ్యయన సమూహాల నాయకుల శిక్షణలు నిర్వహించబడ్డాయి మరియు 1050 మంది విన్నారు. గత నెలలో పామ్ సండే ప్రత్యేక ర్యాలీ ద్వారా 200 మందికి సువార్త పంచబడింది. 37 గ్రామాల్లో 127 ఇళ్లలో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. మందెర్నా గ్రామానికి చెందిన గుర్దీప్ కౌర్ మరియు బియాంత్ సింగ్లు మగబిడ్డతో ఆశీర్వదించబడ్డారు. పక్షవాతం నుండి 60 ఏళ్ల జునీర్ గ్రామానికి చెందిన హుక్కుమ్ సింగ్ ప్రార్థన ద్వారా స్వస్థత కోసం మరియు మార్చి నెలలో అతని పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రార్థన: పాతబస్తీ గ్రామానికి చెందిన కొత్త విశ్వాసి రమేష్ కుమార్ కుటుంబం మొత్తం క్రీస్తును రక్షకునిగా స్వీకరించడానికి మరియు కుటుంబ వివాదం పరిష్కరించబడునట్లు. చర్చి పెద్ద సూర్జిత్ సింగ్ కొడుకు కుల్దీప్ సింగ్ తాగుడు మరియు గొడవల అలవాటు నుండి విముక్తి కోసం.

## మే 4 శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి హెప్సిబా సైరస్ శామ్యుల్, శ్రీమతి లీగిల్ మేరి గోల్డెన్ ఇన్బరాజ్, శ్రీమతి సీత ఐజక్, జెబకుమార్, శ్రీమతి రౌత్ జశోదాబెన్ ప్రమోద్‌కుమార్, శ్రీమతి జెబసీలి డాని-యేల్ మార్వెల్‌రాజ్, శ్రీమతి ఎంజెలిన్ విఘ్నేశ్వరన్, అనిల్ కుమార్, నిరంజన్ కుమార్

## మోగా

### జస్టిన్ వై & సరళ ఝాన్సీ రాణి

ఇద్దరు వ్యక్తులు ప్రభువును తమ రక్షకునిగా అంగీకరించారు. మా విశ్వాసులలో 6 మంది గుడ్ ఫ్రైడే పరిచర్యలో భాగంగా సిలువ పై యేసు పలికిన మాటలను పంచుకున్నారు. మంజు భర్త ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డాడు.

క్రొత్తగా వచ్చిన వారు ప్రభువును అంగీకరించి, యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకొనుటకు. 4 నెలల జోయెల్ చేతులు మరియు కాళ్ళపై గాయాల నుండి స్వస్థత కొరకు. ఐసియులో ఉన్న 6 నెలల పాప అమన్ స్వస్థత కొరకు.

## జైతో

### చిత్తరంజన్ టాండీ & తేజేస్విత

యేసుక్రీస్తును 3గురు వ్యక్తులు అంగీకరించారు. అమన్దీప్ కౌర్, నిషా కౌర్, అమర్జీత్ కౌర్ మరియు జోతి కౌర్‌లు దెయ్యాల బారిన పడి విముక్తి పొందారు. వెనక్కి తగ్గిన చర్చి పెద్ద తన తప్పును గ్రహించి, ప్రభువుపై తన విశ్వాసాన్ని పునఃప్రారంభించాడు. చర్చికి కొత్తగా హాజరవుతున్న జస్వంతర్ సింగ్ మరియు జోహి కుటుంబాలు. చర్చి నుండి దొంగిలించబడిన వస్తువులన్నీ రికవరీ చేయబడ్డాయి.

మల్లా, సంద్వాన్ మరియు ఇతర గ్రామాలలో బోధించబడిన సువార్త ఫలవంతమగునట్లు. ప్రభువుపై తమ విశ్వాసాన్ని తిరిగి ప్రారంభించడానికి వెనుకంజ వేసిన పిండర్, కృష్ణన్ మరియు కల్ కుటుంబాల కొరకు. 2 సార్లు గర్భస్రావాలు జరిగిన రాణి కౌర్ కొరకు. సువార్తను వ్యతిరేకించిన మిండా కౌర్ మరియు కౌసల్యా దేవి మనసు మార్చుకోవాలి.

## బాగ్‌పూర్ణ

### కొంకణి సంపత్ & ఆశా లక్ష్మి

ప్రభువును ఆరాధించడానికి 4 ప్రదేశాలలో బృందాలు సమావేశమవుతున్నాయి. 2 ప్రదేశాలలో విబిఎస్‌లు జరుగుతున్నాయి మరియు ఒక విబిఎస్ తరగతి కొత్తగా ప్రారంభమైంది. 3 గ్రామాలలో సువార్త పంచబడింది. 3 వ్యక్తులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. 7 మంది వెనుకబడినవారు తమ విశ్వాసాన్ని పునఃప్రారంభించారు. చోటియా గ్రామానికి చెందిన సిందర్ దెయ్యాల బారిన పడి విముక్తి పొందాడు. సంజు ఆరాధనకు హాజరుకావడం ప్రారంభించినప్పుడు మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందాడు.

3 గ్రామాల్లో సువార్తతో 1100 మందిని చేరుకునే ప్రణాళిక కోసం, 3 గ్రామాల్లో జీసస్ చిత్రం ప్రదర్శించబడుతుంది మరియు ఈ నెలాఖరు నాటికి 5 గురిని క్రీస్తు వైపుకు నడిపించునట్లు. యువ విశ్వాసులు క్రీస్తు కొరకు ఆత్మలను గెలుచుకోవడంలో ఉత్సాహంగా పాల్గొనాలి. త్వరలో సెకహకల్, డోలత్‌పురా గ్రామాల్లో ఆరాధన బృందం ప్రారంభం కానుంది. అర్ష్ దీప్, కిరణ్ దీప్ రొమ్ము క్యాన్సర్ నుండి కోలుకునేటట్లు. రాజియానా గ్రామానికి చెందిన పాల్ దేవ్ దెయ్యాల బారి నుండి విడిపించబడాలి.

**మే**
**5**
**ఆదివారం**

### పుట్టిన రోజు

ఐ. స్టీఫెన్ జయశీలన్, శ్రీమతి జెస్సీ జీవా ప్రభ డేవిడ్, శ్రీమతి మాబెల్ వసంత కుమారి బాబురాజ్, పుష్పరాజ్, భరణిధరన్

# ఉత్తరాఖండ్

## బాజ్పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర

ఎతవ్వా మరియు దేవ్‌దాత్ గ్రామాలలో సువార్త ప్రకటించబడినప్పుడు 250 మంది వ్యక్తులు విన్నారు. ఇద్దరు వ్యక్తులు యేసుప్రభువు పై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. సువార్త ప్రకటన కోసం బుఖాషా మరియు బన్నఖేడా ప్రజల మధ్య తెరిచిన తలుపులు మరియు ఆధ్యాత్మిక సమావేశాన్ని నిర్వహించడానికి తమ ఇంటిని ఇచ్చిన చోటాలాల్ కుటుంబం. ప్రేమాబాయికి రెండు కళ్లకు ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. బన్నక్కెడ గ్రామానికి చెందిన కొత్త విశ్వాసి సోనావతి (వయస్సు 45) పగిలిన అద్దాలతో తనను తాను గాయపరచుకుని, టెర్రస్ నుండి దూకడానికి ప్రయత్నించిన దుష్ట స్వాధీనత నుండి సంఘ విశ్వాసుల ప్రార్థన ద్వారా విముక్తి పొందింది.

బుకాషా గుంపు ప్రజల మధ్య పరిచర్య వేళ్ళూనుకోవడానికి, పవిత్రాత్మ అనేక మందిని యేసుక్రీస్తు యొక్క విశ్వాసంలో నడిపించడానికి. పుష్పాదేవి మరియు చోటాలాల్ కుటుంబానికి చెందిన సాక్ష్యపు జీవితం కొరకు. రాంకలి తిరిగి చర్చికి తీసుకురాబడి దుష్ట ఆత్మ యొక్క స్వాధీనానికి దూరంగా ఉన్న విశ్వాసి. మోనికా మరియు దీపా తమ భర్తల చేతిలో అనుభవించే శారీరక వేధింపుల నుండి విముక్తి కొరకు. జ్యోతి వెన్నుముక సమస్య, గుండె జబ్బు నుండి మీనాక్షికి స్వస్థత కొరకు.

## మల్దన్‌చూర్

### శిశు పాల్ & అనిత

సువార్తతో చేరిన 2 గ్రామాలు, 4 గురు వ్యక్తులు యేసుక్రీస్తును అంగీకరించారు. గర్వాలీ ప్రజా సమూహంలో సువార్త పరిచర్య జరుగుతోంది. ఇందర్జీత్ టిబి నుండి కోలుకున్నాడు. 6 నెలలుగా నోటి క్యాన్సర్ బాధపడుతున్న విజయ్, అతని సోదరి మా మిషనరీలను అతని కోసం ప్రార్థించమని అభ్యర్థించినప్పుడు ప్రార్థనల ద్వారా ఆ తర్వాత అతను తినగలిగాడు మరియు మాట్లాడగలిగాడు.

హరినగర్‌లో సాధారణ కూడికలు ప్రారంభం కావడానికి. మాడ్రీ కటల్ మరియు గురుమీత్ దెయ్యాల నుండి విడిపించబడాలి. కాళిదాస్, సందీప్, కాళీచరణ్ మరియు చంపా ప్రభువుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవాలి.

**మే**
**6**
**సోమవారం**

### పుట్టిన రోజు

ఎస్. రాజేంద్రన్, శ్రీమతి ఇ. క్రిస్టి రాజన్, సంధ్యా నాయక్, శ్రీమతి విమల డైసీ జాన్‌పాల్ హారిస్, డి. సామ్‌రాజ్, టి. శ్రీను

## నానక్‌మట్ట

### రామసామి జెరోం & ఆంటోని రాజం

5 కొత్త గ్రామాలలో 150 మంది ప్రజలు సువార్తను స్వీకరించారు. జోస్త కాలనీకి చెందిన వికాస్ ఫిట్స్ నుంచి ప్రార్థన ద్వారా కోలుకున్నాడు. హర్దాస్పూర్ గ్రామం రోహిత్ ప్రార్థన ద్వారా దుష్టశక్తుల నుండి విముక్తి పొందాడు. రోహిత్ మరియు శివాని కుటుంబాలు కొత్తగా చర్చికి వస్తున్నాయి. బిజిలి కాలనీలో నివాసముంటున్న విశ్వాసి కస్మీరిసింగ్ ఆర్థిక ఇబ్బందులను తీర్చుకునేందుకు అప్పు తీసుకున్నాడు.

పేదరికంలో ఉన్న గెరుడర్సింగ్ కుటుంబం ఆర్థికంగా ఆశీర్వదించబడాలి. జామ్ నగర్ జోతి యొక్క అక్కకు తగిన జీవిత భాగస్వామి కొరకు. ఛాతి నొప్పి నుండి రాణి స్వస్థత కొరకు. అమ్కేడా గ్రామానికి చెందిన తిర్లోఖ్సింగ్ కుటుంబానికి మరియు హుర్దాస్పూర్ గ్రామానికి చెందిన రోహిత్ కుటుంబానికి మరియు షెవానీ కుటుంబానికి ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి అన్ని అడ్డంకులను తొలగించబడడానికి. శివానీకి మగబిడ్డను అందించాలని ఆమె కుటుంబ సభ్యులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మద్యానికి బానిసైన మక్సలాల విడిపించడానికి. నడవలేని, మాట్లాడలేని 9 ఏళ్ల బాలిక పరి కొరకు.

## హర్యానా

## రతియా

### కార్తికేయన్ &జయంతి

విశ్వాసి రాజ్ కుటుంబం కొత్త ట్రాక్టర్ని కొనుగోలు చేసింది. వైద్యం చేసే పారి కోసం, ఒక సంవత్సరం పాప పరి అనారోగ్యం నుండి మరియు జాస్మిన్ వాంతుల సమస్య నుండి స్వస్థత పొందింది. 250 మందికి సువార్త మరియు 200 కరపత్రాలు మరి యు 5 కొత్త నిబంధనలు అందించాము. మహిళల సభ, సత్సంగ్, రాత్రి సభ, రింగు వివాహం ఘనంగా జరిగింది. మహిళలు మరియు యువత మధ్య క్రమంగా ప్రార్థనలు జరుగుతున్నాయి.

దుష్టశక్తుల నుండి జెస్మీత్, గుర్విందర్ మరియు సుర్జవాన్ విముక్తి కోసం. రేఖ, పాలో, సత్పాల్, మంజీత్, విజయ్ పిల్లలతో ఆశీర్వదించబడాలి. ఫజల్, గుర్మీత్, మంజీత్ మరియు హుకుమిబాయిలయిఅ గర్భాశయ తిత్తి సమస్య కొరకు. ఆశా, ప్రేమో, సానియా, ఓమికి కిడ్నీ స్టోన్ సమస్య కొరకు. ప్రియాంక మరియు పూజకు సుఖ ప్రసవం కొరకు. గురుచంద్రా సింగ్ కిడ్నీ సమస్య మరియు టిబి నుండి మరియు బాబ్లీ టిబి నుండి స్వస్థత కొరకు.

**మే**
**7**
మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి గుణసెల్వి ఫ్లారెన్స్ సుదర్శన్, సమరేంద్ర సింగ్, జె. డానియేల్ అరుల్‌మణి, శ్రీమతి నహోమి రాజం సా భునియా, శ్రీమతి మంగా గోపికృష్ణన్, ఎస్. కుమార్‌వేల్

## ఫతేబాద్

### డేవిడ్. ఎస్ & జెబ గ్రేస్

కొత్తగా 480 మందికి సువార్త ప్రకటించబడింది. 7 గురు కొత్త నిబంధనలు మరియు 3 పూర్తి బైబిల్ పొందారు. 20 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. అంగుని ఒక వితంతువు యొక్క మామగారు ఆమెను ఆదివారం ఆరాధనకు హాజరుకాకుండా అడ్డుకున్నారు మరియు ఆమె మరియు ఆమె కుమారులకు వ్యతిరేకంగా అతను చేతబడి చేసే విశ్వాసాన్ని విడిచిపెట్టమని ఆమెను బెదిరించాడు కానీ ప్రభువు ఆమెను మరియు ఆమె కుమారులను అన్ని దుష్ప్రభావాల నుండి రక్షించాడు. వీనీష్ భార్య, తన భర్త కుటుంబ ప్రార్థనలో పాల్గొనమని ప్రార్థించినప్పుడు అతను బైబిల్ చదువుతూ ఇప్పుడు ప్రార్థించేలా ప్రభువు సహాయం చేశారు.

సబ్ సెంటర్ వుహునా తాసిల్‌లో ప్రారంభించిన పరిచర్య ఫలవంతమగునట్లు. అరోడా మెహతా పీపుల్ గ్రూప్‌కు చెందిన ముఖేష్ మద్య వ్యసనం నుండి విముక్తి కొరకు కోహ్ కొడుకు ఊపిరితిత్తుల సమస్య నుండి విముక్తి పొంది ప్రభువును అంగీకరించాలి. స్థానిక సువార్తికుడు రామ్ రేగా కాలేయ సమస్య నుండి స్వస్థత కొరకు.

## రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

ఉండోలి మరియు చంద్రవాస్ అనే రెండు గ్రామాల నుండి సువార్త వినిన 190 మంది. యేసుక్రీస్తు శిష్యులుగా మారిన 5 మంది వ్యక్తులు. ప్రార్థన ద్వారా స్త్రీ జననేంద్రియ సమస్య నుండి పూర్తిగా కోలుకున్న ఆశహాస్. కమల్ భార్య రేష్మీ వివాహం అయిన 9 సంవత్సరాల తరువాత ప్రార్థన ద్వారా గర్భవతి అయ్యింది. డితాలి, ఖేమ్రాజ్ మరియు లీలా ప్రార్థన ద్వారా దుష్టశక్తుల నుండి విముక్తి పొందారు. రాహుల్ మరియు అతని తల్లి ప్రార్థన ద్వారా మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందారు.

స్థానిక ప్రజల మద్దతు మరియు భాగస్వామ్యంతో వాసాల గ్రామంలో చర్చి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడం కొరకు. రాజ్‌కుమార్, ప్రకాష్‌కు క్యాన్సర్ నుంచి వైద్యం కొరకు. కేవారం, పిన, ముఖేష్ మరియు విజయులకు దుష్టశక్తుల నుండి విముక్తి కొరకు. సుక్నా టిబి మరియు లోబిపితో బాధపడుతున్నందున ఆమె సుఖప్రసవం కొరకు. కంటిలో శుక్లం మరియు మధుమేహం ఉన్నందున ఆనంది లాల్‌కు విజయవంతమైన కంటి ఆపరేషన్ కొరకు.

## ఖజువాలా

### వి కుమార్ & ప్యాట్రిసియా

రావ్లా గ్రామానికి చెందిన సుమన్ వివాహం మంచిగా జరిగింది. రావ్లా గ్రామానికి చెందిన నవనాథ్ తన ఇంటి మొదటి అంతస్తు నుండి పడిపోయినప్పుడు రక్షించబడ్డాడు. విశ్వాసులు తమ తమ ప్రదేశాలలో ఉపవాస ప్రార్థన మరియు బైబిల్ అధ్యయనాన్ని నిర్వహిస్తున్నారు. నిరుప కణ్ బహిరంగంగా తన విశ్వాసాన్ని ప్రకటించడానికి సిద్ధపడుతుంది.

తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్న విశ్వాసి గురుచరణ్ కొరకు. యేసును కనుగొని తన జీవితాన్ని ఆయనకు అప్పగించడానికి బైబిల్ చదువుతున్న విశాల్ కొరకు. మానసిక అనారోగ్యం నుండి విశ్వాసి గుల్వింద‌ోర్ విముక్తి కోసం. సర్వంసింగ్ రక్షణ కోసం. గురుందర్ సింగ్ పిల్లలతో ఆశీర్వదించబడటానికి మరియు క్రీస్తును ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించడానికి.

**మే 8 బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

వై. జస్టిన్, శ్రీమతి నిరుపమ ఖోస్లా నాథన్ కుమార్

## ఖేర్వారా

### భోయా దేవ్‌భాయ్ & జముబెన్, కెనోజ్ స్టాన్లీ & చాందిని, దేబాషిస్ హెంబ్రోమ్ & షెఫాలీ హన్స్‌డా

మన సువార్తికుడు కాంతిలాల్ హరాది విరేచనాలు మరియు వాంతుల నుండి స్వస్థత పొందాడు. విశ్వాసుల సువార్త మరియు ప్రార్థన ద్వారా మడ గ్రామ సుర్తా సురక్షిత ప్రసవం ద్వారా మగబిడ్డతో ఆశీర్వదించబడింది. విశ్వాసి గజు కొడుకు కీర్తన్ స్పృహ తప్పి పడిపోయినప్పుడు ప్రార్థన ద్వారా అతనికి వైద్యం చేసినప్పుడు స్వస్థత పొందాడు. మోటారు సైకిల్ పై నుంచి పడి అపస్మారక స్థితిలో ఉన్న ఘటూ గ్రామ శివానిని రక్షించబడ్డాడు.

సువార్తను వ్యతిరేకించే గోజియా గ్రామం ఖాతు ఖరాది యేసుక్రీస్తు ప్రేమకు ప్రతిస్పందించడానికి. అకస్మాత్తుగా మూగ మరియు వణుకుతో బాధపడుతున్న నానోడ గ్రామ గాయత్రి మరియు గత కొన్ని నెలలుగా రక్తం వాంతులు చేస్తున్న గడవటేశ్వర్ గ్రామ గోరీతో పాటు కడుపు మరియు శరీరం వాపు నుండి రత్నిని దేవుడు స్వస్థపరిచాడు. భర్తను కోల్పోయిన ఘుఘ్రా గ్రామం లీల ఆదరణ కోసం. అమాలియా గ్రామ అర్జున్ ఫిట్స్ నుండి నయం చేయబడడానికి. దేవుడు విశ్వాసుల బావులు మరియు బోర్వెల్స్‌లో నీటి కొరతను అనుభవిస్తున్నందున నీటి వనరులను తెరుచునట్లు. యేసుక్రీస్తును అంగీకరించడానికి హెరావాడ సమాజాన్ని వ్యతిరేకించే వ్యక్తులు కొరకు.

## హనుమాన్‌ఘర్

### రాజీ నాయక్ & ఝూన్సీభాయ్

3 గురు వ్యక్తులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. బైబిల్ అధ్యయన సమూహాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. సోనుభాయ్ దెయ్యాల బారి నుండి విముక్తి పొందింది. క్రైస్తవ వ్యతిరేకియైన సుకా సింగ్ దేవుని వాక్యం విని పరిశుద్ధాత్మ అతనిలో పనిచేసినందున దేవునికి క్షమాపణలు కోరాడు.

బైబిల్‌ను తిరిగి ఇచ్చిన పూజ తిరిగి విశ్వాసంలోకి రావడానికి. సతీష్ మరియు అతని పిల్లలు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. అంజలి మరియు సునీత స్త్రీ జననేంద్రియ సమస్యల నుండి కోలుకునేటట్లు. మంక్‌సర్ గ్రామంలో ప్రతి వారం కనీసం ఒకటి నుంచి ఇద్దరు మృత్యువాత పడే వింత ఘటనలు ఆగడం లేదు.

## సంగరియా

### అమిర్‌కాంత్ & దిగల్ నిరోలా

గుడ్ ఫ్రైడే కూడికకు 50 మంది విశ్వాసులు, పునరుత్థాన ఆరాధనకు 80 మంది హాజరయ్యారు. సాక్సీవాలా గ్రామంలో కొత్త పరిచయాల కోసం. 4 గురు వ్యక్తులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు.

సువార్త విన్న ప్రియాంక, సునీత, మమత, జోతి, గులాబ్ సింగ్ మరియు భకత్ సింగ్ చక్కగా స్పందించాలని. విశ్వాసుల పిల్లలు దేవునికి భయపడే జీవిత భాగస్వాములను పొందడానికి. నాగరాన గ్రామంలో చర్చి నిర్మించేందుకు భూమిని సేకరించాలి. పాక్రియా ప్రజల సమూహంలో సువార్త తెరిచిన తలుపు కోసం.

## మే 9 గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి ముత్తు సెల్వి సెంథిల్ కుమార్,

వఘేరా ప్రమోద్ కుమార్ ధర్మాభాయ్

## టప్పుకర

### జాన్సన్ తమిళ్ సెల్వన్ (రిటైర్డ్) & రాజమ్మాళ్ తమిళ్ సెల్వన్,

### డేనియల్ మార్వెల్‌రాజ్ & జెబసీలీ

గత ఆర్థిక సంవత్సరంలో 20 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 1000 గంటల ప్రార్థనకు హాజరైన తర్వాత, 17 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసు సరగౌ గ్రామానికి చెందిన సిలో తన పక్షాన తీర్పు వచ్చేలా దేవుడు సహాయం చేశాడు. సుమన్ తాను పోరాడుతున్న గర్భాశయ సమస్య నుండి వైద్యం పొందడం వల్ల తన విశ్వాసాన్ని ఒప్పుకుంది. 1000 గంటల ప్రార్థనకు స్థిరంగా హాజరైన తర్వాత దేవుడు సుమన్, బబ్లీ, అశోక్, సునీత మరియు ప్రీతీలకు జీతం పెంచబడడం ద్వారా ఆశీర్వదించాడు.

పూజ మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందడానికి. మాట్లాడలేని, నడవలేని పాప సోనుని దేవుడే స్వస్థపరచాలని, దాని తల్లిదండ్రులు ప్రభువును అంగీకరించాలి. మాఫియా గ్యాంగ్‌లో భాగమైన వికాస్, ప్రభువును అంగీకరించడానికి, డ్రగ్స్ వ్యాపారం మరియు దొంగతనం మానునట్లు. తమ జీవితాల్లో సరైన జీవిత భాగస్వాములు కావాలని ఎదురుచూస్తున్న 8 మంది అబ్బాయిలు మరియు 14 మంది అమ్మాయిల కోసం.

## ఉత్తర ప్రదేశ్

### భర్త్వాన

### ఎస్ రాజన్ & జెబమలర్

సువార్తను 6 కొత్త గ్రామాలకు తీసుకెళ్లడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. కత్మౌ గ్రామానికి చెందిన కాజల్, మదోఫ్ గ్రామానికి చెందిన సతీష్ కుమార్ మరియు కొట్టి గ్రామానికి చెందిన రాగిణి మరియు రజిని దుష్టశక్తుల నుండి విముక్తి పొందారు. మూర్చా గ్రామానికి చెందిన గంగాశ్రీకి నోటి క్యాన్సర్ నుంచి వైద్యం అందించినందుకు. అజిత్మల్ గ్రామం పూనముకు మగబిడ్డను మరియు బిధునా గ్రామం ఫేవాకు వివాహం అయిన 8 సంవత్సరాల తర్వాత ప్రార్థన ద్వారా మగ శిశువుతో ప్రభువు ఆశీర్వదించినందుకు.

ఇటీవలి గర్భస్రావమైన భర్త్వాన కాలనీకి చెందిన మనీషా- సచిన్ కుటుంబాన్ని దేవుడు ఓదార్చునట్లు. మెహనా చర్చి కోర్టు కేసు ఛేదించబడాలని మరియు ఆదివారం ఆరాధనను అడ్డుకోవడం వెనుక ఉన్న వ్యక్తులు యేసుక్రీస్తు ప్రేమతో తాకబడడానికి. కొట్టి గ్రామం లాంగ్రీ కుటుంబం (ఇద్దరు కొడుకులు మరియు కోడళ్ళు), సజోఖరి గ్రామం రాణి మరియు పుష్ప, రాంపూరా పేయర్ గ్రామం సిల్మతి, అచల్దా గ్రామం జోతి మరియు భరాపూర్ దీప్ కుమార్ దుష్టశక్తుల నుండి విముక్తి కోసం. బర్బురా గ్రామం మమతకు 12 ఏళ్ల వైవాహిక జీవితం గడిచినా సంతానం కలగకపోవడంతో ఒక పాపతో ఆశీర్వదించబడడానికి. రాధకు గుండె జబ్బు నుంచి, మెహనా గ్రామానికి చెందిన రజినీకి కడుపులో కణితి, రజనీపూర్ గ్రామానికి చెందిన కోమల్‌కు పిత్తాశయంలో రాయి, సంగీత గర్భాశయంలో కణితి, కల్క ప్రసాద్ కాలేయం వాపు, కుర్థా గ్రామానికి చెందిన కులదీప్ మానసిక సమస్య, గాలింపుటా గ్రామానికి చెందిన మమత కాలేయం నుంచి స్వస్థత కొరకు. వాపు మరియు గర్భాశయం ఇన్ఫెక్షన్ మలేరియా మరియు టైఫాయిడ్ నుండి అచల్దా గ్రామం ఆర్తి, నోటి క్యాన్సర్ నుండి మసూద్పూర్ గ్రామానికి చెందిన రాణి మరియు ప్రేగు వాపు నుండి బహదూర్పూర్ గ్రామానికి చెందిన అంకిత్ స్వస్థత కొరకు.

**మే**

**10**

**శుక్రవారం**

### పుట్టిన రోజు

కెన్నెత్ కరియప్ప, శ్రీమతి రత్నమ్మ సంధ్యా నాయక్, శ్రీమతి జెయ గౌరి సిరి సెల్విన్, శ్రీమతి శాంతమ్మల్ జాన్సన్, వుం బియాక్ లాల్, శ్రీమతి చరణి దిహే, శ్రీమతి షీబా పుష్పరాని జాన్ పెనిన్, హెన్రీ సోలొమోన్, బంగారు నాయుడు కర్రి, శ్రీమతి రష్మి ప్రవ ప్రతాప్ రహాంగ్, శ్రీమతి సంగీత జెసింత ఇమ్మానుయేల్, డానియేల్ ధనసింగ్

## గోండా

### ఓంప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

సుమిత్ మరియు నిషు బాబు తమ 12వ తరగతి బోర్డు పరీక్షను విజయవంతంగా పూర్తి చేయగలిగారు. రంజన్ గోండా విశ్వాసి గదూర్ కూతురు పాపతో ఆశీర్వదించబడింది. తల్లిదండ్రుల సహకారం ద్వారా హాస్టల్ కోసం కొత్త ఇన్వర్టర్ మరియు బ్యాటరీని పొందాము. వేము బైబిల్ అధ్యయనం, చిన్న సమూహ ప్రార్థనలు, ఫాలోఅప్, కాటేజ్ సమావేశాలు, పిల్లల తరగతులు మరియు వివిధ గ్రామాలలో సందర్శించడం మరియు ప్రార్థించడం వంటివి క్రమంగా నిర్వహించునట్లు. కొత్త పరిచయాలైన తిల్ఖాయ్, ఖేరోరా, సంభూతారా, కుకుర్భోక్వా, భలువా, గంగావాల్ బజార్ మరియు నాథ్ నగర్ గ్రామాల్లో దేవుని ప్రేమకు సానుకూలంగా స్పందించడానికి.

నిషు బాబు మరియు సుమిత్ తమ బోర్డు పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని. యుపిలో ప్రస్తుత పరిస్థితులతో సంబంధం లేకుండా విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా నిలబడాలి. గత 10 సంవత్సరాలుగా దుష్టశక్తుల బారిన పడుతున్న విద్యారాం తల్లి విడిపించబడడానికి. మా మిషనరీ తుంపా చౌదరి తండ్రి క్యాన్సర్ నుండి కోలుకునేటట్లు. లక్నో హైకోర్టులో హాస్టల్ భూమి కేసులో వాదిస్తున్న లాయర్ వి. నాగ్ కొరకు మరియు సానుకూల తీర్పు పొందడానికి.

## జలౌన్

### రాకేష్ గవిత్ & రేష్మా మారుతి

4 గురు యేసుక్రీస్తును అంగీకరించారు. సువార్తతో 2 కొత్త గ్రామాలు చేరుకున్నాము. వఫ్లీ గ్రామంలో గుడ్ ఫ్రైడే కూడిక మరియు ఈస్టర్ ఆదివార ఆరాధన సిర్సకలార్, డమ్రాస్ మరియు మద్నీపూర్ గ్రామాల్లో నిర్వహించాము.

సిర్సకలార్ విశ్వాసులు ప్రభువులో ధైర్యాన్ని కలిగి ఉండటానికి మరియు వారు ఎదుర్కొనే సమస్యలను అధిగమించడానికి. లోధిపురా గ్రామానికి చెందిన రోషన్ దెయ్యాల దాడుల నుండి విముక్తి కొరకు. కంజారి గ్రామం మరియు హర్సింగ్‌పూర్‌లో తెరిచిన తలుపుల కోసం, మేము ఒక కుటుంబాన్ని కొత్త పరిచయంగా పొందాము.

## మే 11
శనివారం

### పుట్టిన రోజు

అగస్టస్ పుష్పరాజ ,

శ్రీమతి జోన్స్ స్వీట్‌లైన్ పాల్ డానియేల్, వి. ఆనంద కుమార్ సెల్వరాజ్, శ్రీమతి జెన్సీ శాంతకుమారి

## ఘటంపూర్

### హెలున్ జె.తౌతాంగ్ & గైతియాంగ్‌చింగ్

ఎక్కువ సంఖ్యలో చర్చిలు తెరవబడటంతో ఘటంపూర్ ఫీల్డ్ నెమ్మదిగా సాధారణ స్థితికి చేరుకుంటుంది. పామ్ సండే, గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఆదివారం చాలా చర్చిలలో గత సంవత్సరం కంటే పెద్ద విశ్వాసుల భాగస్వామ్యంతో జరుపుకున్నారు. ఘటంపూర్ ప్రధాన చర్చిని శుభ్రపరచడం మరియు పునరుత్థానం ఆదివారం సేవ కోసం మిషనరీ కుటుంబం మరియు సువార్తికుడు అనిల్ కుమార్ ప్రారంభించారు. సవాళ్లు ఉన్నప్పటికీ విశ్వాసంతో ఉన్న రీనా ఇప్పుడు కుటుంబంలో ప్రేమను అనుభవిస్తుంది మరియు ఆమె కుమారుడు వైభవ్‌కు చేసిన రక్త పరీక్ష ద్వారా బ్లడ్ క్యాన్సర్ లేదని నిర్ధారించబడింది.

ఘటంపూర్ ఫీల్డ్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఏ మిషనరీ లేదా సువార్తికుడు తప్పుడు పోలీసు కేసుకు బలై మళ్లీ జైలుకెళ్లకుండా ఉండేందుకు. సురేంద్ర కుమార్ ఆధ్యాత్మికంగా పునరుద్ధరించబడాలి మరియు జహనాబాద్ చర్చిని సమావేశానికి తెరవాలి. ఘటంపూర్ ప్రాంతాలలో చాలా చురుకుగా ఉన్న క్రైస్తవ వ్యతిరేక సమూహాలు మరియు వారి మద్దతుదారులు యేసు ప్రభువు చేత తాకబడి పశ్చాత్తాపపడటానికి. శాంతియుతమైన కథారా సబ్ సెంటర్లో క్రైస్తవ వ్యతిరేక గ్రూపులు ఇటీవల మరింత చురుకుగా మారుతున్నాయి, మనకు దేవుని రక్షణ కొరకు.

## జింజాక్

### సమరేంద్ర సింగ్ & సుస్మిత

6 మంది వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. గత 2 నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న మా కొత్త విశ్వాసి కుమార్తె నిన్సీ ప్రార్థన ద్వారా స్వస్థత పొందుకుంది. కుకర్ పూర్వా, మోల్గి, కరాచీ, కాన్పూర్ గ్రామాలకు చెందిన విశ్వాసులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. దాదాపు 100 మంది వ్యక్తులకు సువార్త పంచబడింది మరియు 50 మంది వ్యక్తులు కొత్త నిబంధనలను స్వీకరించారు.

అన్ని చర్చిలలో విబిఎస్ కార్యక్రమాలను నిర్వహించే ప్రణాళిక ఫలవంతం కావడానికి. విబిఎస్ ఉపాధ్యాయుల శిక్షణ విజయవంతం కావాలి. రామ్ గాంధీకి సంతానం కలగాలని. ప్రభుత్వ పరీక్షలకు హాజరైన విశ్వాసుల పిల్లలు అధిక మార్కులు సాధించి ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు.

**మే 12**

**ఆదివారం**

**పుట్టిన రోజు**

కె. కుమార్ పాల్, శ్రీమతి మిథిలేష్ దీపార్తన

## కాన్పూర్ ప్రాంతీయ కార్యాలయం

### మోంగ్రై ఫోం & నిషా ఫోం

ప్రతికూల పరిస్థితులతో సంబంధం లేకుండా పోఖ్రాయన్ మరియు బిల్హౌర్ ఫీల్డ్ విశ్వాసులకు 3 క్రైస్తవ వివాహాలు చర్చిలో జరిగాయి. ప్రతికూల పరిస్థితులతో సంబంధం లేకుండా 13 కొత్త గ్రామాలను చేరుకోవడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. మా ప్రార్థనలు విని మూర్సా గ్రామానికి చెందిన గంగా శ్రీ నోటి క్యాన్సర్ నుండి నయం చేసినందుకు. మండి గ్రామంలో నివసిస్తున్న నట్ కమ్యూనిటీ విశ్వాసులకు మా పోఖ్రాయన్ ఫీల్డ్ మిషనరీలు అక్షరాస్యతను అందించడం ప్రారంభించునట్లు. విబిఎస్ నిర్వహించడానికి పాటలు మరియు ఇతర సామగ్రిని సిద్ధం చేయగలము. పోకారణ్యన్ చర్చి కాంపౌండ్లోని చర్చి ఆధారిత శిక్షణా కేంద్రాన్ని పూర్తి చేయుడానికి దేవుని మార్గదర్శకత్వం మరియు రక్షణ కోసం, విశ్వాసుల ప్రయోజనం కోసం ఈ ప్రాజెక్ట్‌ను ఢిల్లీ ప్రార్థన సమూహం వారు స్పాన్సర్ చేస్తామని హామీ ఇచ్చారు. మా సువార్తికుడు కమల్ కుమార్ తల్లి ప్రమాదానికి గురై, చేతులు మరియు కాలు ఫ్రాక్చర్ అయి, చికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చేరిన విశ్వాసి పంకజ్ తండ్రి వైద్యం కోసం. అన్ని మిషన్ ఫీల్డ్‌లలో నిర్వహించాల్సిన విబిఎస్ కార్యక్రమాలు ఫలవంతం కావడానికి మరియు చాలా మంది పిల్లలు పాల్గొనడానికి మరియు యేసుక్రీస్తు ప్రేమను తెలుసుకోవడానికి. బహువా, మహేనా, పవన్, జెహనాబాద్ మరియు ఘటంపూర్‌లలో నిలిపివేయబడిన ఆరాధన తిరిగి పునప్రారంభించడం కోసం. ఉత్తర ప్రదేశ్‌లో సేవ చేస్తున్న మిషనరీలు మరియు సువార్తికుల రక్షణ మరియు మార్గదర్శకత్వం కోసం అలాగే వారి మంచి ఆరోగ్యం కోసం.

## మధ్యప్రదేశ్

### చిరియా

### మహేంద్రన్ & పుష్పం

20 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. దయారాం బావిలో పడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా, విశ్వాసి భానుభాయ్ బావిలోకి దూకి అతని రక్షించి దయారాంతో సువార్త పంచుకున్నాడు మరియు అతని కోసం ప్రార్థించాడు. మల్లుమైన్ భార్య అకస్మాత్తుగా కుప్పకూలిపోయింది మరియు అతను ఆమె కోసం సుమారు 10 గంటలపాటు ప్రార్థించాడు, ఆ తర్వాత ఆమె తన స్పృహలోకి వచ్చింది. లాలీ ప్రార్థన ద్వారా సి-సెక్షన్ లేకుండా సాధారణంగా ప్రసవించింది.

సువార్తను వ్యతిరేకించే హర్సింగ్ పటేల్‌కు సువార్త ప్రకటించబడింది. కాళ్ళ వాపు నుండి విక్రమ్ స్వస్థత కొరకు. బిల్గేట్ చర్చి నిర్మాణాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయగలుగునట్లు. రాజారాం, బురు, జీరులా మరియు మధు ప్రభువుపై తమ విశ్వాసాన్ని తిరిగి కొనసాగించడానికి. గీత భర్త యొక్క రక్షణ కొరకు.

## మే 13 సోమవారం

### పుట్టిన రోజు

టి. ఆల్బిన్, ఇ. మిత్రన్, రమేష్ వేల్‌రాజ్, నెహెమ్యా ముత్తయ్య యు. శామ్యూల్, శ్రీమతి పంకజం హరిబాబు గుండ్ర, శ్రీమతి హన్నా మేరి ప్లెషర్ రాజేంద్రన్

## పాల్

### వెంకటేష్ & షీబా

5 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 567 మంది వ్యక్తులు సువార్త కరపత్రాలను స్వీకరించారు. పిపాల్కురా భర్త ఆమెతో గొడవ కారణంగా ఇల్లు వదిలి వెళ్ళాడు, పార్థనకు సమాధానంగా ఇంటికి తిరిగి వచ్చాడు. కళ్లకు రాడ్ తగలడంతో సెప్టిక్‌గా మారిన ధర్‌సింగ్ కుమారుడి కన్ను ఇప్పుడు నయమైంది.

పుల్లిబెన్ కాళ్లు కుళ్లిపోయే స్థితిలో ఉన్నాయి, అతనికి ప్రభువు స్వస్థత కొరకు. సునీల్ తన వినికిడి శక్తిని తిరిగి పొందడానికి. కస్తూరి పక్షవాతం నుండి కోలుకుంది. సువార్తను వ్యతిరేకిస్తున్న అంబాబాని గ్రామపెద్ద ప్రభువును అంగీరించుట్లు.

## కడోరా

### బిమల్ చంద్ర ముర్ము & చింతామణి

సువార్త 143 మందికి బోధించబడింది. మూడు చోట్ల 1000 గంటల ప్రార్థనలు విజయవంతంగా జరిగాయి. శివాని గ్రామంలో 8 సంవత్సరాల క్రితం చర్చి నిర్మించడానికి కొనుగోలు చేసిన స్థలంలో వ్యతిరేకత వచ్చింది కాబట్టి చర్చి నిర్మించలేదు, కానీ ఇప్పుడు ప్రార్థన కారణంగా ఒక చిన్న గది నిర్మించబడింది మరియు దానిలో ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ సంవత్సరం చివరి నాటికి 100 మంది వ్యక్తులు క్రీస్తు వైపుకు నడిపించబడునట్లు. మంకి, చందన్‌పూర్ మరియు ఇటోరాలో పెద్ద స్థాయి ఔట్‌రీచ్ ప్రోగ్రాం ఎటువంటి సమస్యలు లేకుండా కొనసాగేందుకు ప్రణాళిక చేయబడింది. పరిచర్య కోసం ఇటోరా ప్రాంతానికి వెళ్తున్న మా స్థానిక సువార్తికుడు నివసించడానికి మంచి ఇల్లు పొందడానికి.

### ప్రాణాంతకమైన విషం –ఇది బాధించదు

పశ్చిమ బెంగాల్‌లోని బగావత్ జిల్లా మానిక్‌పూర్ గ్రామంలో లూటియా టుడు అనే విశ్వాసి నివసిస్తున్నది. ఆమె ప్రార్థనా యోధురాలు మరియు గ్రామంలోని ప్రతి ఒక్కరికీ సహాయం చేస్తుండేది. ఆమె తన పొదుపు మొత్తంతో తన గ్రామంలో ఇంటిని నిర్మించడం ప్రారంభించినప్పుడు, అసూయతో పొరుగువారు ఆమె ప్రయత్నాలను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అయితే, లూటియా టుడు తన ప్రార్థనల ద్వారా ప్రతి అడ్డంకిని అధిగమించి నిర్మాణాన్ని కొనసాగించింది. ఫలితంగా, ఆమె పొరుగువారు పగ పెంచుకున్నారు మరియు ఆమెకు వ్యతిరేకంగా వ్యవహరించడం ప్రారంభించాడు. ఒక రాత్రి భోజనం చేస్తున్నప్పుడు, ఆమె తన ఆహారంలో అసాధారణమైన రుచిని గుర్తించి, తినడం మానేసింది. విచారణలో, ఆమె ఖాళీ పురుగుమందుల బాటిల్‌ను కనుగొంది మరియు ఆమె ఆహారం విషపూరితమైందని గ్రహించింది. ఆమె వెంటనే రక్షణ కోసం ప్రార్థించింది, మరియు దేవుని దయతో విషం ఆమెపై ఎటువంటి ప్రభావం చూపలేదు. దేవునికి మహిమ!

## మే 14 మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి జ్ఞానపుష్పం అరుల్‌రాజ్, వినోద్ కుమార్ సింగ్, కె. రవి, శ్రీమతి మమత తిమ్మన్న, రూత్ మాల్టో

# జీపూర్

## చతాపూర్

### రవి రాథోడ్ & సుధా రాణి

కుష్టు వ్యాధి నుండి బరున్ సదాకు వస్తున్న స్వస్థతను బట్టి. విశ్వాసి డెరెన్ సదా వివాహం దేవుని మహిమార్థం జరిగింది. జెర్వా గ్రామానికి చెందిన పప్పు మరియు అతని తల్లి ఆదివారం ఆరాధనకు హాజరయ్యేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురైనప్పుడు ప్రభువు వారిని కాపాడాడు. లాల్పూర్ గ్రామానికి చెందిన పులు సదా మరియు అతని భార్య వెనుకబడిన విశ్వాసులు ఇప్పుడు వారి విశ్వాసానికి తిరిగి వచ్చారు మరియు ఆరాధనకు హాజరవుతున్నారు. హరియార్రా గ్రామం నుండి కొత్త పరిచయ వ్యక్తి కోసం, తన ఆవును పోగొట్టుకున్నప్పటికీ అలాగే గత నెలలో ప్రమాదానికి గురైనప్పటికీ, అతను నిరంతరం ప్రార్థన కూడికకు హాజరవుతున్నాడు. బరన్ సదా కుటుంబ సభ్యులు కుష్టు వ్యాధి నుండి పూర్తిగా కోలుకోవాలని. క్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించని సువార్త విన్న బబువాన్ గ్రామానికి చెందిన సాంబు మరియు ముఖేష్ కొరకు. కతియా మరియు బేలా గ్రామాలలో సువార్త తలుపులు తెరవబడునట్లు. కుష్టు వ్యాధి నుండి అర్రాహా గ్రామానికి చెందిన శాంతి, లాల్పూర్ గ్రామానికి చెందిన బోలిదేవి క్యాన్సర్ నుండి మరియు బాబులాల్ కడుపులో కణితి నుండి స్వస్థత కొరకు. మన విశ్వాసులైన రాజేష్ మరియు హీరాలాల్ కుటుంబాల పూర్వీకుల ఆస్తిని ఇప్పుడు కొందరు అగ్రవర్ణాల వారు తమదిగా క్లెయిమ్ చేస్తున్నారు. వీరికి వేరే భూమి లేదు, తరతరాలుగా ఈ భూమిలోనే జీవిస్తున్నారు. వలస విశ్వాసులు మంచి సహవాసాన్ని కనుగొనడానికి మరియు అన్ని చెడుల నుండి తమను తాము దూరంగా ఉంచుకోవడానికి. టిబి నుండి దయానందు స్వస్థత కొరకు, చర్మ అలెర్జీ నుండి వాసుదేవ్ కోడలు, గుండె సమస్య నుండి రాంబట్టి, దుష్టాత్మ భయం నుండి బీబా కుమారి మరియు వెన్నెముక సమస్య నుండి రాజేష్ స్వస్థత కొరకు.

## నమ్మకమైన ప్రార్థన

ఆంధ్ర ప్రదేశ్‌లోని దామలచెరువు జిల్లాలోని నెల్లిమందపల్లి గ్రామంలో సుబ్రమణి అనే ఒక విశ్వాసి కొత్త పరిచయమయ్యారు. సుబ్రమణి, తన గర్భవతి అయిన ఆవు అనారోగ్యంతో మరియు తినడం మానేసినప్పుడు బాధాకరమైన పరిస్థితిని ఎదుర్కొన్నాడు. అతను మిషనరీతో ఫోన్‌లో మాట్లాడుతూ ఆవు కోసం ప్రార్థనను అభ్యర్థించాడు. మిషనరీ ఫోన్‌లో ప్రార్థించాడు మరియు సుబ్రమణి మిషనరీ మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూ ప్రార్థిస్తూ ఆశీర్వదించిన నీటిని తన ఆవుకు అందించాడు. అద్భుతం ఏమిటంటే, ఆవు కోలుకుంది మరియు తరువాత ఆరోగ్యకరమైన దూడకు జన్మనిచ్చింది. దేవునికి మహిమ కలుగును గాక!

**మే 15**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

శ్రీమతి ఝాన్సీ రాజేంద్రన్, థామస్ మాథ్యూ, బాబు పుష్పరాజ్, శ్రీమతి. డా॥ విల్సెట్ క్రిస్ ఎల్., శ్రీమతి శాంతి జ్ఞానపండితన్, శ్రీమతి సెల్వరాణి భరణిధరన్, శ్రీమతి లక్ష్మి వేదియప్పన్, బిజు లాల్, భగీరథి బిసోయ్, గింభల్ దిలీప్ రఘుభాయ్, సురేష్ మాల్టో, దేబాషిష్ హెబ్రోం, అజయ్ బర్లో, మెలితక్

# జార్ఖండ్

## రాజమహల్ ప్రాంతం

### ఆల్బర్ట్ ప్రభాకరన్ & మురుగమల్ ఎస్తేర్

24 గ్రామాల్లో సువార్త, 48 గ్రామాల్లో జీసస్ చిత్రాన్ని ప్రదర్శించారు. 43 మంది యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 24 గ్రామాల్లో విశ్వాసులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల సమావేశం, పెద్దల శిక్షణ, బైబిల్ అధ్యయన బృందాలు 13 గ్రామాలలో నిర్వహించబడ్డాయి. అమలగాచి ఫీల్డ్‌కి చెందిన 12 ఏళ్ల శాంతి మాల్టో దురాత్మ బారి నుండి విముక్తి పొందింది, దీని ద్వారా కుటుంబం ప్రభువును అంగీకరించింది. 25 మంది పిల్లలు విబిఎస్ ద్వారా మొదటిసారిగా సువార్తను విన్నారు.

కోడిగొడ్డ గ్రామంలో మాంత్రికులు విశ్వాసులకు అడ్డంకులు సృష్టిస్తుండగా వారి పశ్చాత్తాం కొరకు. రూత్ మాల్టో అధిక షుగర్ నుండి స్వస్థత కొరకు. మాంత్రికులు భరత్ యాదవ్, లీలావతి దేవి, బుక్లీ దేవి మరియు కుంబ్రాహి ప్రభువును అంగీకరించాలి. జమాల్‌పూర్ గ్రామానికి చెందిన విమలపాడు మెట్లపై నుంచి పడిపోగా తగిన గాయాల నుండి స్వస్థత కొరకు. లీనా, మంజు, నైనా, రాణి మరియు బాబీ డియోల్ సరైన జీవిత భాగస్వాములను పొందడానికి. సువార్తను వ్యతిరేకిస్తున్న ఒరావన్ తెగకు చెందిన సురేష్, రామకృష్ణన్, మహదేశ్, రాంపాల్, కిసున్, కల్లు, ఓఖిల్ ప్రసాద్, కైలీ దేవి, రాజీ మునిరామ్, ధనేశ్వర్, సహాయ్, కుయాన్, ఆశాదేవి మరియు మందు ప్రసాద్ కోసం.

## పథర్గాం

### క్రిషన్ కుమార్ & శాంతిలాల్

14 మంది ప్రభువైన యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఖేరాబంధ్, జబర్దహా, భాల్కీ, బగ్మారా మరియు దుమర్జోర్ గ్రామాలలో దూరంగా ఉన్న విశ్వాసుల కోసం రాత్రి సమావేశాలు నిర్వహించబడ్డాయి. 5 గురు కొత్త వ్యక్తులు మొదటిసారిగా సువార్తను విన్నారు. 3 రోజుల ఉపవాస ప్రార్థన నిర్వహించగా 12 మంది కొత్త వ్యక్తులు కూడా హాజరయ్యారు. ప్రార్థన ద్వారా రోహన్ రవి మద్య వ్యసనం నుండి విముక్తి పొందాడు. భాల్కీకి చెందిన సోను కుమార్ మెహతో మరియు పిప్రాకు చెందిన పంకజ్ రవి దాస్‌కు తగిన జీవిత భాగస్వామి లభించారు. కమ్యూనిటీ కళాశాల ఖాదీ బర్వార్వాలో పిల్లల పరిచర్య చేయడానికి శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది మరియు దాని ద్వారా 7 మంది సభ్యులను ఆశీర్వదించబడ్డారు.

లింఫోడినోవతి (శోషరస కణువుల వాపు) నుండి సలోమి కోలుకోవాలని, రాహుల్ అనే యువకుడు కూడా జననేంద్రియ హెర్నియా వ్యాధితో బాధపడుతున్నాడు. రామేశ్వర్ మెహతా భార్య, హేమలతా దేవి భర్త మరియు జీయా దేవి భర్తల రక్షణ కోసం. దేవుని పనిని వ్యతిరేకించే వారి మారుమనస్సు కొరకు. శివ రవి దాస్ మద్యపాన వ్యసనాన్ని విడిచిపెట్టి, యేసు ప్రభువును అంగీకరించాలి.

మే
16
గురువారం

**పుట్టిన రోజు**

డి. విల్సన్, ఎబినేజర్ జి. శాం, శ్రీమతి స్నిగ్ధ ఎం. దేవి జీవన్ రంజన్, శ్రీమతి క్రిస్టి జయంతి సతీష్ కుమార్

## మండ్రో

### హిజామ్ కెన్నెడీ సింగ్ & లింతోబి చాను

13 మంది ప్రజలు తమ ప్రభువుగా యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. మన విశ్వాసులు ప్రభువు పరిచర్య కొరకు తమ తలాంతుల ను, ధనాన్ని ఇస్తున్నారు. 2 రోజుల క్షేత్రస్థాయి ఉపవాస ప్రార్థనలో 80 మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. గత ఆర్థిక సంవత్సరంలో చిన్న సమూహ శిబిరం, లెంట్స్ డే ప్రార్థన, ఉపవాస ప్రార్థన మరియు గృహ సందర్శన వంటి అన్ని ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను నిర్వహించగలిగాము. మగ్గి, బాలాజోర్లలో చర్చి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

బీహార్‌లోని పిర్పంటి, భాగల్పూర్ జిల్లాల్లో సువార్త ప్రకటించునట్లు. సువార్తికుడు ఇమ్మాన్యుయేల్ మాల్టో భార్య సుశీల మరియు కిడ్నీ సమస్య నుండి మార్కస్ హేంబ్రోమ్, షుగర్ సమస్య నుండి సంజలా హన్స్‌డక్, టిబి నుండి లాల్ కిషోర్ మారాయా, సిల్బానస్ మరాండి, అజిత్ హండక్ మరియు మార్టిన్ టుడు పక్షవాతం నుండి మరి యు మేరీ హన్స్‌డా క్యాన్సర్ నుండి దేవుడు స్వస్థత పొందాలి. సువార్తను వ్యతిరేకిస్తున్న బాబూరాం హన్స్‌డా మరియు బోనిఫాస్ కిస్కు క్రీస్తుని తెలుసు కోవాలి. విశ్వాసుల చురుకైన ప్రమేయంతో మగ్గి మరియు బాలాజోర్ సమ్మేళనంలో చర్చి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయునట్లు.

## లాల్మటియా

### అమరేంథిరన్ & గౌరమ్మ

6 గురు వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. కొమోల్ధోరి, మొహబతన్, మహాసోల్ మరియు మహదేవ్బథన్ గ్రామాలలో ప్రజలు సువార్తకు ప్రతిస్పందిస్తున్నారు. రాజ్బంద్ గ్రామం మంజ్లీకి వైద్యం చేయడం కోసం ఆమె కడుపు వాపు నుండి విశ్వాసుల ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. చితార్కుట్టి గ్రామానికి చెందిన సుగాగిని స్త్రీ జననేంద్రియ సమస్య నుండి వైద్యం పొందినందుకు మరియు బొగ్గు గనులలో పనిచేస్తున్న బినోస్ మొహాలీని రక్షించడంతోపాటు అతని గాయాలను నయం చేసినందుకు.

టిబితో బాధపడుతున్న ఆర్థికంగా చాలా పేదరి కంలో ఉన్న కొమోల్ధోరి గ్రామం ఎలిసబెత్ ముర్ము స్వస్థత కోసం. ఢల్ధాలీ గ్రామం మీనా హెంబ్రోన్‌కు వింత వ్యాధి నుండి వైద్యం అందించడానికి. హత్బంధ గ్రామం జోహన్ మిర్ధా గొంతు విప్పి మాట్లాడేందుకు. పక్షవాతం నుండి గొరడి గ్రామం హసేన్ తుడు వైద్యం చేయడానికి. కొమోల్ధోరి గ్రామం బాబూలాల్ బాస్కీకి అతని మానసిక అనారోగ్యం నుండి స్వస్థత చేకూర్చేందుకు. సువార్తను వ్యతిరేకిస్తున్న నవ్వ ప్రాంతం రాంచందన్ మదయ కొరకు. పక్షవాతం నుండి ముర్గా గ్రామం సం టుటు కోలుకోవడానికి. చతోంపూర్ గ్రామం ప్రధాన్ మరాండి నడవలేని స్థితిలో ఫ్రాక్చర్ నుండి కోలుకోవడానికి. బాల్కమీ గ్రామం సిబ్లాల్ హెంబ్రోన్ కిడ్నీ సమస్య నుండి వైద్యం పొందేందుకు.

**మే**
**17**
**శుక్రవారం**

### పుట్టిన రోజు

టి.వై.పి. అసిర్, శ్రీమతి ఎస్.కె. ఉథ్థల్ మాగి ఎస్తేర్ థామస్, శ్రీమతి వసంతి జెబకుమార్, శ్రీమతి జ్ఞాన జెబషీల డానియేల్ అరుల్‌మణి, ముదావత్తు రాజు నాయక్

## టీన్‌హాడ్

### నెహెమియా & అనామికా పెగు

ఔట్‌రీచ్ పరిచర్యలో సహాయం చేయడానికి రాఖీ లక్రా ఇటీవల తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. యువతి జూలీ ముండా కల్వటోలా సమాజానికి ఆరాధన మరియు ప్రార్థనలో నాయకత్వం వహిస్తుంది, అలాగే వారికి హిందీ చదవడం నేర్పుతుంది. నలుగురు వ్యక్తులు యేసుక్రీస్తు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు వారు చర్చిలో అంగీకరించబడ్డారు. మా సంఘాల్లో అక్షరాస్యత కార్యక్రమాలను ప్రారంభించాము.

దురాత్మ ప్రభావం నుండి మన విశ్వాసి బుధ్నీ బడా విడిపించబడడానికి. మహేడిదొంగ గ్రామం మినోటికి ఆస్తమా నుంచి వైద్యం కొరకు. జర్నాతోలా గ్రామ సమ్మేళనం కోసం చర్చి పెద్దలుగా సరైన వారిని ఎంచుకోవడానికి దేవుని మార్గదర్శకత్వం కొరకు. కొత్త విశ్వాసులు తెరెసా కుజుర్, మను కుజుర్, ఆషిక్ కుజుర్ మరియు లాసా కుజుర్ క్రీస్తులో ఎదగడానికి. అక్షరాస్యత శిక్షణలో పాల్గొనే విశ్వాసులు కొరకు.

## బేతేల్ బాయ్స్ హాస్టల్- కైరాబాని

### మనోజ్ కుమార్ పాణి & సంథాని పాణి

మా పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో 120 మంది తల్లిదండ్రులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. సీనియర్ పిల్లల కౌన్సెలింగ్ సమావేశంలో 8 మంది పిల్లలు పాల్గొన్నారు. మా పిల్లలకు ఎలక్ట్రికల్ కనెక్షన్లు ఇవ్వడానికి నైపుణ్య శిక్షణ అందించిన ఫలితంగా వారు ఎలక్ట్రికల్ వైరింగ్ చేయడం నేర్చుకున్నారు.

10వ తరగతి పరీక్షకు హాజరైన పిల్లలు మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివేందుకు. 8వ, 9వ తరగతి పిల్లలు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులై తదుపరి తరగతులకు ప్రమోట్ చేయబడాలి. హాస్టల్లో నేర్చుకున్న దాని ఫలితంగా పిల్లలు తమ తల్లిదండ్రులతో పాటు వేసవి సెలవుల్లో తమ గ్రామంలో మంచి సాక్ష్యపు జీవితాన్ని గడపడం కొరకు.

## సంతాల్ దుమ్కా ప్రాంతం

### కుమారవేల్ & మరియల్

గత ఆర్థిక సంవత్సరంలో 1426 మంది వ్యక్తులు క్రీస్తు సువార్తను విన్నారు. అన్ని రంగాల్లో విశ్వాసుల సమ్మేళనం నిర్వహించారు. చర్చి పెద్దల శిక్షణ, వయోజన అక్షరాస్యత కార్యక్రమాలు ప్రారంభించి ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగుతున్నాయి.

నల్లా, హాంసడిగలో వ్యతిరేకత తగ్గుముఖం పట్టాలని. ఇతర విశ్వాసులతో పాటు చర్చి పెద్దలు ఇతర రాష్ట్రాలకు పని కోసం వలస వెళ్లారు, కాబట్టి సంఘాన్ని నడిపించడానికి చర్చిలకు నిబద్ధత కలిగిన నాయకులు అవసరత కొరకు. ప్రజలను చేరుకోవడానికి అనుసరించిన కొత్త వ్యూహాల కోసం. మిషనరీలు మరియు స్థానిక సువార్తికుల మంచి ఆరోగ్యం కోసం.

## మే 18
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి రాజమ్మల్ జాన్సన్, శ్రీమతి ఎలిజబెత్ సాలొమోన్ జ్ఞానశేఖర్, కొంకణి చంద్రికాబెన్ ఛగన్‌భాయ్, ఆర్. స్టీఫెన్, శ్రీమతి పార్‌సెల్వి ఫెలిక్స్ కమాలియేల్, శ్రీమతి రితాంజలి కరడా హముయేల్ లిమ్మా, ఎం. ముత్తు కుమార్, గవిత్ రాకేష్ రతిలాల్, శ్రీమతి షీబా వెంకటేష్ వడ్డర్, శ్రీమతి ఝాన్సీ రాణి యువనేష్, శ్రీమతి చింగ్ ఖాన్ మవి తంగ్‌వన్‌సంగ్

## సంతాల్ పరగణా పిల్లల ఔట్‌రీచ్ సెంటర్

### హెన్రీ & బ్యూలా

హాస్టళ్లలో వార్డెన్లకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పిల్లల కోసం పరగణా, దుమ్కా మరియు చందనా హాస్టల్లో బాలల విడిది కార్యక్రమాలు నిర్వహించారు. రోజు బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు.

పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో చేరాలని. సెలవు సమయంలో పిల్లల ఆధ్యాత్మిక జీవితం గురించి మరియు వారి స్థానిక గ్రామాలలో సెలవు సమయంలో పిల్లలు సాక్ష్యమిచ్చే జీవితాన్ని గడపాలి.

## పాలము

### బర్నబాస్ & బ్యూలా,
### బిపిన్ బిహారీ & ఝురానా పరిచా

అసమదగా, దుబల్‌గంజ్ మరియు తులసీధామర్ గ్రామాల నుండి ప్రభువును స్వీకరించిన 10 మంది. కుమ్రగి గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌లో 30 మంది చిన్నారులు ఆనందంగా పాల్గొన్నారు. అల్గర్ గ్రామంలో గుడ్ ఫ్రైడే మరియు పునరుత్థాన దిన కూడికకు ఈ ప్రాంతం నుండి విశ్వాసులందరు హాజరయ్యారు.

50 మంది విశ్వాసులు ఆరాధన కోసం క్రమం తప్పకుండా గుమిగూడే అల్గర్ గ్రామంలో ఒక చర్చి నిర్మించబడాలి. ప్రభువులో బలంగా ఎదగడానికి మా కొత్త విశ్వాసులైన ఉపేంథర్ కాశీ మరియు రామ్ నివాస్ కోసం. జీవన్ కుమార్ లేదా తులసీధామర్ సర్టిఫికెట్స్ సమస్యతో ఉద్యోగం పోగొట్టుకుని మళ్లీ మంచి ఉద్యోగం సంపాదించాలి. లక్కాహడి గ్రామ విశ్వాసులు ప్రభువులో ఎదగాలని. రామ్ ప్రేమలను మద్యపానం నుండి విముక్తి చేయబడాలి.

## విశ్వాసం యొక్క ప్రయోజనాలు

మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో నిర్మ అనే 15 ఏళ్ల బాలిక ఉంది. ఆమె నమ్మకమైన ప్రార్థనా యోధురాలు. ఆమె కుటుంబానికి జీవనాధారమైన పాలు అందించే గేదె అకస్మాత్తుగా అనారోగ్యంతో బాధపడింది. అదనంగా, గర్భం యొక్క చివరి దశలో ఉన్న గేదె, పశువైద్యుడు ఆశను వదులుకున్నప్పటికీ, ఆమె విశ్వాసం కోల్పోలేదు మరియు ప్రతిరోజు దేవుడిని ప్రార్థించింది. ఆమె ప్రార్థనలకు జవాబుగా గేదె స్వస్థత పొందింది మరియు రెండు ఆరోగ్యకరమైన దూడలకు జన్మనిచ్చింది.

మే
19
ఆదివారం

పుట్టిన రోజు
శ్రీమతి జెన్నీ బాలాజి, హేమంత్ కుమార్ సబర్

# పశ్చిమ బెంగాల్

## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ & మణిని

బరాబిత, అలువాడంగి, జహల్ గ్రామాలకు చెందిన 11 మంది క్రీస్తు ప్రభువును స్వీకరించారు. బసహర్ నుండి 25 మంది యువకులు మరియు సోనాడంగి నుండి 12 మంది పెద్దలు వయోజన అక్షరాస్యత శిక్షణ తీసుకున్నారు. మా ఫీల్డ్ నుండి 150 మంది విశ్వాసులు ప్రాంతీయ విశ్వాసుల సమావేశానికి హాజరై, 400 కిలోల క్యాబేజీలు, 40 కిలోల పఫ్డ్ రైస్, 5 కిలోల చక్కెర మరియు 10 లీటర్ల నూనెను అందించారు. కొత్త విశ్వాసి సపాన్ బాస్కీ ఒక పెద్ద ట్రక్కును కొనుగోలు చేశాడు. ప్రాంతీయ కన్వెన్షన్లో రూ. 6000/- అందించడమే కాకుండా మా విశ్వాసులను తన వాహనం ద్వారా ఎలాంటి ఛార్జీ లేకుండా సమావేశానికి తీసుకెళ్లాడు. మా ప్రార్థనలు విన్న దేవుడు బాన్స్పల్లో ఆరాధనను నిర్వహించవద్దని మా విశ్వాసులను వ్యతిరేకించిన మరియు బెదిరించే వ్యక్తుల హృదయాలను మార్చాడు. ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆరాధన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అలువాడంగి గ్రామానికి చెందిన మాకులు మర్డి విశ్వాసంలో బలపడాలని మరియు ప్రభువు ద్వారా ఓదార్పు పొందాలని ఆమె మా కొత్త విశ్వాసి మరియు ఆమె భర్త ఇటీవల మరణించాడు. ఏంజెల్ హన్స్డక్, రాంటా ముర్ము, తలమై బెస్రా, సోజోని ముర్ము కాపుదల కొరకు. రాఫెల్ టుడు మానసిక రుగ్మతతో బాధపడి ఇంట్లో ఉండలేకపోతున్నాడు. మా సువార్తికుడు సుజన్ హెంబ్రోమ్ కుటుంబం మరియు అల్వాడంగి గ్రామానికి చెందిన అనిల్ ముర్ము - సోనాలి ముర్ము కుటుంబం పిల్లలతో ఆశీర్వదించబడాలి. మా ఇంటి యజమానులు కందనా కిస్కు మరియు సంచిత హెంబ్రోమ్ సువార్తను స్వీకరించి బైబిల్ చదువుతున్నందున యేసుక్రీస్తు శిష్యులుగా మారునట్లు.

## దేవుడు పొలాన్ని కాపాడాడు.

ఆంధ్రప్రదేశ్‌లోని దామలచెరువు జిల్లా జోగివారి పాలిలో మరియమ్మాళ్ అనే ఒక విశ్వాసి ఉంది. యేసుక్రీస్తును విశ్వసించని తన భర్త సుబ్రమణి రక్షణ కొరకు ఆమె ప్రార్థనా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ప్రార్థనా సమావేశం మధ్యలో సుబ్రమణి అడవి పందుల నుండి వేరుశెనగను రక్షించడానికి కొండల సమీపంలో ఉన్న తన పొలానికి వెళ్లాలని తన ఉద్దేశాన్ని వ్యక్తం చేశాడు. అతను ప్రార్థనా సమావేశంలో పూర్తిగా పాల్గొంటే, దేవుడు తన పొలాన్ని అడవి పందుల నుండి కాపాడతాడని మిషనరీ అతనికి సలహా ఇచ్చాడు. ప్రార్థనా సమావేశం తరువాత, సుబ్రమణి మిషనరీ నుండి ఆశీర్వదించిన నీటిని సేకరించి తన వేరుశెనగ పొలంలో చల్లారు. పొరుగు పొలాలు అడవి పందులచే ధ్వంసమైనప్పటికీ, దేవుడు సుబ్రమణి పొలాన్ని కాపాడాడు. ఈ అద్భుత జోక్యం సుబ్రమణిని సువార్తపై ఆసక్తిని కలిగించేలా చేసింది మరియు అతను వేరుశెనగలను ప్రభువుకు కానుకగా సమర్పించాడు.

## మే 20
సోమవారం

**పుట్టిన రోజు**

స్టాన్లీ జార్జి, శ్రీమతి ఎస్తేర్ ఎజకియా, శ్రీమతి జ్ఞానలిన్ సెల్వి విజిల సుందర్‌సింగ్, మిర్జో కిస్కు, ఎస్. ఎలంగోవన్, ఆర్. ఎడ్వర్డ్ రాజదురై

## బాలూర్‌ఘాట్

### కింగ్స్లీ లివింగ్స్టన్ & డెల్ఫిన్, రంజన్ & ఖాసాలా

దేవుని కృపతో 7 గ్రామాలలో 700 మంది ప్రజలతో రాత్రి సమావేశాలు మరియు 40 ఇళ్లను సందర్శించే 5 సినిమా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సువార్త పంచుకోగలిగాము. 500 మంది ఆనందంగా సువార్త కరపత్రాలను స్వీకరించారు. దురాత్మల బెడద కారణంగా తరచూ అనారోగ్యానికి గురవుతున్న బెలైన్ గ్రామం శాంటోస్ హన్స్‌డా కుటుంబం కోసం. న్యుమోనియా నుండి బోన్పాట్ గ్రామం అమోస్ కిస్కు యొక్క బిడ్డ విశ్వాసుల ప్రార్థనల ద్వారా స్వస్థతను పొందాడు.

సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేమను అర్థం చేసుకోవడానికి దేవుడు సైటెల్ గ్రామ ప్రజల హృదయాలను మరియు మనస్సులను తెరుచునట్లు. ఎందుకంటే మార్చి 13వ తేదీన ఈ గ్రామంలోని కొందరు మమ్మల్ని ఆపి, ఈ గ్రామంలో సువార్త చెప్పడానికి మళ్లీ రావద్దని బెదిరించారు. దల్బు హస్డా, సుదేవ్ హస్డా, మైకేల్ కిస్కు, రామ్జిత్ ముర్ము, మరియు సంతోష్ ముర్ము కుటుంబాలు ప్రభువు ప్రభావవంతమైన సాక్షిగా ఉండేందుకు వారి విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు. మానసిక రుగ్మత నుండి మైకేల్ కిస్కు మరియు స్వప్న ముర్ము, తీవ్రమైన నరాల సమస్య నుండి కవిత ముర్ము, హై బిపి నుండి బాబులు హస్డా మరియు ఎముకలలోని కీళ్ల నొప్పుల నుండి కోమల టుడు వైద్యం కోసం. ప్రాపంచిక సుఖాలకు బానిసలైన విశ్వాసులు పవిత్ర జీవితాన్ని గడపడానికి వారిలో మార్పు కొరకు.

## మాల్దా

### ఉదీప్త కుమార్ బాగ్ & సుర్జ్యకాంతి

సాప్తి బహారి దేవుణ్ణి ప్రార్థించినప్పుడు అనారోగ్యం నుండి స్వస్థత పొందింది మరియు ఆమె ఉన్నత చదువులు చదవడానికి కళాశాలలో చేరగలిగింది. చాలా మంది కొత్తవారు ప్రార్థన అవసరంతో నిరంతరం జాడగుండి వద్ద చర్చి సేవకు హాజరవుతున్నారు. దేవుడు చర్చి పెద్దలను మరియు స్థానిక సువార్తికుని పరిచర్యలో శక్తివంతంగా ఉపయోగిస్తున్నాడు.

గోల్పరా ప్రజా సమూహంలో సువార్త పరిచర్య కొరకు. విశ్వాసులు బిడ్డలు చదువుపై ఆసక్తి కనబరిచి ఉన్నత చదువుల్లో చేరేందుకు. విశ్వాసులు ఆధ్యాత్మికంగా ఎదగడానికి మరియు వారి స్వంత ప్రజలకు సువార్తను వ్యాప్తి చేయడానికి.

## మే 21
మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి టి. విజయరాణి ఆల్బిన్

## తపన్

### హరమోహన్ & సుసామా

నిర్మల కడుపులో నుంచి శస్త్రచికిత్స ద్వారా పెద్ద తిత్తిని తొలగించారు. నాగ్దాగర్ చర్చికి ప్రభుత్వం రెండు స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించింది. పెద్ద నోయన్ సింగ్ భార్య వివాహమైన 7 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చింది. నెత్తుల్మెడ నుండి వచ్చిన విశ్వాసులందరూ 24 గంటల ప్రార్థనలో పాల్గొన్నారు.

నిగామా మరియు మహీంద్రా గ్రామాలలో చర్చి నిర్మించడానికి భూమిని సేకరించాలి. పస్బాడాలో చర్చి పెద్దలు బహుమతిగా ఇచ్చిన స్థలంలో త్వరలో చర్చి నిర్మించబడుతుంది. పరిమళ్ ముర్ము, గోపాల్ మర్ది, మారం హన్స్డా, కొబాసే కిస్కు రక్షణ కోసం. యువకులు చర్చి సేవకు ఉత్సాహంగా హాజరుకావడానికి మరియు ఔట్రీచ్ పరిచర్యలో పాల్గొనడానికి. చర్చి పెద్దలు చర్చి కార్యకలాపాలకు మరింత ప్రాముఖ్యతనివ్వాలి. విశ్వాసులు త్వరలో బైబిల్ చదవడం నేర్చుకోవాలి. కుడి చేయి, కాలు బలహీనంగా ఉన్న షర్మిల కిస్కుని ప్రభువు బాగుచేయాలి. పిస్సు మరాండీ మానసిక అనారోగ్యం నుంచి కోలుకోవాలని.

## పకువాహట్

### రామకృష్ణ & అంజలీ దేవి

12 మంది వ్యక్తులు యేసును తమ జీవితానికి ప్రభువుగా అంగీకరించారు. నిమ్మదంగ గ్రామంలో నూతన ఆరాధన బృందం ప్రారంభమైంది. 10 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య జరిగింది, దీని ద్వారా 700 మందికి సువార్త పంచబడింది. ఒరావన్ ప్రజా సమూహం నుండి ఒక కుటుంబం ప్రభువును అంగీకరించింది. యువజన సభ నిర్వహించి, పాల్గొన్న వారిని ఆశీర్వదించారు.

ప్రార్థన: చర్చి పెద్దలు సుంగు తుడు, రామ్ సోరెన్, నబాయెల్ హెంబ్రోమ్ మరియు వకీల్ హెంబ్రోమ్ తమ సంఘాన్ని ప్రభువులో నడిపించమని ప్రార్థించండి. అవినాష్ ముర్ము, మిథున్ ముర్ము మరియు శ్రీనాథ్ ముర్ములు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోడానికి అడ్డుగా ఉన్నందున తొలగించబడాలి. స్థానిక సువార్తికుడు సుర్జిత్ త్వరగా కోలుకోవాలని మరియు పరిచర్యలో పూర్తిగా నిమగ్నమవ్వాలని.

## ఛత్తీస్ఘడ్

### చంపావినోద్ కుమార్ సింగ్ & ప్రవతి

1000 గంటల ప్రార్థనలో పాల్గొన్న వారందరూ తమ కుటుంబ జీవితంలో కనిపించే మార్పులను చూస్తున్నారు. ప్రమాదానికి గురైన లాల్రాంను దేవుడు స్వస్థపరిచాడు. గత 5 సంవత్సరాలుగా మానసికంగా బాగా లేని బిద్య సోదరిని ప్రార్థన ద్వారా దేవుడు స్వస్థపరిచాడు.

రెండు కిడ్నీలు విఫలమై శరీరమంతా వాచిపోయిన బాలి రామునికి అద్భుత వైద్యం కొరకు. అర్బింద్ లాహెూర్ మరియు లెవీ మద్య వ్యసనం నుండి విడుదల చేయబడాలి. రత్నాకర్ భర్త ఆమెను చర్చికి రాకుండా అడ్డుకున్నాడు, దేవుడు అతనిని మార్చునట్లు మరియు రత్నాకర్‌కి ఉన్న పిసిఒడి సమస్య నుండి స్వస్థత కొరకు.

## మే 22
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

పి.టి. జయశేఖర్, సునీల్ డాటా కారా, బిపిన్ బిహారి ప్రధాన్

# ఒడిశా

## జాషిపూర్

### శామ్యూల్ & హవిలా

36 మంది వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. బజారు నుంచి తిరిగి వస్తుండగా రోడ్డుపై నిలిచిన పులి నుంచి కొంతమంది విశ్వాసుల ప్రాణాలను దేవుడు కాపాడాడు. తమిళనాడుకు వలస వచ్చిన ప్రూడి సమాజానికి చెందిన ఒక విశ్వాసి ఇంటికి తిరిగి వచ్చినప్పుడు తమ పశువులు తప్పిపోయినట్లు గుర్తించారు, కానీ వారు కుటుంబ సమేతంగా ప్రార్థన చేసినప్పుడు వారి పశువులన్నీ ఇంటికి తిరిగి వచ్చాయి.

దుకుర్గోతా మరియు శాంతికమ్మన్ గ్రామాలలో సువార్త పట్ల వ్యతిరేకత తగ్గడానికి మరియు ఈ గ్రామాలలో కొత్త విశ్వాసులు ధైర్యంగా ఉండేందుకు. ప్రూడి, కులియాదురై గ్రామాల్లో మద్యానికి బానిసైన వారి విముక్తి కొరకు. సిమిలిపాల్ గ్రామానికి చెందిన 10 పశువులు పులిచే చంపబడ్డాయి, వాటిలో 3 మా విశ్వాసివి. ఈ పులుల నుండి మిషనరీలను, విశ్వాసులను మరియు స్థానిక సువార్తికులను ప్రభువు కాపాడునట్లు.

## జంబాని

### ఎఫ్రాయిం మల్లి ప్రసోంసిత

కొత్తగా 3 చోట్ల ఆరాధనలు ప్రారంభించారు. కంగన్ మరియు పట్సోలా గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 2 చోట్ల హార్వెస్ట్ ఫెస్టివల్ జరుపుకోగా, 4 చోట్ల సత్సంగ్ జరిగింది.

థర్పో బాంగి మరియు సారథి హెంబ్రోమ్ ప్రభువును అంగీకరించునట్లు. రాంనగర్‌లో ఓ భూమి వివాదం కోసం, క్రైస్తవులను వ్యతిరేకించే వారి మనసు మార్చుకోవాలి. తన విశ్వాసాన్ని వ్యతిరేకించే బంధువుల భయం నుండి విముక్తి పొంది ప్రభువులో దృఢంగా ఎదగాలని ప్రభువుపై తన విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకున్న కుమారన్ బంగి కోసం.

## రాయరంగ్‌పూర్

### కూన చంద్ర పైక్ & కృతాంజలి పైక్

ఆరాధన హాజరయ్యే 3 కుటుంబాలకు మరియు 400 మంది విశ్వాసులకు నిర్వహించిన ప్రత్యేక మేళా ఆశీర్వాదకరమైంది. 5 గురు వ్యక్తులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు.

కొత్తగా ఆరాధనకు హాజరయ్యే వారందరూ యేసును తమ జీవితానికి ప్రభువుగా అంగీకరించాలి. సువార్తను వ్యతిరేకించే గుండూరియా, పట్కాసాకి, కలిమట్టి మరియు రుటాసాకి యేసు శిష్యులుగా మారారు. విశ్వాసులు మరియు అవిశ్వాసుల మధ్య వివాదం సామరస్యంగా ముగియడానికి. యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలని ఎదురుచూస్తున్న వారు ధైర్యంగా అలా చేయునట్లు. కైలాష్ మరియు ఆనంద బైరు పిల్లల కొరకు.

## మే 23 గురువారం

### పుట్టిన రోజు

కన్నుసామి థామస్, ఎస్. విజయ్ బాబు, ఎం. గోపి కృష్ణ

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి నాయక్

17 మంది వ్యక్తులు యేసును తమ జీవితానికి ప్రభువుగా అంగీకరించారు. బైబిలు అందుకున్న ఇద్దరు యేసును ప్రేమతో హత్తుకోవాలి.

చర్చికి హాజరవుతున్న రఘుబెల్ కుటుంబం యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి. పాసాయిపేట, రఘుఏబెల్ గ్రామాల్లో ఆరాధన కూడికలకు మంచి ప్రదేశం కొరకు. మిషనరీలు మరియు స్థానిక సువార్తికుడు ఈ వేడిమి వాతావరణం నుండి రక్షణ కొరకు.

## గుజరాత్

## చోరంబ

### ఆర్. పుష్పరాజ్ & జోతి నిర్మల

13 కరపత్రాలు మరియు 3 కొత్త నిబంధనలను ఆనందంగా స్వీకరించిన ప్రజలు, 14 మంది సువార్త సందేశాలను అందుకున్నారు. ఉమర్కచ్ గ్రామంలో విశ్వాసుల కోసం సాధారణ రాత్రి సమావేశాలు ప్రారంభమయ్యాయి. కిమ్దుంగ్రా, కస్వావ్ మరియు రాఘుపూర్ చర్చిలలో 4 గురు కొత్త వ్యక్తులు ఆదివారం ఆరాధనకు హాజరవుతున్నారు. నేత్రాంగ్ మహిళా సమావేశంలో "హ్యాపి హోమ్"ని లీడ్ చేయడానికి కట్టుబడి ఉన్న మహిళలు. 67 మంది యువకులు నట్రాంగ్ యూత్ డైరెక్టర్ల శిక్షణకు హాజరయ్యారు.

గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న చోరంబ గ్రామం రమిలాబెన్ కొరకు. కిడ్నీ స్టోన్ సమస్య మరియు విపరీతమైన పొత్తికడుపు నొప్పి నుండి రాఘుపురా గ్రామం నిటాబెన్‌ను కొరకు. గండోలి గ్రామానికి చెందిన కచ్చి ఫాలియా కుటుంబం విశ్వాసంలో పునరుద్ధరించబడడానికి. రాఘుప్వా గ్రామం వినేష్‌భాయ్ మద్యపాన వ్యసనం నుండి విడుదల మరియు దేవునితో సంబంధాన్ని పునరుద్ధరించడానికి.

## రసాయన ఎరువులు – పవిత్ర ప్రార్థన నీరు

జార్ఖండ్‌లోని జగన్నాథ్‌పూర్‌లో రోషన్ అనే రైతు టమోటాలు పండించడానికి గణనీయమైన డబ్బు పెట్టుబడి పెట్టాడు. అయితే, పుష్పించే దశలో, అతని మొక్కలు ఎండిపోయి పువ్వులు వాడిపోవటం ప్రారంభించాయి. రకరకాల ఎరువులు వేసినా పంటల ఆరోగ్యం మెరుగుపడలేదు. రోషన్ చివరికి తన స్వంత పద్ధతులను విడిచిపెట్టాడు మరియు ప్రార్థన చేయాలని నిర్ణయించుకున్నాడు, ఆ తర్వాత అతను ఆశీర్వదించిన నీటిని పొలమంతా చల్లాడు. అద్భుతంగా, పంటలు పునరుజ్జీవనం పొందాయి మరియు గతంలో కంటే ఎక్కువ దిగుబడినిచ్చాయి. దేవునికి మహిమ కలుగును గాక!

## మే 24 శుక్రవారం

### పుట్టిన రోజు

ఎస్. వెంకటమాణిక్యం అప్పదురై

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

సువార్త విన్న 50 మంది కొత్త వ్యక్తులు. ప్రియాంకబెన్ మళ్లీ విశ్వాసంలోకి వచ్చింది. విపిన్‌భాయ్ ఉద్యోగం మరియు అద్దెకు ఇల్లు పొందేలా. శోభ కొడుకు కడుపు సమస్య నుండి, రాజంతీబెన్ శరీరం మొత్తం దురద నుండి మరియు రాజకుమారి బెన్ కిడ్నీ సమస్య నుండి వైద్యం స్వస్థత పొందేందుకు.

మద్యానికి బానిసైన రాజుభాయ్ కుటుంబంలో విముక్తి మరియు శాంతి కోసం అతను భార్యను కొడుతున్నాడు. తన కుమార్తెతో పాటు తన స్వగ్రామంలో ఆహారం లేకుండా ఆకలితో అల మటిస్తున్నారు, సూరత్‌లో అతనితో ఉన్న తన కొడుకును కూడా కొట్టాడు. తాగుడుకు బానిసైన భర్త సుజీత్‌భాయ్ సంతానం లేదని తీవ్రంగా కొట్టడంతో నిషాకు బిడ్డ కలగాలని. మద్యానికి బానిసైన పుష్పాబెన్ భర్తకు విముక్తి మరియు రక్షణ కొరకు. మూగతనం నుంచి ఐదేళ్ల చిన్నారి స్వీటీ, మానసిక సమస్యల నుంచి రోసాని, పైల్స్ సమస్య నుంచి ప్రీతిబెన్, థైరాయిడ్ నుంచి కుషీ, డిప్రెషన్ నుంచి ప్రియాంకబెన్ స్వస్థత కొరకు. సమీర్‌భాయ్ మద్యపాన వ్యసనం మరియు చెడు సహవాసం నుండి విముక్తి చేయబడడానికి, తద్వారా అతను పని చేయవచ్చు మరియు కుటుంబ అవసరాలను తీర్చవచ్చు. బినాబెన్ మరియు ఇలేషాభాయ్‌కు తగిన జీవిత భాగస్వామి కొరకు. ప్రస్తుతం చేస్తున్న పనిలో సమస్యలు ఎదురవుతున్నందున గౌరవ్‌భాయ్ మంచి ఉద్యోగం కొరకు.

## మోస్దా

### పాల్ రాజ్ & కోయిల్ పుష్పం

నివెల్దా చర్చి పెద్ద చునీలాల్ భాయ్ ప్రార్థన ద్వారా 6 నెలల నుండి ఉన్న గొంతు నొప్పి నుండి స్వస్థత కలిగింది. మా ప్రార్థనల ద్వారా ఫిట్స్ నుండి స్వస్థత పొందిన తర్వాత దిలీఫ్ భాయ్ తన కుటుంబంతో కలిసి ప్రభువుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. పుట్టినప్పటి నుండి అనారోగ్యంతో ఉన్న 10 నెలల శిశువు వికాస్నీ, ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. తప్పుగా అరెస్టు చేసి తప్పుడు కేసు పెట్టి జైల్లో పెట్టిన దబ్కా గ్రామ విశ్వాసి జెట్టుబెన్ సోదరుడు ప్రార్థనల ద్వారా జైలు నుంచి విడుదల పొందాడు. కామెర్లు నుండి మగన్ భాయ్ మరియు న్యుమోనియా నుండి 18 నెలల చిన్నారి ఆస్తా స్వస్థత పొందింది. ఫుల్సార్ గ్రామానికి చెందిన అనిల్‌భాయ్ శరీరం మండుతున్న అనుభూతి మరియు మానసిక క్షోభ నుండి ప్రార్థనల ద్వారా విడుదల పొందాడు.

దిలీఫ్ భాయ్ మరియు జోతికా బెన్ కుటుంబాన్ని పిల్లలతో ఆశీర్వదించబడడానికి. 18 సంవత్సరాల వయస్సులో నిఖిల్ గుండెపోటుతో మరణించడంతో తండ్రి నట్వర్ భాయ్ ఓదార్పు కొరకు. తమ ఏకైక కుమార్తె దక్ష దీర్ఘకాలంగా అనారోగ్యంతో పోరాడుతూ తన 18వ ఏట మరణించడంతో పున్నీయా భాయ్ కుటుంబానికి ఓదార్పు కొరకు. సిషా గ్రామం సునీత బెన్ మానసిక క్షోభ మరియు రామనా బెన్ దుష్ట ఆత్మల నుండి విడుదల కొరకు.

## మే 25
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఫ్రీడా బేబి ఎడ్వర్డ్ శాం, శ్రీమతి రాజారత్నం అబ్రహాం, శ్రీమతి క్రిస్టా రవికుమార్, ఎ.ఆర్. కింగ్స్లే, శ్రీమతి షైలా కుప్పుస్వామి, టి. జిమ్మిన్‌లున్, విజయ్‌కుమార్

## ఝూవ్దా - సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్ మరియు హోం

**హరిబాబు & పంకజం, అగస్టిన్ జాయిస్ & శోభన, సతీష్ & క్రిస్టీ జయంతి, బిజు లాల్ & స్టెఫీ, డేనియల్ రాజమణి & సోఫియా, రూత్, మైనా, ఆల్బర్ట్‌సంతోష్‌రాజ్**

రాబోయే విద్యా సంవత్సరానికి పిల్లలను ఎంపిక చేయడానికి నిర్వహించిన ఇంటర్వ్యూలో చాలా మంది కొత్త పిల్లలు పాల్గొన్నారు. వైభవికి విజయవంతంగా ఆపరేషన్ చేసి మళ్లీ స్కూల్లో చేరింది. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించే ప్రతిభ పరీక్షలో పాల్గొనే అవకాశం లభించింది. బోర్డు పరీక్షలు రాసిన పిల్లలు మంచి మార్కులు సాధించారు.

నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కొరకు. పాఠశాల పక్కనే ఉన్న భూమిని పిల్లలకు ఆట స్థలంగా ఏర్పాటు చేసేందుకు ఎక్కువ కాలం లీజుకు తీసుకొనేటట్లు.

## భావనగర్

**అఖిలేష్ కుమార్ కిరణ్ దేవి**

యేసుక్రీస్తు ద్వారా కొత్త జీవితాన్ని అనుభవించిన ఓంప్రకాష్, దేవ్పాల్ మరియు బల్కేష్‌భాయ్. మమతాబెన్ గత రెండు సంవత్సరాలుగా బాధిస్తున్న సాతాను శక్తుల బానిసత్వం నుండి ప్రార్థన ద్వారా విముక్తి పొందినందుకు. షిప్ యార్డ్‌లో పని చేస్తున్నప్పుడు త్రిలోకీభాయ్ కాళ్లపై ఇనుప ప్లేట్ పడిపోవడంతో పెద్ద గాయం నుండి రక్షించబడ్డాడు. గత నెల రోజులుగా జాండిస్‌తో బాధపడుతున్న గుడియాబెన్ మరియు అన్సారీభాయ్‌లు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. ఒక నెల నుండి కడుపునొప్పితో బాధపడుతున్న సోనంబెన్ పట్టుదలతో ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది.

గత రెండేళ్లుగా కిడ్నీ స్టోన్‌తో బాధపడుతున్న వర్వాడి గ్రామం హిర్కాబెన్ లాలూభాయ్ స్వస్థత కొరకు. అలంగ్ గ్రామం హీరాలాల్ భాయ్ మరియు పెరూభాయ్ మద్య వ్యసనం నుండి విముక్తి కొరకు. లీలాబాయ్‌కి మోకాళ్ల నొప్పులు రావడంతో గత ఆరేళ్లుగా కాళ్లపై నిలబడలేకపోతుంది. ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చేరిన మహేంద్రభాయ్ స్వస్థత కొరకు. మా కొత్త విశ్వాసి మనీష్ భాయ్ డైమండ్ కంపెనీలో పని చేస్తూ తన చదువును కొనసాగిస్తున్నందున బోర్డ్ ఎగ్జామ్స్ బాగా వ్రాయునట్లు. చెవిపోటు వల్ల సర్జరీ చేయించుకున్న మన మిషనరీ కిరణ్ దేవికి స్వస్థత కోసం.

## మే 26
ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి సిసిలి జ్ఞానం రాజకుమారి అరుమైనయాగం, కె. బాబురాజ్, శ్రీమతి మైకేల్ జాన్ శామ్యుల్, శ్రీమతి జెబల విజయ్‌కుమార్, శ్రీమతి హెప్సీ సెల్వం తవమణి, శ్రీమతి తుంబడ రసిలాబెన్ రాముభాయ్, ఎస్. డానియేల్ రాజమణి

## సహ్యాద్రి ప్రాంతం

### విను పి & సుహి మలర్

10 ప్రాంతాల్లో నిర్వహించిన పరిచర్యలో 240 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 13 చోట్ల యువజన సభలు, 15 చోట్ల మహిళా సభలు, 3 చోట్ల ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. తీస్ఘుడి మరియు వాంచెటె ఠరూన్ గ్రామాల్లోని చర్చిలు దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడ్డాయి.

కొత్తగా ప్రారంభించిన 17- రాత్రి ప్రార్థనలు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడునట్లు. ప్రభువును అంగీకరించిన 5 కొత్త కుటుంబాలు బలంగా ఎదగడానికి. కెర్గాం మరియు రాంధా హాస్టల్ మంచిగా పనిచేయడానికి.

## దాద్రా నగర్ హవేలీ

## రాంధా హోం

### మార్కస్ మాల్టో & సారా మాల్టో, చంద్రికా బెన్, ఆర్. ఏంజెల్‌రాజ్

సండే స్కూల్, ప్రార్థనా కూటాలు నిర్వహించి పిల్లలందరికీ బైబిల్ కథలు నేర్పించారు. బైబిల్ అధ్యయనంతో పాటు యువత మరియు పిల్లలకు క్విజ్, బైబిల్ క్విజ్ మరియు మెమరీ వర్సెస్ పోటీని నిర్వహించారు. మేము 44 మంది సీనియర్ పిల్లలకు మరియు వారి చదువులో బలహీనంగా ఉన్న 30 మంది విద్యార్థులకు వారి మెరుగైన విద్య కోసం అదనపు ట్యూషన్ అందించగలిగాము. ఆనంద్ భాయ్ (10వ తరగతి) మరియు పునీత్ భాయ్ (2వ తరగతి) వారి చేతి పగుళ్లను నయం చేయడం ద్వారా వారి సాధారణ తరగతులకు హాజరౌతున్నారు.

బాదల్ భాయ్ మరియు శ్రవణ్ భాయ్ గత నాలుగు నెలలుగా వెన్నునొప్పితో బాధపడుతున్నందున స్వస్థత కొరకు. 10వ మరియు 12వ తరగతి విద్యార్థులు తమ బోర్డ్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలి. పిల్లలందరూ తమ చదువును బాగా కొనసాగించాలి. ఈ పిల్లలకు పరిచర్య చేస్తున్న సిబ్బంది కొరకు.

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి

ఖాన్వేల్, కొరిపాడు మరియు అంతర్‌పాడ ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాలలో యేసు ప్రభువుపై తమ ప్రేమను బహిరంగంగా ప్రదర్శించిన 182 మంది. 5 సంవత్సరాలుగా బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న పొప్వాడ గ్రామానికి చెందిన సురేష్ బాబు ఉపవాస ప్రార్థనలో స్వస్థత పొందాడు. సంగూబెన్ మరియు జాంకీబెన్ పాము కాటు నుండి మరియు సవిత తేలు కాటు నుండి రక్షించబడ్డారు. 4 గ్రామాలలో ఉపవాస ప్రార్థనలు నిర్వహించబడ్డాయి, దాని ద్వారా చాలా మంది విశ్వాసులు ఆశీర్వదించబడ్డారు.

జరగబోయే యువత క్యాంప్ కోసం. అమిర్తాబెన్ పక్షవాతం నుండి కోలుకునేటట్లు. పారుబెన్ పిల్లలతో ఆశీర్వదించబడాలి. జాకీబెన్ మరియు భారతీబెన్‌లకు తగిన జీవిత భాగస్వాముల కొరకు. సిలీ గ్రామంలో చర్చి పెద్దలు మరియు యువకుల మధ్య సమాధానం కోసం.

## మే 27
సోమవారం

### పుట్టిన రోజు
సైరస్ శామ్యూల్, పి. జోసఫ్ దురైరాజ్, శ్రీమతి రెబెకల్ జ్ఞానం చార్లెస్ చెల్లకుమార్, శ్రీమతి అరుల్‌మేరి అన్బియ, శామ్యూల్ జెబకుమార్, శ్రీమతి మాయ సూసన్ సునీల్ కె. మాథ్యూ, ఎలీషా ధైమె, ఆర్. డేవిడ్

# మహారాష్ట్ర

## సుర్గాణ

### టి మయిల్‌సామి & యేసుమణి
సువార్తతో చేరిన మొహది, సకోరే మరియు రాన్వాడ్ల గ్రామాలు. రంజునే గ్రామంలో సువార్తకు ద్వారాలు తెరువబడ్డాయి మరియు ప్రారంబించబోయే ఆరాధన కూడిక కోసం. తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న సూర్యగడ్ గ్రామానికి చెందిన 2 కొత్త కుటుంబాలు. పల్సాన్ గ్రామానికి చెందిన రవినాబాయ్ వారి వైవాహిక జీవితంలో 8 సంవత్సరాల తర్వాత బిడ్డతో ఆశీర్వదించబడింది.

వలస వెళ్లిన విశ్వాసులు వారి స్వగ్రామాలకు తిరిగి రావాలని, తద్వారా ప్రణాళికాబద్ధమైన కుటుంబ ఆత్మీయ సమావేశం, మహిళల సమావేశం, పిల్లల సమావేశం, యువజన సమావేశాలు నిర్వహించబడతాయి. పల్సాన్, ఉంబర్పాడ గ్రామాల్లో ఆరాధన బృందాలు ప్రారంభం కొరకు. సూర్యగఢ్, పల్సాన్, రంజునేయ్ గ్రామాల నుంచి బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు ఎలాంటి అడ్డంకులు లేకుండునట్లు.

## అక్కల్కువా

### జగ్ మోహన్ సింగ్ & స్వాతి
18 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది మరియు 36 మంది కొత్తగా దేవుని వాక్యాన్ని విన్నారు. రెండు చోట్ల గుడ్ ఫ్రైడే కూడికలు, 4 చోట్ల పునరుత్థాన దినం ఆరాధనలు నిర్వహించారు. వినింతాబాయికి విజయవంతంగా గర్భాశయ ఆపరేషన్ జరిగింది.

అమ్లిబారి సమ్మేళనం యొక్క పెద్ద మధుకర్ నాయక్ మరణించినందున అతని కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. సంగీతాబాయి స్త్రీ జననేంద్రియ సమస్య నుండి స్వస్థత కొరకు. పరిచర్యలో మా స్వచ్ఛంద సేవకులుగా ఉన్న ఉషాబెన్ మరియు సునీల్‌భాయ్ మంచి ఆరోగ్యం కోసం.

## పెయింట్

### అలెక్స్ ప్రభు & ప్రియ
23 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. బుగట్‌బాడా చర్చిలో పురుషులు మరియు స్త్రీల కోసం వేర్వేరుగా చిన్న ప్రార్థన సమూహాలు ప్రారంభించబడ్డాయి. త్రింబకేశ్వర్ తాలూకాలోని సిగడ్, సిస్వాడ, సిరాబలి, ధమోడి మరియు వకోహాల్ గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరువబడ్డాయి. దానబాద గ్రామానికి చెందిన మధుబని ఆదివారం ఆరాధనకు హాజరైన సమయంలో చేతబడి ప్రభావంతో శారీరకంగా చాలా బలహీనంగా ఉంది.

అంబే గ్రామానికి చెందిన గోరఖ్ అనే యువకుడు తన నాభి నుండి స్రవించే చీము నుండి స్వస్థత పొందాలని. బుగట్‌పాడ గ్రామానికి చెందిన హరికి అడవి పంది కాటుతో తొడపై ఏర్పడిన గాయాల నుండి స్వస్థత కొరకు. మానసిక అనారోగ్యం కారణంగా చాలా తరచుగా ఇల్లు వదిలి వెళ్ళే సమాధాన్ కొరకు. ఆత్మహత్య ఆలోచనలతో పోరాడుతున్న దీపక్ కొరకు. పంగుల్వా గ్రామానికి చెందిన 10 నెలల వయస్సు గల అర్బా పక్షవాతం నుండి కోలుకుంది.

మే
28
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి జయసెల్వి మణిమారన్

## ధను

### బసవరాజ్ & సన్మత

37 మంది క్రీస్తు మందలో చేర్చబడ్డారు. వలస నివాసితులలో విజయవంతమైన ఔట్‌పరిచర్య పరిచర్య. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన 1000 గంటల ప్రార్థనలు విశ్వాసులకు దీవెనగా నిలిచాయి. చిన్న గ్రూప్ నాయకులకు శిక్షణా కార్యక్రమం జరిగింది.

సువార్తను వ్యతిరేకించే నార్పడ గ్రామ ప్రజలు ప్రభువును అంగీకరించునట్లు. చర్చి పెద్ద మంగేష్ మానసిక వ్యాధి నుండి స్వస్థత కొరకు. వంగన్ మరియు కంజాడ సమ్మేళనాలు దాని ప్రధాన చర్చికి తిరిగి రావాలి. సిలార్ చర్చిలో ఆరాధనలు పున ప్రారంభానికి వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడింది. దేవుని కోసం తమ సొంత ప్రజలను గెలవడానికి స్థానిక సువార్తికుడు భారంతో పరిచర్య చేయునట్లు.

# కర్ణాటక

## హుబ్లీ ప్రాంతీయ కార్యాలయం

### సునీల్ కుమార్ & సంగీత

ప్రార్థన ద్వారా బసవన్న వడ్డార్ తన భూమిని తన పేరు మీద తిరిగి పొందాడు. 12 సంవత్సరాల తర్వాత ప్రార్థన ద్వారా హేమకు బిడ్డ పుట్టింది. శస్త్రచికిత్స ద్వారా కడుపులోని రాయిని తొలగిoచాలని వైద్యులు సలహా ఇచ్చినప్పటికీ, ఆమె తీవ్రమైన కడుపు నొప్పి నుండి ప్రార్థన ద్వారా గీతకు అద్భుతంగా స్వస్థత లభించింది. పక్షవాతం నుండి గంగవ్వ ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు.

ధూన్సి గ్రామం రక్షణ కోసం. ముస్లిం సమాజానికి చెందిన మమ్మద్, నజీర్ మరియు రాజసాబా బహిరంగంగా యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు చర్చికి హాజరవుతున్నారు కానీ వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. రెండు చేతుల్లో అలర్జీ నుండి జయశ్రీ స్వస్థత కొరకు. చెడ్డ కలల కారణంగా రాత్రిపూట నిద్రపోలేని రుకామాను దురాత్మ బానిసత్వం నుండి విడిపించబడడానికి. సుంకమ్మకు సురక్షితమైన మరియు సాధారణ ప్రసవం కొరకు. కమలమ్మ దుష్టశక్తి నుండి విడిపించబడడానికి, ఆమె తన పిల్లలు అక్కమ్మ మరియు గీతలను చర్చికి వెళ్లనివ్వదు. చాలా కాలంగా సంతానం లేని నిర్మల కొరకు.

## సువార్త భారం

“మహారాష్ట్రలోని ఇగత్‌పురి జిల్లాలోని ముగువండి గ్రామంలో మంజుల అనే ఒక విశ్వాసి ప్రార్థన యోధురాలు. మంజుల మరియు మా మిషనరీలు సువార్త వ్యాప్తి చేయడానికి పొరుగు గ్రామమైన కరోలికి వెళ్లారు. కరోలి లోని ప్రజలు మద్యపాన వ్యసనపరులు. వారి కొరకు తీవ్రంగా ప్రార్థించగా ఇప్పుడు కొంతమంది మంజుల ఇంటికి ప్రార్థన కోసం వెళ్ళారు, ఆమెను ఒక ప్రార్థనా సమావేశాన్ని ప్రారంభించమని కోరడంతో, అది ప్రారంభించబడి క్రమంగా కొనసాగుతుంది.

**మే**
**29**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
శ్రీమతి షకీనా కృపా రక్షణ బర్రె, ఎస్. ఇమ్మానుయేల్

# ఆంధ్రప్రదేశ్

## ఖానాపూర్

### వినయరాజ్ & శాంత

ప్రమాదంలో కోల్పోయిన రుద్రప్ప కుడి చెవి వినికిడి మరియు కుడి చేతి కదలికను తిరిగి పునరుద్ధరించబడినందుకు. యేసుక్రీస్తుపై విశ్వాసం ఉన్నందున సురేష్‌ను వ్యతిరేకిస్తున్న కుటుంబ సభ్యులు ఇప్పుడు తమ కోసం ప్రార్థించమని అభ్యర్థిస్తున్నారు. ఎల్లప్ప, బసప్ప ఇంటి నిర్మాణ పనుల సమస్యల పరిష్కారం కోసం. బైక్ ప్రమాదంలో మా చర్చి పెద్ద బసప్ప ఎడమ పక్కటెముక ఫ్రాక్చర్ మరియు గాయాల నుండి స్వస్థత పొందాడు.

మా చర్చి పెద్ద బసప్ప తన మూత్రనాళంలో రాయిని తొలగించడానికి శస్త్రచికిత్స చేయించుకున్నందున త్వరగా కోలుకోవాలని. తరచూ అనారోగ్యానికి గురవుతున్న సుధ తన ఉద్యోగాన్ని వదిలివేసింది, ఆమె సంపూర్ణ స్వస్థత కొరకు. ప్రమోద్‌కు ఉద్యోగం రావాలని, అలాగే అతని ఆరోగ్యం కోసం. చాలా కాలంగా సంతానం కలగకపోవడంతో దేవుడు నిరమలకు సంతానం అనుగ్రహించాలని. రెవ. వినయరాజ్ తన సుదీర్ఘ చికిత్స నుండి కోలుకోవడానికి. మా మిషనరీ కొడుకు శామ్యూల్ తన ఎంబిబిఎస్ చదివేందుకు సిఎంసి కాలేజీలో అడ్మిషన్ కొరకు.

## నల్లమాడ

### దినేష్ మారయ్య & మేరీ ముర్ము

7 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 851 మంది కొత్తగా సువార్తను విన్నారు. రామాపురంకు చెందిన రూతమ్మ, లక్ష్యం లేకుండా తిరుగుతూ మానసిక రుగ్మతల నుండి వైద్యం పొందేందుకు, కానీ ఆమె కుటుంబ సభ్యులు ఆమెను చర్చికి హాజరు కాకుండా అడ్డుకున్నారు మరియు వారు పశ్చాత్తాపపడాలి. 3 ఏళ్లుగా తలనొప్పితో బాధపడుతున్న లక్ష్మీదేవమ్మ స్వస్థత పొందుకుంది.

లక్ష్మీదేవి, భాగ్యమ్మ, హర్ష, హరిసీత, గంగలోమ, నర్శిముడు, అంజినాయిలు, రౌనమా, నర్శిముడు, అమృతశ్రీ, లోకేష్, విసును, అనుదీప చంద్రిక, సునీత, లక్ష్మీదేవి, జయమ్మ, సింధులు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించునట్లు. జయమక్క తన భూమిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహేతుకమైన ధరకు విక్రయించునట్లు. తబిత ఆస్తమా నుండి స్వస్థత కొరకు.

## రొడ్డం

### దేబదత్తా లిమా & సోనియా

బండపల్లి గ్రామంలో చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం ద్వారా 18 మంది ఆశీర్వదించబడ్డారు. కంబాలపల్లి, సహపురం, కోగిర, ఎల్జీబీ నగర్, కల ఎకుంటె, నల్లూరు గ్రామాల్లో ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహించారు. నలూరు, తాడంగిపల్లి, బండపల్లి, సానిపల్లి గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన ద్వారా 120 మంది సువార్త విన్నారు.

వెంకటాపురం, కంబాలపల్లి గ్రామాల్లో ఆరాధన ప్రారంభించాలని. గౌరమ్మ దుష్టాత్మ నుండి విముక్తి పొందాలి. గోవిందప్ప రెండో దశ బ్లడ్ క్యాన్సర్‌తోనూ, ముత్యాలప్పకు తీవ్ర అల్సర్ సమస్య నుంచి కోలుకోవాలి.

**మే**
**30**
**గురువారం**

### పుట్టిన రోజు

ఎం. రూబెన్ రవి, శ్రీమతి మెర్లిన్ జనెత్ ఫ్రాంక్లిన్, శ్రీమతి గ్లాడి బ్యూలా శామ్యూల్ జెబకుమార్, ఇశ్రాయేల్ నతానియేల్ ఎడ్వర్డ్. ఎస్, వవచన్. ఎం.పి., శ్రీమతి ఉషా యేసుబాబు, శ్రీమతి అంజలి దేవి బంటుమిల్లి అగ్గిబడ

## పెనుకొండ

### కొంక గిరిబాబు &లూర్దు మేరీ

ఇద్దరు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఆరాధనకు రావడం మానేసిన భూమిక తిరిగి క్రమంగా హాజరౌతున్నది. అన్ని లెంటెన్ రోజులు ప్రార్థనలు, గుడ్ ఫ్రైడే మరియు పునరుత్థాన ఆదివారం సేవలు ఎటువంటి సమస్య లేకుండా బాగా జరిగాయి.

రేచల్ మరియు యాకోబు పిల్లలతో ఆశీర్వదించబడాలని. నరాల సమస్యలతో వైద్యం చేయించుకునేందుకు ఎవరూ లేని అమ్ముల వారిపల్లికి చెందిన నారాయణమ్మ కొరకు, రాంపురం గ్రామంలోని ప్రేమకుమారి పక్షవాతం నుంచి వైద్యం పొందేందుకు.

## పలమనేరు

### పాల్ కుప్పుస్వామి & శైలా కె

తాళ్లపల్లి చర్చిలో నిర్వహించిన చర్చి పెద్దల శిక్షణలో 19 మంది సభ్యులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. ఇద్దరు వ్యక్తులు యేసును తమ స్వంత రక్షకునిగా అంగీకరించారు. చెంగమ్మ కాలు నుండి కణితిని విజయవంతంగా తొలగించబడడం మరియు మంచి బయాప్సీ నివేదికను బట్టి.

రాబోయే ముఖ్య నాయకుల శిక్షణ, కొత్త విశ్వాసుల శిక్షణ మరియు మహిళల శిక్షణ ఆశీర్వదించబడాలి. ఒక గురువు ప్రేరణతో సువార్తను వ్యతిరేకిస్తున్న అప్పినపల్లి గ్రామ ప్రజల కొరకు. సుర్కుంట్ల గ్రామానికి చెందిన కొత్త విశ్వాసి రమణప్ప 4 గొర్రెలను కుక్క కరిచింది దాదాపు రూ. 70000 పోగొట్టుకొనినందున అతని బలపరిచేందుకు. రెడ్డప్ప, గంగాధర్, జేమ్స్, ఆనంద్ మరియు బాలకృష్ణ మద్యపాన వ్యసనం నుండి విడిపించబడాలి. వెనక్కి తగ్గిన గజ్జలవారిపల్లి విశ్వాసులు తమ విశ్వాసాన్ని పునరుద్ధరించుకోవడానికి మరియు క్రమం తప్పకుండా చర్చికి హాజరు కావడానికి. హేమలతకు సురక్షితమైన మరియు సాధారణ డెలివరీ కోసం. మా మిషనరీ పాల్ కుప్పుస్వామి కుమారుడు ప్రణీత్ మంచి ఆరోగ్యం కోసం, అతను తక్కువ రోగనిరోధక శక్తి కారణంగా చాలా తరచుగా అనారోగ్యానికి గురవుతాడు. తీవ్ర టిబితో బాధపడుతున్న వెంకటరమణకు, కాలులో కణితి నుంచి ఎస్తేరమ్మకు, గుండె సమస్యతో నాగరత్నకు, ఇటీవలే యూటరస్ ఆపరేషన్ చేయించుకున్న జాయ్స్ మేరీకి వైద్యం కోసం.

మే
31
శుక్రవారం

**పుట్టిన రోజు**

కె.వి. చంద్రన్, టి. విజయన్, డి. అరుల్ అసీర్, శ్రీమతి శాంతని బర్ధన్ మనోజ్ కుమార్ పాణి, శ్రీమతి స్వాతి శర్మ జగ్మోహన్ సింగ్

# తమిళనాడు

## వలసదారుల మధ్య పరిచర్య

**దేవదాస్ (రిటైర్డ్) & అస్నాథ్**

యుపి మరియు నేపాల్ నుండి 2 వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు. పులియమంగళంలో వీధి సువార్త మరియు హిందీలో జీసస్ ఫిల్మ్ పదర్శన ద్వారా ఔట్రీచ్ పరిచర్య జరిగింది. గుడ్ ఫ్రైడే కూడికలో సిలువ నుండి ఏడు మాటలలో ఆరు మాటలు కొత్త విశ్వాసుల ద్వారా బోధించబడ్డాయి. కొరట్టూరు, తాండలంలలో పునరుత్థాన ఆదివారం ఆరాధన నిర్వహించారు. 2000 కంటే ఎక్కువ హిందీ కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి.

రాజ్ కుటుంబ సమస్య పరిష్కారం కావాలని మరియు వారు కలిసి జీవించాలని. జూన్ 9 ఆదివారం నాడు రైల్వే డిపార్ట్మెంట్లో శ్రీ జోసెఫ్ సుబ్రమణియన్ నేతృత్వంలో ప్రత్యేక ఔట్రీచ్ ప్రోగ్రామ్ తమిళనాడు అంతటా 150000 హిందీ కరపత్రాలను పంపిణీ చేయడానికి ప్రణాళిక చేయబడింది. ఉత్తర భారతదేశంలోని వారి స్వంత గ్రామాలకు తమ సొంత ప్రజలకు సువార్తను పంచుకోవడానికి వెళ్ళిన విశ్వాసుల ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించాలి (బీహార్‌లో ప్రభాకర్, ఒడిస్సాలో బాబులాల్ మరియు బీహార్‌లో అవదేస్).

## న్యాయమైన న్యాయమూర్తి

జార్ఖండ్‌లోని జగన్నాథ్‌పూర్‌లో బబిత అనే ఒక విశ్వాసి ఐదు నెలల గర్భవతి. ఆమె భర్త గుజరాత్‌లో వలస కూలీగా పనిచేస్తున్నాడు. దేవునిపై తనకున్న విశ్వాసాన్ని త్యజించమని బంధువుల ఒత్తిడిని ఎదుర్కొంటూ, భూమికి సంబంధించిన వివాదాలను, ప్రాణాలకు బెదిరింపులను భరించింది. గందరగోళ పరిస్థితుల్లో బబిత ప్రార్థనలో స్థిరంగా ఉండి, తనను ఇబ్బందిపెడుతున్న వారి ఒకరు ప్రారిస్తూ ఉంది. అకస్మాత్తుగా, ఆమె ప్రత్యర్థి బంధువులలో ఒకరు ఘోరమైన ప్రమాదానికి గురయ్యారు, ఆ సంఘటన బబిత తన ప్రార్థనల ద్వారా వారిని శపించిందనే ఆరోపణలకు దారితీసింది. చర్చలు జరపడానికి ప్రయత్నించినప్పటికీ, ఆమె బంధువులు ఒప్పుకోలేదు. అయినప్పటికీ బబిత ప్రార్థనలు ఫలించబడ్డాయి, ఆమె జీవితంలో శాంతిని తీసుకువచ్చింది. ఆమె ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని మరియు ఇతరులకు శక్తివంతమైన సాక్షిగా ఉండాలని ప్రార్థిద్దాం.

## ఊపిరినిచ్చిన దేవుడు

హర్యానాలోని దినేష్‌పూర్‌కు చెందిన తేజాపురా గ్రామంలో విక్కీ కెలార్ అనే విశ్వాసి ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. ఆమెకు పుట్టిన బిడ్డ మృత శిశువుగానే జన్మించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఆవేదనకరమైన పరిస్థితిలో ఆమె శిశువు జీవితం కోసం మన మిషనరీలు మరియు ఆమె కుటుంబంతో కలిసి తీవ్రంగా ప్రార్థించింది. కొన్ని గంటల తర్వాత అందరూ ఆశ్చర్యపోయేలా శిశువు ఊపిరి పీల్చుకోవడం ప్రారంభించింది. హల్లెలూయా!

**394**
**మిషనరీ ఆల్బం**

# ఇమ్మానుయేల్ జెబరాజ్ & సంగీత కుటుంబం

సహో. ఇమ్మానుయేల్ 1989 జూన్ 28 వ తారీఖున విరుధానగర్ జిల్లా అరుప్పుకొట్టయ్ వాస్తవ్యులైన శ్రీ సూసై మాణిక్యం - శ్రీమతి రాజేశ్వరి దంపతులకు కనిష్ఠ సంతానంగా జన్మించారు. ఈ కుటుంబం ఆ తర్వాత జీవనోపాధి నిమిత్తం కరియాపత్తి కి వెళ్లడం జరిగింది. సహో. ఇమ్మానుయేల్ గారికి ఒక అన్న ఒక అక్క కూడా ఉన్నారు. రోమన్ క్యాథలిక్ నేపథ్యానికి చెందిన ఈ కుటుంబీకులు లేమెన్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చ్ వారి ద్వారా క్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. ఇదంతా ఇమ్మాన్యుయేల్ గారు పుట్టక ముందే జరిగింది. సహో. ఇమ్మాన్యుయేల్ గారు ఆ దంపతులకు వాగ్దాన పుత్రునిగా జన్మించడం జరిగింది. ఈయన్ని దేవుడు తన రాజ్య విస్తరణ కొరకు వినియోగిస్తాననే వాగ్దానం చేశారు. దైవభక్తి గల తల్లిదండ్రులకు జన్మించినప్పటికీ ఇమానుయేల్ గారు మొదట్లో యేసుక్రీస్తును అంగీకరించక, పాపకర జీవితాన్ని జీవిస్తూ ఉండేవారు. ఆయన మధురైలోని అమెరికన్ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ విద్యను పూర్తి చేసుకొని చెన్నైలోని తేనంపేటలో ఉన్న ఆమ్నెట్ సిస్టమ్స్‌లో వెబ్ పేజ్ డెవలపర్‌గా ఒక సంవత్సరం పాటు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత ఆయనకు తీవ్రమైన చికెన్‌పాక్స్ మరియు కడుపులో తీవ్రమైన పుండ్లు ఏర్పడడంతో డాక్టర్లను సంప్రదించగా, ఫాస్ట్ ఫుడ్స్ తిండం వల్ల అతనికి చివరి దశ జీర్ణాశయ సమస్యలు తలెత్తాయి అని తెలిపారు. దేవుడు అతని తల్లిదండ్రుల, రక్త సంబంధీకుల ప్రార్థన విని అతన్ని స్వస్థపరిచారు. ఆ తర్వాత ఆయన మధురైలో ఉన్న సాయిరాం ఇన్స్టిట్యూట్ లో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేయడం జరిగింది. తద్వారా ఆయన మహేంద్ర వరల్డ్ సిటీలో ఉన్న సుందరం ఫాస్నర్స్ లిమిటెడ్ లో మంచి ఉద్యోగం సంపాదించారు. 20 సంవత్సరాలు వచ్చేటప్పటికి ఆయన తల్లి గారి ప్రార్థన ఫలితంగా యేసుని సొంత రక్షకుడిగా అంగీకరించారు. 2014 విరుధానగర్‌లోని మల్లంకినారు చర్చి విబిఎస్ పరిచర్యలో పాల్గొంటూ ఉన్న సమయంలో అతను రక్షణ పొందాడు. ఆ తర్వాత దేవుడు అతన్ని సంపూర్ణ కాల పరిచర్యకు పిల్చుకున్నారు. దేవుని పిలుపుకు విధేయత చూపుతూ అతను 2015 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఎఫ్ఎంపిబి పరిచర్య లో చేరడం జరిగింది. 2015 ఏప్రిల్ 12 వ తారీఖున హిమాచల్ ప్రదేశ్ లో ఉన్న ప్రజల మధ్య పరిచర్య చేయాలనే దర్శనాన్ని దేవుడు అతనికి ఇవ్వడంతో అందుకు విధేయత చూపి అతను రెండు సంవత్సరాల పాటు హిమాచల్ ప్రదేశ్‌లో పరిచర్య చేశాడు.

సహోదరి సంగీత గారు తేన్‌కాసి జిల్లా శివసైలనూర్ కి చెందిన శ్రీ ఇశ్రాయేల్ వెల్లదురై - శ్రీమతి అన్న పుష్పం గార్లకు 1993 డిసెంబర్ 17వ తారీఖున జన్మించారు. వీరికి ఒక అక్క ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. సంగీత గారి తండ్రి గారు ఇటుకల బట్టీలో పనిచేస్తూ, స్థానిక ఎఫ్ఎంపిబి పరిచర్యా ప్రార్థన బృంద నాయకుడిగా దైవ పరిచర్య చేస్తూ ఉండేవారు. తమ నలుగురు కుమార్తెలలో ఒక్కరైనా మిషనరీ అవ్వాలని వారి తల్లిదండ్రులు ప్రార్థిస్తూ ఉండేవారు. సంగీత డి.టి.ఇడి విద్యను తిరునల్వేలి ఉన్న సారా టక్కర్ శిక్షణా కేంద్రంలో పూర్తి చేసుకొని జార్ఖండ్ , పంథేనిలో ఉన్న సెయింట్ థామస్ పాఠశాలలో స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఉండేవారు. ఆ విధంగా ఆమె నాలుగు సంవత్సరాలు స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిగా పనిచేసిన తరువాత దేవుడు ఆమెను సంపూర్ణ కాల పరిచర్యకు పిలుచుకున్నారు. మొదట్లో ఆమె అందుకు విధేయత చూపలేదు. ఒకానొక సమయంలో ఆమెకు తీవ్రమైన డెంగ్యూ, మలేరియా, విషజ్వరం సోకడంతో ఆమె ప్లేట్‌లెట్ల సంఖ్య 17,000 కు పడిపోయింది. అయితే మిషనరీగా తనకు వచ్చిన దేవుని పిలుపుకు విధేయత చూపిన మరుసటి దినమే ఆమె ప్లేట్‌లెట్ల సంఖ్య 1,00,000 కు పెరిగింది. ఆ విధంగా ఆమె తిరిగి జార్ఖండ్ కు తిరిగి వెళ్లింది .

2017 సంవత్సరంలో, హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్న ఒక మందిరానికి సంగీత తండ్రి గారు దాతలుగా ఉంటూ ఆ మందిర ప్రతిష్టాపనకు వెళ్లారు. అక్కడ సహో. ఇమ్మానుయేల్ గారిని కలుసుకుని అతడిని తన కుమార్తెకు వరునిగా నిశ్చయించారు. ఇమ్మానుయేల్ - సంగీత వివాహం 2018 మే 7 వ తారీఖున జరిగింది. ఎన్ఐఎం నందు శిక్షణ తీసుకున్న తర్వాత సంగీత - ఇమ్మానుయేల్ దంపతులుగా హిమాచల్ ప్రదేశ్ కి వెళ్లి పథనిర్దేశ మిషనరీలుగా 2019 జూన్ 2 వ తారీఖున తమ పరిచర్యను ప్రారంభించారు. అక్కడ అనేక వ్యతిరేకతను ఎదుర్కొన్నప్పటికీ వారు మంచి పరిచర్య చేశారు. వారి పరిచర్య ద్వారా నెర్వా లో దేవుడు అనేక అద్భుతమైన ఆశ్చర్యమైన క్రియలను జరిపించారు. దేవుడు దంపతులకు బిడ్డలను అనుగ్రహించినట్లు ప్రార్థించగలరు.



# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## BARCODE

### facilities to send your offertory

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***